



# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 331 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | ఆదివారం 17 ఆగస్టు 2025 | పేజీలు : 12 | వెల : 2/-


# ఎగువ కాఫర్ డ్యామ్ కుంగిపోయింది



## 10 మీటర్ల వెడల్పు, 8 మీటర్ల లోతున భారీ గొయ్యి భారీ వాహనాల రాకపోకల వల్లే కుంగిందంటున్న నిపుణులు

- గుట్టుచప్పుడు కాకుండా మట్టి, రాళ్లుతో గొయ్యిని పూడ్చివేసిన అధికారులు
- తిరిగి రాకపోకలకు అనుమతి బాబు సర్కార్ పాపం.. పోలవరానికి శాపం
- ప్రధాన డ్యామ్ నిర్మాణానికి వీలుగా వరద ప్రవాహం మళ్లింపునకు నిర్మించిందే ఎగువ కాఫర్ డ్యామ్
- డ్యామ్ నిర్మాణ సామగ్రి సరఫరాకు మరో దారిని నిర్మించుకోని కాంట్రాక్టర్
- కమీషన్ల కోసం కాఫర్ డ్యామ్ మీదుగా రాకపోకలకు అనుమతి ఇచ్చిన సర్కారు
- గతంలోనూ కమీషన్ల కక్కుర్తితో ఎగువ కాఫర్ డ్యామ్ పునాది జెట్ గ్రౌటింగ్ వాల్ పనుల్లో అక్రమాలు
- 40 మీటర్లకు బదులు 20 మీటర్ల లోతుతోనే నిర్మాణం
- 2018లో వరదకు కోతకు గురై దెబ్బతిందని ఎత్తిచూపిన అంతర్జాతీయ నిపుణుల కమిటీ
- అయినా ఎగువ కాఫర్ డ్యామ్ పనులు చేపట్టి మధ్యలోనే వదిలేసిన నాటి చంద్రబాబు ప్రభుత్వం

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

పోలవరం జాతీయ ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో చంద్రబాబు సర్కార్ తప్పిదాలు కొనసాగుతూనే ఉన్నాయి. ప్రధాన (ఎర్త్ కమ్ రాక్ ఫిల్) డ్యామ్ నిర్మాణానికి వీలుగా గోదావరి వరద ప్రవాహాన్ని స్పిల్ వే మీదుగా మళ్లించడానికి నిర్మించిన ఎగువ కాఫర్ డ్యామ్ తాజాగా కుంగిపోయింది. వాస్తవానికి దీనిపై భారీ వాహనాల రాకపోకలకు అనుమతించకూడదు. కానీ.. బట్రెస్ డ్యామ్, డయాఫ్రం వాల్ పనులకు అవసరమైన మట్టి, రాళ్లు, కంకర, సిమెంటును భారీ వాహనాల్లో ఎగువ కాఫర్ డ్యామ్ మీదుగానే సరఫరా చేస్తున్నారు. ఇందుకోసం కాఫర్ డ్యామ్‌ల మధ్య ప్రత్యేకంగా దారిని ఏర్పాటు చేసుకోవాల్సిన బాధ్యత కాంట్రాక్టర్‌దే. కానీ.. కాంట్రాక్టర్‌కు లబ్ధి చేకూర్చి, కమీషన్లు వసూలు చేసుకోవడానికి ఎగువ కాఫర్ డ్యామ్ మీదుగానే భారీ వాహనాల్లో వాటిని సరఫరా చేయడానికి సర్కార్ అనుమతించింది. ఆ భారీ వాహనాల రాకపోకల వల్ల ప్రకంపనలు, ఒత్తిడి వల్ల ఎగువ కాఫర్ డ్యామ్ 10 మీటర్ల వెడల్పు, 8 మీటర్ల లోతున దిగువకు కుంగిపోయింది. శుక్రవారం ఉదయం దీన్ని గమనించిన అధికారులు గుట్టుచప్పుడు కాకుండా రాళ్లు, మట్టి వేసి పూడ్చివేశారు. మళ్లీ వాహనాల రాకపోకలకు అనుమతి ఇచ్చేశారు. ఈ పనులను పోలవరం ఎస్ఈ రామచంద్రరావు, ఏజెన్సీ ప్రతినిధులు పరిశీలించారు. ఎగువ కాఫర్ డ్యామ్ భద్రతపై చంద్రబాబు సర్కార్ చిత్తశుద్ధి లోపం మరోసారి బహిర్గతమైందని సాగునీటి రంగ నిపుణులు ఎత్తి చూపుతున్నారు. గోదావరికి 2017లో వరద ప్రవాహం ముగిశాక ఎగువ, దిగువ - మిగతా2లో



# లచ్చన్న జీవితం ఆదర్శం

- గీత కార్మికులకు ఆదరణ 3.0 ద్వారా మోపెడ్లు
- హార్టీకల్చర్ కేంద్రంలో తాటి ఉత్పత్తుల తయారీ
- లచ్చన్న జయంత్యుత్సవంలో మంత్రి ఎస్. సవిత

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న తన జీవితాంతం పాటుపడ్డారని మంత్రి సంజీవరెడ్డిగారి సవిత అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు గౌతు లచ్చన్న 116వ రాష్ట్ర స్థాయి జయంత్యుత్సవం విజయవాడలోని తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో - మిగతా2లో

# ఫ్రీ బస్.. సూపర్ సక్సెస్

- ఆడపడుచుల ప్రయాణ సంబరం.. అన్నిరూట్లలో భలే స్పందన
- నిండుగా కనిపించిన బస్సులు.. పూర్తి ఆక్యుపెన్సీతో రైట్.. రైట్
- జీరో టికెట్‌తో మహిళల్లో రిలీఫ్
- తగ్గిన ఖర్చుల్ని లెక్కేసుకుంటూ ఉత్సాహంగా గమ్యస్థానాలకు..
- అన్నిచోట్లా మహిళలదే పైచేయి
- రాజమహేంద్రిలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం
- తొలి 30 గంటల్లో.. రూ.5 కోట్ల విలువైన జీరో టికెట్లు జారీ
- 12 లక్షల మంది మహిళలు,బాలికల ప్రయాణం

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

రాష్ట్రంలో ఫ్రీ బస్ సూపర్‌హిట్ కొట్టింది. ప్రయాణ ఖర్చులు...ఆటోలకు పెట్టే డబ్బులు.. రోజంతా కష్టపడితే వచ్చే డబ్బుల్లో రాకపోకలకు పెట్టాల్సిన వ్యయాలను బేరీజు వేసుకున్న ఆడపడుచుల కళ్ల నిండా కాంతులు! వదనాల్లో సంతృప్తి! అన్ని రూట్లలోనూ రైట్.. రైట్.. అంటూ మహిళలే



సందడి చేశారు. బస్సుల్లో సాధారణంగా 'టికెట్ ప్లీజ్' అంటూ విజ్ఞప్తిచేసే కండక్టర్లు 'టికెట్ ఫ్రీ' అంటూ ప్రతి మహిళకూ జీరో ఫేర్ టికెట్ జారీ చేయడం కనిపించింది. ప్రభుత్వం అనుమతించిన గుర్తింపు కార్డులను మరిచి బస్సు ఎక్కిన మహిళలకు ఫ్రీ బస్ పట్ల అవగాహనను సిబ్బంది కల్పించారు. ఇలాంటివారు ఐదుశాతం కంటే తక్కువ - మిగతా2లో



# ఆ అధికారం కోర్టులకు లేదు

- బిల్లుల్ని ఆమోదించే విషయంలో రాష్ట్రపతికి,
- గవర్నర్లకు న్యాయస్థానం గడువు పెట్టలేదు
- అలా చేస్తే రాజ్యాంగపరమైన గందరగోళం
- సుప్రీంకోర్టుకు తేల్చిచెప్పిన కేంద్ర సర్కారు

5



# నేడు స్వదేశానికి శుభాంశు

- ప్రధాని మోదీని కలువనున్న వ్యోమగామి
- యాగ్జియం-4 మిషన్ కోసం అమెరికాలో గత ఏడాదిగా శిక్షణ పొందిన శుక్లా
- జూన్ 25న నింగిలోకి దూసుకెళ్లిన యాగ్జియం-4 మిషన్‌లోని నలుగురు వ్యోమగాముల్లో శుభాంశు శుక్లా ఒకరు

5



# ఓట్ చోరీపై తాడో పేడో!

- బిహార్‌లో నేటి నుంచి రాహుల్ 'ఓట్ అధికార్ యాత్ర'
- 20 జిల్లాల్లో 16 రోజులు
- పెద్ద ఎత్తున పాల్గొననున్న ఇండియా కూటమి పార్టీలు
- ఇది ఎస్ఐఆర్‌పై యుద్ధం
- భారత ప్రజాస్వామ్య చరిత్రలో మైలురాయి: కాంగ్రెస్

5

# 3 రోజుల పాటు కోస్తాలో అతి భారీ వర్షాలు

- సీమ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం
- 19న కోస్తాంధ్ర అంతటా మోస్తరు వర్షాలు
- అక్కడక్కడా భారీ వర్షాలు

**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :**

దక్షిణ ఛత్తీస్‌గడ్ పరిసర ప్రాంతాల్లో కొనసాగుతున్న అల్పపీడనం కారణంగా ఆదివారం నుంచి మంగళవారం వరకు రాష్ట్రంలో వర్షాలు పడతాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. దానికి ఆనుకుని పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో సోమవారం మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందన్నారు. వీటి ప్రభావంతో కోస్తా జిల్లాల్లో ఓ మోస్తరు నుంచి అతి భారీ వర్షాలు, సీమ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. - మిగతా2లో





# అలాగైతే గందరగోళమే

- రాష్ట్రపతి, గవర్నర్లకు కోర్టులు నిర్దిష్ట గడువు నిర్దేశించలేవు
- లోటుపాట్లు ఉంటే రాజ్యాంగ ప్రక్రియ ద్వారా సరిదిద్దాలి
- ఒక వ్యవస్థ అధికారాల్లో మరో వ్యవస్థ జోక్యం తగదు
- సుప్రీంకోర్టుకు లిఖితపూర్వక వివరణ ఇచ్చిన కేంద్రం

# రైతుల అభిమానం చూరగొనేలా సేవ చేయాలి

- ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్
- 30 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల నూతన త్రిసభ్య కమిటీ ప్రతినిధులకు ఎమ్మెల్యే సన్మానం

అవనిగడ్డ, మహానగర్

పీఏసీఎస్ అధ్యక్షులు రైతుల అభిమానం చూరగొనేలా సేవ చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం అవనిగడ్డలోని ఎమ్మెల్యే కార్యాలయంలో నియోజకవర్గంలోని 30 సహకార సంఘాలకు నూతనంగా నియమితులైన త్రిసభ్య కమిటీ అధ్యక్షులకు, సభ్యులకు అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో రైతులకు సేవ చేసేందుకు కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన నీటి సంఘాల ప్రతినిధులు సమర్థవంతంగా పనిచేయడంతో ఇటీవల వచ్చిన భారీ వర్షాల ముంపు సమస్యను విజయవంతంగా పరిష్కరించినట్లు తెలిపారు. గ్రామీణ వ్యవస్థలో కీలకమైన వ్యవసాయ రంగానికి వెన్నుదన్నుగా నిలిచే మరొక కీలక రంగమైన సహకార వ్యవస్థలో ప్రభుత్వంచే నియమితులైన త్రిసభ్య కమిటీ ప్రతినిధులు తమ సంఘ పరిధిలోని రైతుల అభిమానం పొందేలా విధులు నిర్వహించాలని సూచించారు. సంఘ ఆర్థిక వ్యవహారాలు బాధ్యతగా నిర్వహించాలన్నారు. గత పాలకవర్గాల హయాంలో జరిగిన రుణాల జారీ, ఆర్థిక లావాదేవీలను సమగ్రంగా పరిశీలించి, గత సొసైటీ పాలకుల పాపాలు తమకు శాపాలుగా మారకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. దేశవ్యాప్తంగా యూరియా కొరత నెలకొన్న నేపథ్యంలో కూటమి ప్రభుత్వం రైతుల శ్రేయస్సు దృష్టిలో ఉంచుకొని సాధ్యమైనంత మేరకు యూరియా సరఫరా చేస్తోందని, నూతన సొసైటీ త్రిసభ్య కమిటీ ప్రతినిధులు తమ రైతాంగానికి యూరియా సరఫరా క్రమ పద్ధతిలో నిర్వహించాలని సూచించారు. అటు రైతులకు సేవ చేస్తూనే, మరోవైపు తమ గ్రామాల్లో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి తమ వంతు సహకారం అందించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ముప్పై సహకార సంఘాల త్రిసభ్య కమిటీ అధ్యక్షులు, సభ్యులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, పీసీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్లు కొల్లూరి వెంకటేశ్వరరావు, తోట కనకదుర్గ, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ నందూరి రాజేంద్ర కుమార్ (రాజా), నియోజకవర్గ కో-కన్వీనర్ టీవీ గిరి, జనసేన ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్, బచ్చు వెంకటనాథ్ ప్రసాద్, టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు, యాసం చిట్టిబాబు, నడకుదుటి జనార్ధనరావు, జనసేన మండల అధ్యక్షులు పూషడపు రత్నగోపాల్, మర్రె గంగయ్య, బీజేపీ సీనియర్ నాయకులు భోగాది చంద్రశేఖర్, దొండపాటి శ్రీనివాస్, వేములపల్లి శ్రీహరి, వీ.జోషి, బీజేపీ మండల అధ్యక్షులు గుడివాక శివాజీ, శోభిల ఏడుకొండలు, సనకా ప్రశాంత్, కూటమి నాయకులు పాల్గొన్నారు.



# ఎగువ కాఫర్ డ్యామ్ కుంగిపోయింది

-మొదటిపేజీ తరువాయి

కాఫర్ డ్యామ్‌ల పునాది జెట్ గ్రౌటింగ్ వాల్‌లను 2018 జూన్ నాటికి అప్పటి చంద్రబాబు సర్కార్ పూర్తి చేసింది. ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్ నిర్మించే ప్రదేశంలో కమీషన్ల కక్కుర్తితో ఇసుక సాంద్రతను తప్పుగా లెక్కించి.. 40 మీటర్ల లోతుతో నిర్మించాల్సిన జెట్ గ్రౌటింగ్ వాల్‌ను 20 మీటర్ల లోతుతో నిర్మించింది. గోదావరి ప్రవాహం ప్రభావం జెట్ గ్రౌటింగ్ వాల్‌పై పడకుండా ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోకపోవడంతో 2018లో గోదావరి వరదలకు ఎగువ కాఫర్ డ్యామ్ జెట్ గ్రౌటింగ్ వాల్ 200 నుంచి 260 మీటర్ల మధ్య కోతకు గురై దెబ్బతింది. 20 మీటర్ల లోతుతో నిర్మించిన జెట్ గ్రౌటింగ్ వాల్ పటిష్టంగా ఉందో లేదో తెలుసుకోకుండానే ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌ల పనులను 2018 డిసెంబర్‌లో ప్రారంభించి.. 2019 మార్చి నాటికి పూర్తి చేయలేక ఇరు వైపులా ఖాళీ ప్రదేశాలను వదిలేసిందని అంతర్జాతీయ నిపుణుల కమిటీ ఎత్తిచూపింది. దీనివల్లే ఎగువ కాఫర్ డ్యామ్‌లో భారీ ఎత్తున సీపేజీ (లీకేజీ) సమస్య ఉత్పన్నమైందని, ఇది ఎగువ కాఫర్ డ్యామ్ భద్రతను ప్రశ్నార్థకం చేసిందని స్పష్టం చేసింది. ఎగువ కాఫర్ డ్యామ్ భద్రతకు బట్రెస్ డ్యామ్‌ను నిర్మించాలని సూచించింది. దాంతో రూ.వందల కోట్లు వెచ్చించి బట్రెస్ డ్యామ్‌ను నిర్మించాల్సి వచ్చిందని అధికార వర్గాలు చెబుతున్నాయి.

**వెంటాడుతున్న పాపాలు**

రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును చంద్రబాబు పాపాలు వెంటాడుతూనే ఉన్నాయి. విభజన చట్టం ప్రకారం పోలవరం ప్రాజెక్టును వంద శాతం ఖర్చుతో కేంద్రమే పూర్తి చేసి రాష్ట్రానికి అప్పగించాలి. కానీ.. కమీషన్ల కక్కుర్తితో రాష్ట్ర సమగ్రాభివృద్ధికి దిక్సూచిగా నిలిచే ప్రత్యేక హోదాను కేంద్రానికి తాకట్టు పెట్టి.. 2016 సెప్టెంబర్ 7న పోలవరం నిర్మాణ బాధ్యతలను అప్పటి చంద్రబాబు సర్కార్ దక్కించుకుంది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సీడబ్ల్యూసీ (కేంద్ర జల సంఘం) సూచించిన విధానాన్ని తుంగలో తొక్కి.. కమీషన్లు వచ్చే పనులనే చేపట్టింది.



గోదావరి వరద ప్రవాహాన్ని మళ్లించేలా స్పిల్ వే, స్పిల్ ఛానల్, ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌లను పూర్తి చేయకుండానే ప్రధాన డ్యామ్ గ్యాప్%-%2 పునాది డయా ఫ్రం వాల్‌ను నిర్మించింది. దీంతో 2017, 2018 గోదావరి వరదల ఉధృతికి డయా ఫ్రం వాల్ దెబ్బతింది. ప్రధాన డ్యామ్ నిర్మాణ ప్రాంతం కోతకు గురైంది. ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌లను పూర్తి చేయలేక.. ఇరు వైపులా ఖాళీ ప్రదేశాలను వదిలేసి, 2019 ఫిబ్రవరి నాటికి చేతులెత్తేసింది. ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌లలో వదిలేసిన ఖాళీలు అంటే 2,400 మీటర్ల వెడల్పుతో ప్రవహించాల్సిన గోదావరి వరద 800 మీటర్లకు కుదించుకుపోయి ప్రవహించడం వల్ల వరద ఉధృతి మరింత పెరిగి ప్రధాన డ్యామ్ నిర్మాణ ప్రాంతం కోతకు గురైంది. 2019 మే 30న అధికారంలోకి వచ్చిన వైఎస్ జగన్ ప్రభుత్వం.. చంద్రబాబు సర్కార్ తప్పిదాలను సరిదిద్ది.. స్పిల్ వే, స్పిల్ ఛానల్, ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్‌లను పూర్తి చేసి గోదావరి ప్రవాహాన్ని స్పిల్ వే మీదుగా మళ్లించింది. కుడి, ఎడమ కాలువలను జలాశయంతో అనుసంధానం చేసే కనెక్టివిటీలను పూర్తి చేసి.. ఎడమ కాలువలో కీలకమైన నిర్మాణాలను పూర్తి చేసి.. కేంద్రంతో చర్చించి నిధుల సమస్యను పరిష్కరించింది. నిర్వాసితులకు పునరావాసం కల్పించి పోలవరం ప్రాజెక్టుకు జీవంపోసింది. చంద్రబాబు సర్కార్ 2016%-%18 మధ్య కమీషన్ల కక్కుర్తితో చారిత్రక తప్పిదాలకు పాల్పడకపోయి ఉంటే 2023 నాటికే వైఎస్ జగన్ ప్రభుత్వం ఆ ప్రాజెక్టును పూర్తి చేసి ఉండేదని అధికార వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.

## వైసీపీ వాళ్లు చెప్పారు... టీడీపీ వాళ్లు చేసి చూపించారు

విజయవాడ

పులివెందులలో జెడ్పీ ఎన్నికల్లో ఘోర పరాభవానికి కుప్పంలో లింక్ ఉందా..అప్పటి అత్యుత్సాహమే ఇప్పటి ఓటమికి కారణమైందా అన్నవిశ్లేషణలు వస్తున్నాయి. 2021 స్థానిక ఎన్నికల్లో కుప్పంను కొల్లగొట్టి.. వై నాట్ కుప్పం అంటూ చేసిన అతి చర్యలవల్లే ఇప్పుడు జగన్ పార్టీకి ఈ పరిస్థితి వచ్చిందని తెలుగుదేశం అంటోంది. వై నాట్ 175 అంటూ అప్పట్లో జగన్ కుప్పం ను కూడా కలుపుకునే అన్నారు. దానికి ప్రతిగా చంద్రబాబు వైనాట్ పులివెందుల అంటూ సవాల్ చేశారు.అప్పట్లో జగన్ అయినా.. చంద్రబాబు అయినా కూడా ముఖాముఖీగా వాళ్ల నియోజకవర్గాలను కూడా ఓడిస్తామని సవాల్ చేశారు. అది జరగలేదు కానీ.. ఏడాది తర్వాత పులివెందులలో వైసీపీని టీడీపీ చావు దెబ్బ కొట్టింది. వైఎస్ కుటుంబానికి ఓటమంటే తెలియని పులివెందులలో అదీ ఆ మండలంలో వైసీపీని డిపాజిట్ కూడా రాకుండా ఓడించడం వెనుక చాలా సంగతే ఉంది. క్యాడర్ కష్టపడిందా.. అధికారంతో అక్రమాలు చేసిందా.. ప్రత్యర్థులను భయపెట్టిందా.. లేక జగన్‌పైనే వ్యతిరేకత వచ్చిందా.. ఇలా ఎన్నిరకాల వాదనలున్నా.. సరే మొత్తానికి ఆన్ రికార్డ్ టీడీపీ అక్కడ గెలిచింది. దీనికి కారణం కుప్పం..సాధారణంగా ముఖ్యమంత్రి అభ్యర్థులు పోటీ చేస్తున్న నియోజకవర్గాల్లో ప్రత్యర్థి పార్టీలు అంత దృష్టి పెట్టవ్.. వాళ్లు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్న నేత నియోజకవర్గంలో రాజకీయ ఫిరాయింపులని ప్రోత్సహించడం లాంటివి కూడా చేయరు.. అదంతా వైఎస్ చంద్రబాబు జమానా వరకూ సాగింది. ఆ తర్వాత పరిస్థితులు మారిపోయాయి. 2017లో కడప జిల్లాలో బీటెక్ రవిని స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీగా టీడీపీ గెలిపించుకోగలిగింది. చంద్రబాబు తన జిల్లాలో రాజకీయం చేస్తే.. జగన్ ఏకంగా ఆయన నియోజకవర్గంలోనే చేశారు. 2021 స్థానిక ఎన్నికల్లో కుప్పం మునిసిపాలిటీతో పాటు.. నియోజకవర్గంలోని అన్ని జెడ్పీటీసీలను.. ఎంపీటీసీలను కూడా వైసీపీ కైవసం చేసుకుంది.పులివెందులలో టీడీపీ దౌర్జన్యాలు చేసిందని.. ఓటర్లను బయటకు రానివ్వకుండా రిగ్గింగ్ చేసుకుందని వైసీపీ ఆరోపిస్తోంది. మరి ఆ రోజు.. కుప్పంలో జరిగింది కూడా అదే. కుప్పం మునిసిపల్ ఎన్నికల్లో టీడీపీ కార్యకర్తలపై దాడులు జరిగాయి. జర్నలిస్టులను కూడా కొట్టారు. ఆ నియోజకవర్గం మొత్తం టీడీపీ బయటకు రాకుండానే చేశారు.కుప్పంలో చంద్రబాబు అప్పటికే 7సార్లు ఎమ్మెల్యే. ప్రత్యర్థి పార్టీకి అంతగా పట్టు లేదు. కానీ 2021లో కుప్పం పరిధిలోని 89 పంచాయతీల్లో వైసీపీ 74చోట్ల గెలిచింది. నియోజకవర్గంలోని 4 మండలాలు వైసీపీ పరం అయ్యాయి. ఇక నాలుగు జెడ్పీటీసీ స్థానాల్లో అయితే.. ఏకంగా 17వేలు, 16వేలు, 11 వేల చొప్పున మెజార్టీలు వచ్చాయి. 68 ఎంపీటీసీ స్థానాల్లో 63 వైసీపీవే..! పెద్దిరెడ్డి కుప్పంలోనే క్యాంప్ వేసి మరీ ఎన్నికల్లో ఈ రిజల్ట్ తెప్పించారు. "చంద్రబాబు ఇలాకాలో 90శాతానికి పైగా సీట్లు అప్పట్లో వైసీపీ తన ఖాతాలో వేసుకుంది. మరిప్పుడు ఒక్క చోట ఓడిపోతేనే గగ్గోలు పెడుతున్నారు ఎందుకు" అంటూ టీడీపీ నేతలు ప్రశ్నిస్తున్నారు. కుప్పంలో గెలుపొందిన వైసీపీ అక్కడితో ఆగలేదు.. చాలా అత్యుత్సాహం ప్రదర్శించింది. చంద్రబాబు ఓడిపోయాడని.. కూలిపోయాడని... ప్రచారం ప్రారంభించింది. జెడ్పీ ఓట్ల లెక్కల ప్రకారం చంద్రబాబు కంటే 62వేల ఓట్లు మెజార్టీ వచ్చిందని చెప్పింది. దీనికి కుప్పం మునిసిపాలిటీమెజార్టీ అదనం.. అది కూడా కలుపుకుంటే 75వేల ఓట్లు మెజార్టీ...వైనాట్ 175 స్లోగన్‌కు అదే బీజం కూడా..! అప్పట్లో నియోజకవర్గం మొత్తం కొల్లగొట్టిన వైసీపీ ఇప్పుడు రెండు జెడ్పీటీసీ ఓటములను జీర్ణించుకోలేకపోయింది.వైసీపీ లెక్క ప్రకారం చంద్రబాబుకు అప్పటికే ఉన్న మెజార్టీని దాటుకుని 75వేలు ఓట్లు పెరిగాయంటే.. దాదాపు లక్ష ఓట్లు టర్న్ అయినట్లు. కానీ 2024 రిజల్ట్ మాత్రం వేరు. చంద్రబాబు తనకు అంతకు ముందు వచ్చిన దానికంటే.. 18వేలు పెంచుకున్నారు. మరి ఈ లక్ష ఓట్లు ఏమయ్యాయి. ఇక జగన్ తనకు ఉన్న 90వేల మెజార్టీ నుంచి 60వేలకు పడిపోయారు. దీనిని బట్టే పులివెందులలో జగన్ ప్రాభవం తగ్గినట్లు కనిపిస్తోంది. అప్పట్లో కుప్పం ఒక్కదానితోనే ఆగలేదు.. జిల్లా మొత్తంలో 65 జెడ్పీ స్థానాలుంటే.. 65 వైసీపీనే గెలిచింది.

## లచ్చన్న జీవితం ఆదర్శం

-మొదటిపేజీ తరువాయి

బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి సవిత, పలువురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ.. త్వరలో ఆదరణ 3.0 పథకాన్ని ప్రారంభించనున్నామని, ఈ పథకం ద్వారా గీత కార్మికులకు మోపెడ్, ద్విచక్ర వాహనాలు అందజేయబోతున్నామని తెలిపారు.గౌతు లచ్చన్న స్ఫూర్తితో బీసీల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు చేపట్టామన్నారు. అందుకే బీసీలందరూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు అండగా నిలవాలని సూచించారు.గీతకార్మికులకు తాటి చెట్లు ఎక్కడానికి అధునాతన పరికరాలు అందజేయనున్నామన్నారు. రంపచోడవరంలోని హార్టీకల్చర్ పరిశోధనా కేంద్రంలో నూతన తాటి ఉత్పత్తులు తయారుచేసి, గీత కార్మికులకు ఉపాధి, ఆర్థిక వృద్ధి మరింత పెంచేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్టు సవిత తెలిపారు. గౌతు లచ్చన్నతో తమ కుటుంబానికి ఎంతో అనుబంధం ఉందని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. 2018లో సీఎం చంద్రబాబు తోటపల్లి ప్రాజెక్ట్‌కు గౌతు లచ్చన్న పేరు పెట్టారని గుర్తు చేశారు.రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ.. బీసీల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న చిత్త శుద్ధికి ఈ కార్యక్రమమే నిదర్శనమని పేర్కొన్నారు. ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. వైసీపీ పాలనలో గౌతు శిరీషపై ఎన్నో కేసులు పెట్టినా ఆమె భయపడకుండా పోరాటం చేశారని గుర్తుచేశారు. టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ..ప్రజల కోసం, సమాజం కోసం పాటుపడిన వ్యక్తులను ప్రజలు గుర్తుంచుకుంటారన్నారు.విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) మాట్లాడుతూ.. ఆచార్య ఎన్‌జీ రంగాను పార్లమెంటు సభ్యునిగా శ్రీకాకుళంలో నిలబెట్టి గెలిపించిన వ్యక్తి లచ్చన్న అని తెలిపారు.గౌతు లచ్చన్న మనవరాలు, శాసనసభ్యురాలు గౌతు శిరీష మాట్లాడుతూ..ప్రజా పోరాటాలు చేసిన నాయకులు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారన్నారు.చిన్నప్పుడు తాను తాత దగ్గర పెరగడం వల్ల.. ఆయన ఆశయాలు, ఆలోచనలు తనపై ప్రభావం చూపించాయని తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్, శాసనసభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు, శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్, వర్ల కుమార్ రాజా, పితాని సత్యనారాయణ, మాజీ మంత్రి కేఈ ప్రభాకర్, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

**సర్దార్ గౌతు లచ్చన్నకు సీఎం, లోకేశ్ నివాళి**

స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సీఎం చంద్రబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. హైదరాబాద్‌లోని నివాసంలో సీఎంతోపాటు, మంత్రి లోకేశ్ కూడా లచ్చన్నకు నివాళులర్పించారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో లచ్చన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు లచ్చన్నకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ చిరంజీవులు, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## 3 రోజుల పాటు కోస్తాలో అతి భారీ వర్షాలు

-మొదటిపేజీ తరువాయి

ఆదివారం అల్లూరి సీతారామరాజు, విశాఖ, అనకాపల్లి, కాకినాడ జిల్లాల్లో అక్కడక్కడా భారీ వర్షాలు, శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురంమన్యం, కోనసీమ, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. సోమవారం తూర్పు, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు, ఉత్తరాంధ్రతో పాటు కాకినాడ, కోనసీమ, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో అక్కడక్కడా మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయి. 19న కోస్తాంధ్ర అంతటా మోస్తరు వర్షాలు, అక్కడక్కడా భారీ వర్షాలు పడనున్నాయి. ఈదురు గాలులు వీచే అవకాశం ఉన్నందున మంగళవారం వరకు మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లరాదని ప్రఖర్ జైన్ సూచించారు. కళింగపట్నం, భీమునిపట్నం, విశాఖపట్నం, కాకినాడ, గంగవరం పోర్టుల్లో మూడో ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.

## ఫ్రీ బస్.. సూపర్ సక్సెస్

-మొదటిపేజీ తరువాయి

ఉంటారని అంచనా! వారికి కేటాయించిన ఐదు రకాల బస్సుల్లో శనివారం సాయంత్రం నాటికి దాదాపు 12 లక్షలమంది మహిళలు ప్రయాణించారు. జిల్లాల్లో కొత్త జోష్‌ను 'స్త్రీ శక్తి' పథకం నింపింది. విశాఖ జిల్లాలో శనివారం బస్సుల్లో సగానికి పైగా మహిళలే ప్రయాణించారు. అన్నమయ్య జిల్లాలో 5 ఆర్టీసీ డిపోలలో 422 బస్సుల్లో స్త్రీశక్తి పథకం కింద మహిళలకు ఉచితంగా ప్రయాణ సౌకర్యాన్ని కల్పించారు. గ్రామీణ ప్రాంతాలు ఎక్కువగా ఉన్న బాపట్ల జిల్లాలో శనివారం ఒక్కరోజే 4,200 జీరో టికెట్లు జారీ చేసినట్లు ఆర్టీసీ తెలిపింది. మొత్తం 212 ఆర్టీసీ సర్వీసుల్లో ఈ పథకం అమలు జరుగుతోందని పేర్కొన్నారు. శనివారం ప్రకాశం రీజియన్‌లో 90శాతం మంది మహిళలు ఉచితంగా ప్రయాణించారు. విశాఖలో ఫ్రీ బస్సుల్లో కొద్దిమందిని పలకరించగా తాము వీధిలో చిన్న దుకాణం నిర్వహిస్తుంటామని, సరుకులు కొనడానికి ఇంతకు ముందు ఆటోలో హోల్‌సేల్ మార్కెట్‌కు వెళ్లేవారమని, ఇప్పుడు బస్సులో ఉచితంగా వెళుతున్నామని చెప్పారు. బ్యూటీపార్లర్ నడుపుతున్న ఒకామె మాట్లాడుతూ, తనకు అవసరమైన సరుకులు స్థానికంగా కొంటున్నానని, ఇప్పుడు ఉచిత ప్రయాణం అందుబాటులోకి రావడంతో విజయనగరం వంటి ప్రాంతాలకు వెళ్లి తెచ్చుకుంటామని, గిట్టుబాటు అవుతుందని వివరించారు. స్త్రీశక్తి పథకం వల్ల ఖర్చులు తగ్గడంతో పాటు ఆదాయం పెరిగే అవకాశాలు కూడా ఉన్నాయని దాదాపుగా అందరు మహిళలు అభిప్రాయపడ్డారు.

**శభాష్ చంద్రన్న**

గుంటూరు నుంచి పిడుగురాళ్ళకు పుట్టింటికి వెళుతున్నామని, తమ లాంటి చిన్న కుటుంబాలకు ఫ్రీ బస్‌తో ఆర్థికంగా ఎంతోమేలు కలుగుతుందని శైలజాబాయి అనే మహిళ అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన మాటను చంద్రన్న నిలుపుకున్నారని ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. కుటుంబ పోషణ కోసం పల్లె పల్లె తిరిగి బట్టలు అమ్ముకుంటానని, రోజూ బస్సుల్లో ప్రయాణం భారంగా ఉండేదని అన్నమయ్య జిల్లా పుల్లంపేటకు చెందిన సిద్దమ్మ గుర్తుచేసుకున్నారు. చంద్రబాబు, పవన్‌కల్యాణ్ ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఆర్థిక భారం తగ్గిందని, ఇలాంటి ప్రభుత్వం ఎప్పటికీ అధికారంలో ఉండాలన్నారు. అనంతపురం రీజియన్‌లో 470 బస్సులు ఉన్నాయి. నిన్నటివరకు బస్సుల్లో మహిళలు 40 శాతం, పురుషులు 60 శాతం మంది ప్రయాణించేవారు. శనివారం ఈ నిష్పత్తిలో అనూహ్యమైన మార్పు కనిపించింది. మహిళలు, పురుషుల ఆక్యుపెన్సీ సమానమైంది. ఈ నిష్పత్తి కూడా మారి.. రాబోయే రోజుల్లో పురుషుల కంటే మహిళా ప్రయాణికుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఆర్టీసీ అధికారులు చెబుతున్నారు. ప్రకాశం జిల్లా రీజియన్‌లో 374 బస్సులను ఫ్రీబస్ పథకం కోసం కేటాయించారు. గతంలో ఈ రీజియన్ పరిధిలో 484 బస్సులు ప్రతిరోజు 2 లక్షల కి.మీ. నడవగా, రోజు వారీగా 1.5 లక్షల మంది ప్రయాణించేవారు. అందులో 40శాతం మంది మహిళలు ఉండగా, 60శాతం మంది పురుషులు ఉండేవారు. అయితే స్త్రీశక్తి పథకం ప్రారంభంతో ఆర్టీసీ అధికారులు ఉచిత ప్రయాణానికి 316 బస్సులు కేటాయించారు. వీటిలో శనివారం అత్యధికంగా 90శాతం మంది మహిళలు ఉచితంగా ప్రయాణించడం ఇదే తొలిసారి. ప్రత్యేకించి పెళ్ళిళ్ల సీజన్, వరుస సెలవులు కావడంతో మహిళా ప్రయాణికుల సంఖ్య పెరిగినట్లుగా ఆర్టీసీ అధికారులు భావిస్తున్నారు.

**లెక్కలేసుకుని ఊరట..**

కాకినాడ జిల్లా ఏలేశ్వరానికి చెందిన బోరా దేవి ఫ్రీబస్సులో ప్రయాణించి పిఠాపురంలోకి బంధువుల ఇంటికి వెళ్లారు. గతంలో ఒక ప్రయాణం చేయాలంటే ఎంతో ఆలోచించాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆ బాధ తప్పిందని దేవి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆస్పత్రులు, ఇతర అవసరాల నిమిత్తం వెళ్లాలంటే ఒక్కొక్కరికి కనీసం నెలకు వేయి రూపాయల వరకూ వ్యయం అయ్యేదని, ఇప్పుడు అది మిగిలినట్టేనని సంతోషంగా తెలిపారు. పైడితల్లి అనే మహిళ నిత్యం కూరగాయలను విజయనగరానికి తెచ్చి విక్రయిస్తారు. ఆమెతో పాటు కూరగాయల లగేజీ టికెట్లు ఒక వైపు రూ.120 కాగా.. రెండు వైపులా రూ.240గా అవుతుండేది.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

ఆదివారం 17 ఆగస్టు 2025





www.viswamvoice.com

# ప్రజల తరపున పోరాటాలకు నిలువెత్తు నిదర్శనం సర్దార్ గౌతులచ్చన్న

- ఆయన ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి.. - రాజమండ్రితో సర్దార్ గౌతు లచ్చన్నకు ఎంతో అనుబంధం ఉంది
-గౌతులచ్చన్న విగ్రహకమిటీ ఆధ్వర్యంలో గౌతు 116వ జయంతి వేడుకలు ఘనంగా
- నివాళులర్పించిన మంత్రి కందుల,ఎమ్మెల్యేలు.. ఆదిరెడ్డి,బత్తుల, ఎమ్మెల్సీ సోము,మాజీ ఎంపీ మార్గాని,రౌతు, తదితరులు
- రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయంతి నిర్వహించడం పట్ల నాయకుల హర్షం

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** బడుగు,బలహీనవర్గాల ఆశాజ్యోతి,రైతు బాంధవుడు,స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ గౌతు లచ్చన్న అందరివాడని,ఆయన ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వక్తలు పిలుపునిచ్చారు. స్వర్గీయ సర్దార్ గౌతు లచ్చన్న 116వ జయంతోత్సవ కార్యక్రమం లో శనివారం రాజమండ్రి వై.జంక్షన్ లోని లచ్చన్న విగ్రహం వద్ద ఘనంగా జరిగింది.రాష్ట్ర ప్రభుత్వం గౌతు లచ్చన్న జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని ప్రకటించడంతో రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీశాఖ మంత్రి కందుల దుర్గేష్,ఎమ్మెల్సీ సోము వీర్రాజు,రాజమండ్రి సిటీ,రూరల్, రాజానగరం ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు),గోరంట్ల బుచ్చయ్య చౌదరి,బత్తుల బలరామకృష్ణ,రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణచౌదరి, మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు,మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు,మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నికృష్ణ,డాక్టర్ అనుసూరి పద్మలత,డాక్టర్ గూడూరి శ్రీనివాస్,మార్గాని నాగేశ్వరరావు,డాక్టర్ టి.కే విశ్వేశ్వరరెడ్డి తదితర ప్రముఖులు, నాయకులు, పెద్ద సంఖ్యలో పాల్గొని లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అతిథులందరికీ గౌతు లచ్చన్న విగ్రహ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్,నగర టీడీపీ అధ్యక్షుడు రెడ్డి మణేశ్వరరావు,(రెడ్డి మణి), గౌడశెట్టి బలిజ సంఘం గౌరవాధ్యక్షుడు బుడ్డిగ శ్రీనివాస్, అధ్యక్షుడు రెడ్డిరాజు,ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రవి,గెద్దాడ హరిబాబు,మట్టా నరసింహ రాజు,శ్రీహరి,కేతా నాగేశ్వర రావు,కడలి సురేష్,మేకా నాగేశ్వరరావు,శీలం గోవింద్, మార్గాని చంటి బాబు,వల్లు గోవింద్, రేలంగి చంద్రమోహన్,నరాల రమణమూర్తి,గొర్రెల రమణ,మట్టా శ్రీను,తోట ప్రకాష్,గుత్తుల రామచంద్ర వి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి కందులదుర్గేష్ మాట్లాడుతూ సర్దార్ గౌతు లచ్చన్న ఏడుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి పార్లమెంటు సభ్యుడిగా గెలిచారని గుర్తు చేశారు. ప్రజల తరపున పోరాటాలకు ఉద్యమాలకు నిలువెత్తు నిదర్శనమని, కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాటం చేసి విజయం సాధించారని కొనియాడారు.గౌతు లచ్చన్న ఆశయ సాధనకు కృషి చేయాలని మంత్రి కందుల దుర్గేష్ కోరారు. ప్రభుత్వం అధికారికంగా జయంతి నిర్వహించేందుకు జీవో విడుదల చేసినందుకు ముఖ్యమంత్రి




చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్,మంత్రి నారా లోకేష్ కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యేలు ఆదిరెడ్డి శ్రీనివాస్,గోరంట్ల బుచ్చయ్య చౌదరి,బత్తుల బలరామ కృష్ణ,ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ సర్దార్ గౌతు లచ్చన్న బలహీన వర్గాల కోసం, రైతుల కోసం పోరాటం చేశారని కొనియాడారు. కల్లుపై నిషేధం విధించిన సమయంలో కల్లులో ఎటువంటి ఆల్కహాల్ లేదని గట్టిగా పోరాటం చేసి తిరిగి కల్లును గీత కార్మికులు యధావిధిగా విక్రయించుకునేలా కృషి చేశారని గోరంట్ల బుచ్చయ్య చౌదరి చెప్పారు.మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్య ప్రకాశరావు,మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, మాజీ ఎంపీ మార్గాని భరత్ మాట్లాడుతూ గౌతు లచ్చన్న జయంతిని అధికారికంగా నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.విగ్రహ కమిటీ వ్యవస్థాపక అధ్యక్షుడు రెడ్డి మణి మాట్లాడుతూ రాజమండ్రి తో సర్దార్ గౌతు లచ్చన్నకు ఎంతో అనుబంధం ఉందని ఆయన రాజమండ్రి సెంట్రల్ జైలులో వంద రోజులు ఉన్నారని తెలిపారు. తర్వాత కాలంలో హెూటల్ మేడూరికి వచ్చి ఉండేవారని ఆ సమయంలో వల్లు సూర్యనారాయణ, కడియాల సోమరాజు, రెడ్డి రాజు,కాసాని భుజంగరావు, మార్గాని నాగేశ్వరరావు, రెలంగి బాబ్జి,కొండేటి రాములు తదితర పెద్దలు వెళ్ళి కలిసే వారని ఆయన చెప్పారు.గౌడ,శెట్టి బలిజ,శ్రీశయన యాత ఈడిగ సంక్షేమ సంఘం కార్యక్రమాలు చేపడుతుండేవారని ఆయన చెప్పారు. గౌతు లచ్చన్నకు పులస కూర చాలా ఇష్టమని పులస మొత్తం ఒక్కరే తినేవారని రెడ్డిమణి గుర్తు చేసుకున్నారు.వై.జంక్షన్ లో సర్దార్ గౌతు లచ్చన్న కాంస్య విగ్రహం ఉభయ గోదావరి జిల్లాల్లో తొలి విగ్రహం అని ఆయన చెప్పారు. మేయరుగా ఆదిరెడ్డి వీరరాఘవమ్మ ఉన్న కౌన్సిల్ లో ఈ విగ్రహం ఏర్పాటుకు తీర్మానం చేసిన వారందరికీ రెడ్డి మణి కృతజ్ఞతలు తెలిపారు.నాటి ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్, ఎమ్మెల్యే రౌతు సూర్య ప్రకాశరావు,టీడీపీ నాయకులు గన్నికృష్ణ, ఆదిరెడ్డి అప్పారావు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి తదితర పెద్దలు సహకరించారని ఆయన అన్నారు.116వ జయంతి ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ప్రకటించడంతో రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు స్థానికంగా ఉన్న అన్ని పార్టీల నాయకులందరిని ఆహ్వానించాలని తనతో చెప్పారని రెడ్డిమణి తెలిపారు.కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు మార్ని వాసుదేవరావు, డాక్టర్ ఖండవల్లి లక్ష్మి,కడలి రామకృష్ణ,పిల్లి నిర్మల, కడియాల వీరభద్రరావు, అత్తిలి రాజు,ఆనెం చిన్న,మళ్ళ వెంకట్రాజు, చొల్లంగి కొండబాబు, ఎం.నారాయణ గౌడ్, అప్పాజీ,శీలం గోవింద్, రాయుడు శ్రీను,గేడి అన్నపూర్ణరాజు,బొమ్ముల దత్తు,నల్లం శ్రీనివాస్, మొకమాటి సత్యనారాయణ,సంసాని ప్రసాద్,కొండేటి భీమారావు, దొండపాటి సత్యంబాబు, గుత్తుల మురళీధర్, కాశీ నవీన్ కుమార్, కురగంటి సతీష్,మజ్జి రాంబాబు, పాలవలస వీరభద్రం, సానబోయిన రామారావు, ఎల్.వి.ప్రసాద్,బి.జార్జి ఆంటోని తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీలో రాష్ట్రం విధ్వంసం ఎన్డీఏలో వికాసం - బత్తుల.

ఎన్డీఏ ప్రభుత్వంలో రైతులు ఆనందం- బొడ్డు.





**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** వైసిపి ప్రభుత్వంలో రాష్ట్ర పూర్తిగా విధ్వంసానికి గురి అయిందని, ఎన్డీఏ ప్రభుత్వం దాన్ని వికాసం వైపు తీసుకు వెళుతుందని రాజా నగరం శాసనసభ్యులు బలరామకృష్ణ అన్నారు. శనివారం రాజానగరం నియోజకవర్గంలో ఎన్డీఏ నాయకులు ఆధ్వర్యంలో ప్రభుత్వానికి మద్దతుగా రైతులు స్వచ్ఛందంగా ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. కోరుకొండ ఆర్టీసీ కాంప్లెక్స్ నుండి ప్రధాన రహదారి మీదుగా గాడాల వరకు నిర్వహించిన ట్రాక్టర్ల ర్యాలీలో రైతులు, ఎన్డీఏ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వానికి సంఘీభావం తెలిపారు. సందర్భంగా బత్తుల మాట్లాడుతూ రాష్ట్రానికి ఆర్థిక లోటు ఉన్నప్పటికీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో రాష్ట్రం విధ్వంసం నుండి వికాసం వైపు ప్రయాణి స్తుందన్నారు.14 మాసాల ఎన్డీఏ పాలనలో అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ఎన్డీఏ ప్రభుత్వ ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ తో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు, పలు సంక్షేమ పథకాలకు నాంది పలికిందన్నారు. అన్నదాత సుఖీభవ, సబ్సిడీపై రైతులకు యంత్ర పరికరాలు, రాయితీపై రైతులకు విత్తనాలు ఎరువులతో రైతన్నలు వ్యవసాయాన్ని లాభసాటిగా మలుచుకున్నారన్నారు. రాజమహేంద్రవరం రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయం కింద అన్నదాత సుఖీభవ, భారీ సబ్సిడీపై యూరియా, ప్రభుత్వం రైతుల ద్వారా సేకరించిన ధాన్యానికి సకాలంలో నగదు చెల్లింపు, 2024లో పంటలు దెబ్బతిన్న రైతులకు తొమ్మిది కోట్ల రూపాయల నష్టపరిహారం వంటి అంశాలతో రైతులు ప్రభుత్వం పట్ల ఆనందంగా ఉన్నారు. బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ నీరుకొండ వీరన్న చౌదరి మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి పథంలో నడుస్తుందని, కేంద్రం రాష్ట్ర అభివృద్ధికి అన్ని విధాల కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి, అడ్డాల శ్రీను, బత్తుల గోపాలకృష్ణ, దేవన దుర్గాప్రసాద్, యర్రంశెట్టి పోలారావు, అడపా శ్రీనివాస్, కంటే నాగకేశవరావు, అడపా వీరబాబు, దూది కాంతారావు, మార్ని రాము, పలువురు ఎన్డీఏ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దేశం కొనియాడదగ్గ నేత సర్దార్ గౌతు లచ్చన్న

- రాష్ట్రప్రభుత్వం అధికారిక కార్యక్రమంగా చేపట్టడం అభినందనీయం
- గౌతు కు జయంతి సభలో మాజీ ఎంపీ భరత్ నివాళి




**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ లోనే కాదు యావత్ దేశం కొనియాడ దగ్గ నేతల్లో సర్దార్ గౌతు లచ్చన్న ఒకరని మాజీ ఎంపీ , వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ అన్నారు. సర్దార్ అనే బిరుదు దేశంలో అతి కొద్దిమందికే ఉందన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా స్థానిక వై జంక్షన్ లోని గౌతు లచ్చన్న విగ్రహం దగ్గర జరిగిన కార్యక్రమంలో మాజీ ఎంపీ భరత్ పాల్గొని పూలమాల వేసి నివాళులర్పిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ మాదిరిగా సర్దార్ గౌతులచ్చన్న కూడా సర్దార్ బిరుదు కలిగి ఉండడం తెలుగువారిగా మనందరికీ గర్వకారణమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సర్దార్ గౌతు లచ్చన్న జయంతిని అధికారికంగా చేపట్టడం అభినందనీయమని భరత్ అన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న ఏ పార్టీలో ఉన్నా సరే, ప్రభుత్వం తప్పుచేస్తే నిలదీసిన సందర్భాలు కూడా ఉన్నాయని గుర్తుచేసుకోవాలని భరత్ అన్నారు. తెలుగు వాడు, గీతకులాలకు చెందిన వ్యక్తిగా గౌతు లచ్చన్న చేసిన కార్యక్రమాలు అందరికీ ఆదర్శనీయమన్నారు. బిసిల అభ్యున్నతికి,గీతాల కులాల సంక్షేమానికి గౌతు లచ్చన్న చేసిన సేవలు మరువరానివన్నారు. ఆయన స్ఫూర్తితో ,ఆయన ఆశయ సాధనకు కృషి చేయాల్సిన అవసరం ఉందని, ఆవిధంగా తాము కృషి చేస్తామని భరత్ అన్నారు.

## ఆదిమూలం వారింట శ్రీకృష్ణాష్టమి సందడి



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** స్థానిక దేవీచౌక్ లో ఆదిమూలం వారి శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ప్రతియేటా వీరి ఇంట కృష్ణాష్టమి వేడుకలను నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ ఏడాది కూడా కొనసాగించారు. శ్రీ అమ్మవడి సేవాతరంగణి అధ్వర్యంలో శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి ఆశీస్సులతో శ్రీకృష్ణ పాద పూజ పంచామృత అభిషేకం, పుష్పార్చన, 108 రకాల ప్రసాదం నివేదన, సంకీర్తన తదితర కార్యక్రమాలను ఆది మూలం రామకృష్ణ, లక్ష్మి పద్మజ దంపతుల చేత పురోహితులు శివస్వామి శాస్త్రోక్తంగా చేయించారు. సాయంత్రం ఉట్టి ఉత్సవం ఘనంగా నిర్వహించగా, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు. కల్లూరి కళావతి, యలమర్తిఆ నవ్వకృష్ణ, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## రాజరాజనరేంద్రుని జయంతి,వర్ధంతి ప్రభుత్వం అధికారకంగా నిర్వహించాలి

- రాజమహేంద్రవరం చరిత్ర ఎంతో విలువైనది
- డాక్టర్ టి.కె విశ్వేశ్వరరెడ్డి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజరాజనరేంద్ర 16ఆగస్టు 1022 %- 1061 ) ళి 2 ర% ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ లోని వేంగి రాజ్యానికి చెందిన తూర్పు చాళుక్య రాజని ఆయన రాజమహేంద్రవరం (రాజమండ్రి) నగరాన్ని స్థాపించారని మరియు ఆయన పాలన సామాజిక మరియు సాంస్కృతిక వారసత్వానికి గణనీయమైన కృషికి ప్రసిద్ధి చెందిందని,నరేంద్రుడు తన గురువు,సలహాదారుడు మరియు ఆస్థాన కవి నన్నయ్యను మహాభారతా న్ని తెలుగులోకి ఆంధ్ర మహాభారతంగా అనువదిం చమని అభ్యర్థించాడని అయన కారణంగా రాజమహేంద్రవరం నగరానికి ఎనలేని కీర్తి ప్రతిష్టలు ఎర్పడి చారిత్రాత్మక నగరంగా నేటికి రాజరాజనరేంద్రుని పట్టాభిషేక మహెూత్సవం జరిగి 1003 ఏళ్ళు పూర్తి అయ్యి, రాజమహేంద్రవరం ఈనాటికి వర్ధిల్లుంతుందని తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి కె విశ్వేశ్వర రెడ్డి అన్నారు. నేటి ఉదయం స్థానిక పుష్క రాల రేవు దగ్గర గల రాజరాజనరేంద్రుడి విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. జేఏసీ నేత బలరామ నాయుడు మాట్లాడుతూ రాజమహేంద్రవరంలో ఏర్పాటు చేసిన చిత్రాంగి గెస్ట్ హౌస్ పేరు మార్పు చెయ్యాలని, లేకపోతే అనేక అనుమా నాలు అపోహలకు,వదంతులకు కారణమవుతుందని అన్నారు.

## వైసీపీ కే.రాజశేఖర్ గుడ్ బై

కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకునీ,డాక్టర్ సెల్ జిల్లా చైర్మన్ గా నియామకం




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** వైఎస్ఆర్సిపిలో నగర అధికార ప్రతినిధిగా పనిచేసిన కే రాజశేఖర్ వైసీపీ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ లో చేశారు.శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం అనంతరం కాంగ్రెస్ పార్టీ పార్టీ డిసిసి అధ్యక్షులు డాక్టర్ టీ.కే విశ్వేశ్వర్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో డాక్టర్ సెల్ తూర్పుగోదావరి జిల్లా చైర్మన్ గా కే.రాజశేఖర్ నియమి తులయ్యారనీ టి.కే విశ్వేశ్వరరెడ్డి ప్రకటించారు.ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం,పార్టీ అభివృద్ధి కోసం శాయిశక్తుల ప్రయత్నం చేస్తానని ఆయన అన్నారు.

## పోలవరం నిర్వాసితులని కలవనున్నాము.

- సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి ఎం ఏ బేబీ



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** పోలవరం ముంపు మండలాల్లో పర్యటించి నిర్వాసితులని కలవనున్నావని, అనంతరం తమ డిమాండ్లను పత్రికా ముఖంగా తెలియజేస్తామ ని సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి ఎం ఏ బేబీ తెలిపారు. రాజమహేంద్రవరం విమానాశ్రయానికి శనివారం ఆయన చేరుకున్నారు.ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎం ఏ బేబీ మాట్లాడుతూ తనతోపాటు ఆయన సిపిఎం రాజ్యసభ ఫ్లోర్ లీడర్ జాన్ బ్రిటాస్ వేర్వేరు మార్గాలలో రెండు రోజులు పర్యటించనున్నామని తెలిపారు. తొలుత కేంద్ర కమిటీ సభ్యులు బి.లోకనాథం,సిపిఎం తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి టి.అరుణ్, అల్లూరి సీతారామరాజు జిల్లా కార్యదర్శి బి కిరణ్ ఇతర నాయకులు సాదర స్వాగతం పలికారు.గిరిజన సాంప్రదాయంలో భాగమైన కొమ్మును ఎం ఏ బేబీ తలపై దరించారు.అనంతరం కొద్దిసేపు నాయకులతో మాట్లాడి అక్కడ నుంచి పోలవరం ముంపు ప్రాంతాలలో భాగంగా ఉన్న దేవుపట్నం బయలుదేరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం తూర్పుగోదావరిజిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి.పవన్,జె.రాంబాబు, పి.తులసి,సిపిఎం జిల్లా నాయకులు ఎస్ ఎస్ మూర్తి,సుందర్ బాబు, కె.రామకృష్ణ,పూర్ణిమరాజు, రాంబాబు,రామకృష్ణ, మాచారావు,సత్తిరాజు, అరుణ కుమారి,బేబీ రాణి, రాజు,భాస్కర్,రాజేష్ , పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎడిటర్ వాయిస్

# పారదర్శకతకు 'సుప్రీం' పట్టం

ప్రజాస్వామ్యంలో పారదర్శకతకు ప్రత్యామ్నాయం ఏమీ ఉండదని కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ)కి సుప్రీంకోర్టు తాజా ఆదేశాలతోనైనా అర్థమై ఉండాలి. బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ ఆ సంఘం ఆదరా బాదరాగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పేరిట ఓటర్ల జాబితా సవరణ మొదలెట్టింది. ఎందరు ఎన్ని అభ్యంతరాలు చెబుతున్నా బేఖాతరు చేసింది. అసలు ఈ సవరణ తీరే వేరు. ఇంటింటికీ వెళ్లి కొత్త ఓటర్లను నమోదు చేసుకోవటం, జాబితాలో అప్పటికే ఉన్నవారిని సరిపోల్చుకోవటం, చిరునామాలో లేనివారిని తొలగించటం సాగిపోయేది. కానీ ఇప్పుడు ఆఖరుసారి ఓటర్ల జాబితా పూర్తి స్థాయి సవరణ జరిగిన 2003 జనవరి 1ని ప్రాతిపదికగా తీసుకుని, ఆ తర్వాత జాబితాల్లోకి ఎక్కినవారిని ఈసీ సంశయ ఓటర్లుగా పరిగణిస్తోంది. వారినుంచి రకరకాల ధ్రువపత్రాలు అడుగుతోంది. ఇవన్నీ 1955 నాటి జాతీయ పౌరసత్వ చిట్టా (ఎన్ఆర్‌సీ)లో నిర్దేశించిన పత్రాలు. సారాంశంలో ఈ ఓటర్లంతా ముందుగా దేశ పౌరులమని నిరూపించుకోవాలి. తమ పుట్టుకకు సంబంధించిన ధ్రువీకరణ పత్రా లతోపాటు తల్లిదండ్రుల జనన ధ్రువీకరణ పత్రాలు అందజేయాలి. ఆధార్, గతంలో ఈసీయే జారీచేసిన ఓటరు గుర్తింపు కార్డు కూడా పనికిరాదట. పనికొచ్చే పత్రాల్లో పాస్‌పోర్టు ఉంది. కానీ ఆ పాస్‌పోర్టు సాధించటానికి పౌరులు ఆధార్ కార్డే చూపుతారని ఈసీ మరిచింది. ఒకపక్కఆందోళనలు సాగుతుండగానే సాగిన ఈ 'సర్' ప్రక్రియ తర్వాత ప్రకటించిన ఓటర్ల జాబితా ముసాయిదాలో ఏకంగా 65 లక్షలమంది పేర్లు గల్లంతయ్యాయి. 22 లక్షలమంది మరణించారని తేలిందని, రెండు చోట్ల ఓటుహక్కున్నవారు 7 లక్షల మంది కాగా, వలసపోవటం వల్లనో, ఇతర కారణాల వల్లనో 35 లక్షలమంది జాడలేదని అంటున్నది. అలాంటివారి పేర్లు తొలగించామని చెబుతోంది. నోటీసులిచ్చి, వాదనలు విని తొలగించామంటోంది. నిరుడు జూలై నుంచి డిసెంబర్ వరకూ ఓటర్ల జాబితాలను సరిచూసి, అవసరమైన సవరణలు చేసి ఈ ఏడాది జనవరిలో ఈసీ తుది జాబితా ప్రకటించింది. అందులో 7.90 కోట్లమంది ఓటర్లుండగా, తాజా ముసా యిదాలో 7.24 కోట్లమంది పేర్లున్నాయి. ఈ ఆర్నెల్లలో 22 లక్షల మరణాలు, మరో 35 లక్షల మంది వలసలు లేదా ఆచూకీ లేకపోవటం మాయాజాలం అనిపించటం లేదా? పైగా ఈసారి కేవలం నెల్లాళ్ల వ్యవధిలో... అంటే జూన్ 24న మొదలై జూలై 25 వరకే ఈ ప్రక్రియ సాగింది. ఇంత తక్కువ వ్యవధిలో ఇన్ని కోట్లమంది అర్హతల్ని తేల్చిపారేయటం ఎలా సాధ్యమైందన్న సంశయాలు చాలామందికొచ్చాయి. ఈ విషయంలో నిందలు పడుతున్నా ఈసీ గంభీర వదనంతో 'మీ దగ్గర ఆధారాలున్నాయా?' అని ఎదురు ప్రశ్నించటం మరిన్ని సంశయాలకు దారి తీసింది. ఇది ఈసీకీ, ఆరోపణలు చేస్తున్న నేతలకూ మధ్య పంచాయతీ కాదు. ఆ ఆరోపణలు అవాస్తమని రుజువు చేస్తే ఈసీ విశ్వసనీయతే పెరుగుతుంది. లేనట్టయితే విపక్షాలు చేసే 'ఓట్ చోరీ' ఆరోపణను జనం నమ్ముతారు. సుప్రీంకోర్టు గురువారం చెప్పింది కూడా ఇదే! తొలగించినవారి పేర్ల ఎదురుగా కారణమేమిటో పేర్కొంటూ జాబితా విడుదల చేయాలనీ, పేరు లేదా ఓటర్ క్రమ సంఖ్య టైప్ చేయగానే వివరాలు కనబడేలా ఆ జాబితా ఉండాలనీ ధర్మాసనం ఆదే శించింది. నిజానికి 'ఓట్ చోరీ' ఆరోపణ రాకముందు అలాంటి సదుపాయం ఉంది. అటు తర్వాత మాయమైందంటే ఏమనుకోవాలి? ఈ వివరాలతో పార్టీలకు జాబితా అందించామన్న ఈసీ వాదనలో పస లేదు. ఓటుహక్కు కోల్పోయినవారు కారణం తెలుసుకోవటానికి పార్టీల చుట్టూ తిరగాలా? జాబితా వెల్లడైతే ఓటర్ల గోప్యత హక్కుకు విఘాతం కలుగుతుందన్న సాకు అర్థరహితం. చనిపోయినవారి, ఆచూకీ లేనివారి హక్కులకై ఈసీకి ఎందుకంత తాపత్రయం? 'సర్' వల్ల ఎలాంటి పర్యవసానాలుంటాయో ఆ సంస్థకు అర్థమైనట్టు లేదు.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

# సంబురాలు చేసుకోండి, కానీ..!



2025 ఆగస్టు 14న స్టాండర్డ్ అండ్ పూర్ (ఎస్ అండ్ పీ) గ్లోబల్ రేటింగ్స్ భారత సార్వభౌమాధికార క్రెడిట్ రేటింగ్‌ను 'బీబీబీ (మైనస్)' నుంచి 'బీబీబీ'కి పెంచింది. తద్వారా 18 ఏండ్ల సుదీర్ఘ కాలం తర్వాత ఇన్వెస్ట్‌మెంట్ గ్రేడ్‌లో అత్యల్ప స్థాయిలో ఉన్న రేటింగ్‌కు ముగింపు పలికినట్టు అయ్యింది. చాలా కాలంగా ఎదురుచూస్తున్న ఈ రేటింగ్ సవరణ ఆర్థిక రంగంతోపాటు పాలకులకు ఆనందాన్ని కలిగించింది. అధికార పార్టీ నేతలు, మద్దతుదారులు ఈ అప్‌గ్రేడ్‌ను దేశ ఆర్థిక స్థిరత్వానికి నిదర్శనమని పేర్కొంటున్నారు. కానీ, అనుమానాస్పదమైన అంకెలు, సందేహాస్పదమైన డేటా, నెరవేరని సామాజిక–ఆర్థిక వాగ్దానాల నీడలో భారత ఆర్థిక వ్యవస్థలో మార్పులను గత కొన్నేండ్లుగా గమనిస్తున్న నాలాంటి ఫైనాన్షియల్ జర్నలిస్టు, కార్పొరేట్ న్యాయవాదికి రేటింగ్ అప్‌గ్రేడ్‌పై ఆచితూచి స్పందించాల్సిన సందర్భం ఇది. భారత క్రెడిట్ రేటింగ్ అప్‌గ్రేడ్ అవ్వడం కేవలం ఒక సంకేతం కాదు. గ్లోబల్ ఇన్వెస్టర్లు, రుణదాతల్లో భారత పబ్లిక్ ఫైనాన్స్, క్రెడిట్ విశ్వసనీయత గణనీయంగా మెరుగుపడిందనడానికి నిదర్శనం. భారత కంపెనీలు ఇప్పుడు గ్లోబల్ మార్కెట్‌లో చౌకగా నిధులను పొందవచ్చు. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) పెరిగే అవకాశం ఉంది. రూపాయి, సావరిన్ బాండ్లు విశ్వసనీయతను సంతరించుకుంటాయి. విదేశీ రుణ ఖర్చులు తగ్గుతాయి. మన ఎగుమతులపై అమెరికా 50 శాతం సుంకాలను విధించడంతో భారత్ వాణిజ్య రంగంలో సవాళ్లను ప్రస్తుతం ఎదుర్కొంటున్నది. ఈ నేపథ్యంలో బలమైన క్రెడిట్ రేటింగ్ ఉండటం ఎంతో కీలకం. ఎస్ అండ్ పీ తాజా రేటింగ్ అనేది బలమైన స్థూల ఆర్థిక మౌలిక అంశాలు, మెరుగైన ద్రవ్య విశ్వసనీయత, స్థిరమైన ఆర్థిక ఏకీకరణలపై ఆధారపడింది. భారత రుణ–జీడీపీ నిష్పత్తి ప్రస్తుతమున్న 83 శాతం నుంచి 2029 ఆర్థిక సంవత్సరం నాటికి 78 శాతానికి తగ్గుతుందని ఈ ఏజెన్సీ అంచనా వేసింది. కేంద్ర ప్రభుత్వం మాత్రం వచ్చే మూడేండ్ల సగటు జీడీపీ వృద్ధిరేటు 6.8 శాతం ఉండవచ్చని భావిస్తున్నది. కరోనా మహమ్మారి తర్వాత పునరుద్ధరణ, మౌలిక సదుపాయాలపై పెట్టుబడులతో ఈ వృద్ధి సాధ్యమవుతుందని ప్రభుత్వం చెప్తున్నది. అయితే, ఈ వెలుగుజిలుగుల శీర్షికల నడుమ భారత ఆర్థిక పథం సంక్లిష్టంగా ఉన్నదని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. 2014 నుంచి భారత ఆర్థిక వ్యవస్థలో మెరుగుదల కనిపిస్తున్నప్పటికీ, బీజేపీ పాలనలో అధికారిక డేటా రిపోర్టింగ్, విధాన ఫలితాలపై మొదటినుంచీ వివాదాలున్నాయి. స్వతంత్ర పరిశీలకులు, ఆర్థిక నిపుణులు డేటా సమగ్రతను ప్రశ్నిస్తూనే ఉన్నారు. ముఖ్యంగా భారత ఆర్థిక శాఖ మాజీ సలహాదారు అర్వింద్ సుబ్రమణియన్ అనేక ఆరోపణలు చేశారు. 2012 తర్వాత జీడీపీ వృద్ధి గణాంక విధానంలో సర్దుబాట్ల వల్ల 2–2.5 శాతం అధికంగా అంచనా వేశారని ఆయన అంటున్నారు. జీడీపీ సగటు వృద్ధిరేటు 7 శాతమని అధికారిక గణాంకాలు చెప్తున్నాయి. కానీ, ఇతర అంచనాలు మాత్రం అది 5 శాతం ఉండొచ్చని సూచిస్తున్నాయి. ఇది విధానాలు, రాజకీయాలపై పర్యవసానాలను కలిగి ఉంటుంది. ఏటా 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానని ప్రధాని మోదీ పదే పదే చెప్పే వాగ్దానం నేరవేరలేదు. లీక్ అయిన 2017–18 నేషనల్ శాంపిల్ సర్వే ఆఫీస్ (ఎన్ఎస్ఎస్‌వో) నివేదిక ప్రకారం దేశంలో నిరుద్యోగిత రేటు 6.1 శాతం. ఇది గత 45 ఏండ్లలో అత్యధికం. ఈ నివేదిక విడుదలను ఆలస్యం చేస్తూ, పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్ఎఫ్ఎస్)ను హైలైట్ చేయాలని ప్రభుత్వం చూసింది. కానీ, అర్బన్, యువతలో నిరుద్యోగంపై అంచనాలను చాలా తక్కువ చేసి చూపడం కొనసాగుతున్నదని విమర్శకులు అంటున్నారు. 2011–12 నుంచి 2018 మధ్యకాలంలో 1.5 కోట్ల మంది ఉద్యోగాలు కోల్పోయారు. నిరంతరం ఉద్యోగాల సృష్టి కోసం అత్యధిక డిమాండ్ ఉండే, అధిక జనాభా ఉన్న ఈ దేశంలో ఇది పెద్ద ఎదురుదెబ్బ. దేశంలో తయారీ రంగంలోని పరిశ్రమలను ప్రోత్సహించడానికి, ఎగుమతులను పెంచడానికి ఉద్దేశించిన ప్రత్యేక కార్యక్రమం 'మేక్ ఇన్ ఇండియా'. ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టినప్పటికీ, 2014లో జీడీపీలో 15 శాతం ఉన్న తయారీరంగం వాటా 2022 నాటికి 13 శాతానికి పడిపోయింది. అదే సమయంలో దీర్ఘకాల ఉద్యోగాల సృష్టి లేదా ఎగుమతుల్లో పురోగతి సాధించినట్టు స్పష్టమైన ఆధారాలు లేవు. అందుకు బదులుగా సేవల రంగం, అనధికారిక ఆర్థిక వ్యవస్థ ఆధిపత్యం చెలాయిస్తున్నాయి. ఇటీవలి సంక్షోభ సమయంలో ఈ బలహీనత బయటపడింది. దేశంలో పేదరికం 5 శాతానికి తగ్గిందని నీతిఆయోగ్ చెప్తున్నది. కానీ, వరల్డ్ బ్యాంక్, ఆక్స్‌ఫామ్ వంటి స్వతంత్ర సంస్థల అంచనాలు భిన్నంగా ఉన్నాయి. భారత్‌లో పేదరికం 1215 శాతానికి దగ్గరగా ఉండవచ్చని వరల్డ్ బ్యాంక్ అంచనా వేసింది. అయితే ఆక్స్‌ఫామ్ నివేదిక ప్రకారం.. భారతదేశంలోని అత్యంత ధనవంతులైన 1 శాతం మంది వద్ద జాతీయ సంపదలో 40 శాతం పోగుబడింది. ఇది 2014లో ఉన్న 22 శాతంతో పోలిస్తే చాలా ఎక్కువ. అసమానతలో గణనీయమైన పెరుగుదలను ఇది సూచిస్తున్నది. ప్రభుత్వం వాగ్దానం చేసినట్టుగా సంపద పెరుగుదల ఫలితాలు సామాన్యులకు చేరలేదు. భారత వృద్ధి దృశ్యం నుంచి అనేక వర్గాలు మినహాయించబడ్డాయి. ఎస్ అండ్ పీ రేటింగ్ అప్‌గ్రేడ్ అనేది భారత ఆర్థిక క్రమశిక్షణ, లోటు నియంత్రణ, ద్రవ్య విజ్ఞతపై ఆధారపడి ఉంది. మహమ్మారి అనంతరం ఉద్దీపనల వల్ల ఆర్థిక లోటు 2020–21లో ఉన్న 9.3 శాతం నుంచి 202526 నాటికి 4.4 శాతానికి తగ్గుతుందని అంచనా వేయబడింది. ద్రవ్య లోటు తగ్గింపు కోసం ప్రభుత్వం సులభమైన, సరళమైన విధానాన్ని ఎంచుకున్నది. మూలధన వ్యయాన్ని 201415లో 1.6 శాతం నుంచి 202526లో 3 శాతానికిపైగా పెంచింది. అదే సమయంలో సంక్షేమం, మౌలిక రంగంలో వయాన్ని బలోపేతం చేస్తున్నది. అయితే, శీర్షికల్లో మాత్రమే కనిపించే పురోగతి ఈ అంకెల గారడీని దాచిపెడుతుందని పరిశీలకులు విమర్శిస్తున్నారు. బడ్జెట్ వెలుపల రుణాలు, బడ్జెట్ పరిధికి మించిన సబ్సిడీలు, నామమాత్రపు జీడీపీ అంచనాలు.. వాస్తవ రుణాలు, లోటు స్థాయిలను మరుగునపరిచాయని చెప్పవచ్చు. 202425 ఆర్థిక సంవత్సరంలో జీఎస్టీ ఆదాయం 9.4 శాతం పెరిగినప్పటికీ, అందుకు తగ్గట్టుగా వసూళ్లు మాత్రం లక్ష్యాలను చేరుకోలేదు. దేశ స్థూల ప్రభుత్వ రుణాలు 2020లో జీడీపీలో 88 శాతం ఉండగా, ఇప్పుడు 82 శాతానికి తగ్గాయి. అయినప్పటికీ ఆందోళనకరమైన పరిస్థితి అని చెప్పక తప్పదు. ముఖ్యంగా సంక్షేమం, మౌలిక వసతుల విస్తరణ కోసం దేశీయ రుణాలపైనే ప్రభుత్వం ఎక్కువగా ఆధారపడుతున్నది. వడ్డీ వ్యయాలు కూడా ఎక్కువగా ఉన్నాయి. ఆదాయం–జీడీపీ నిష్పత్తి అత్యల్పంగా ఉండటం భారతదేశం భవిష్యత్తులో ఆర్థికపరమైన ప్రమాదాలకు గురిచేస్తుంది. ప్రభుత్వ రంగంలో పెట్టుబడుల ఉపసంహరణ, డిజిటలైజేషన్, లేబర్ కోడ్‌లు వంటి సంస్కరణ ప్రయత్నాలు జరిగాయి. కానీ, నెమ్మదిగా అమలు చేయడం, బ్యూరోక్రాటిక్ ప్రతిబంధకాలు, మారుతున్న రాజకీయ పరిస్థితుల వల్ల కొన్నిసార్లు అడ్డంకులు ఎదురయ్యాయి. వృద్ధిని క్రమశిక్షణతో సమతుల్యం చేస్తూ ఆర్థిక బలోపేతానికి భారతదేశం కట్టుబడి ఉందని 2025–26 బడ్జెట్ స్పష్టం చేసింది. అయితే, దీన్ని కొనసాగించేందుకు ఆదాయ స్థాయులు, ఉత్పాదకత వేగంగా వృద్ధి చెందాలి. అదే సమయంలో మూలధన వ్యయం గణనీయంగా పెరగాలి. ఎస్ అండ్ పీ చూపించిన నమ్మకానికి విధానంలో స్థిరత్వం, మౌలిక రంగంలో పెట్టుబడులే ఆధారం. కానీ, ఈ అభివృద్ధి ఫలితాలు అన్ని వర్గాలకు కాకుండా, కొన్ని వర్గాలకే కేంద్రీకృతమయ్యే ప్రమాదం ఉందని విమర్శకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 2014 నుంచి బీజేపీ అధికారంపై పూర్తి పట్టు సాధించడంతో ఆర్థిక నిర్వహణలో కేంద్రీకృత విధానం ఏర్పడింది. కానీ, దీని వల్ల డేటా స్వతంత్రత క్షీణిస్తుందని విపక్ష నేతలు, ఆర్థికవేత్తలు, మాజీ బ్యూరోక్రాట్లు సహా విమర్శకులు హెచ్చరిస్తున్నారు. ఎన్నికల ముందు తమకు ప్రతికూలంగా ఉన్న సూచీలను అణచివేయడం వంటి చర్యలు నేషనల్ స్టాటిస్టికల్ కమిషన్‌లో రాజీనామాలకు దారితీసింది. అంతేకాదు, రాజకీయ లబ్ధి కోసం గణాంకాల మాయాజాలం పావుగా మారుతున్నదనే భయాందోళనలు వ్యక్తమయ్యాయి. పారదర్శకత ఒక వివాదాస్పద అంశంగా మారింది. విశ్వసనీయ ఆర్థిక నిర్వహణ అంటే గణాంక సంస్థలను బలోపేతం చేయడం, స్పష్టమైన పద్ధతులు, స్వతంత్ర ఆడిట్‌లు, నిజాయితీతో కూడిన రిపోర్టింగ్ ఉండేలా చూడటం. డేటా సమగ్రతపై నెలకొన్న వివాదాలు ఎస్ అండ్ పీ చూపిన విశ్వాసంపై నీలినీడలు కమ్ముకునేలా చేస్తున్నాయి. అంకెలు స్వయం ప్రేరేపిత అంచనాలను కాదు, వాస్తవ పురోగతిని ప్రతిబింబించాలి. కార్పొరేట్ ఇండియా, ప్రపంచ ఇన్వెస్టర్లకు ఈ రేటింగ్ అప్‌గ్రేడ్ సులభసాధ్యత, తమకు పెట్టుబడి వ్యయాలను, ఎఫ్‌డీఐలపై ధీమాలను సమకూరుస్తుంది. 202425 ఆర్థిక సంవత్సరంలో తక్కువ మూలధన ఖర్చులు, 81 బిలియన్ డాలర్ల ఆశాజనక ఎఫ్‌డీఐ దీన్ని రుజువు చేస్తున్నది. అయితే, ఆర్థిక ఆరోగ్యం, చట్టపరమైన సంస్కరణలు, విధాన స్థిరత్వం, సంస్థాగత బలాలపై రాజీ ఎంతమాత్రం కుదరదు. 2024 ఎన్నికలలో బీజేపీ స్పష్టమైన మెజారిటీని కోల్పోవడంతో విధానపరమైన అనిశ్చితి నెలకొంది. చట్టపరమైన, ఆర్థిక సంస్కరణలను ఇది సంక్లిష్టం చేసింది. ఈ నేపథ్యంలో వ్యాపార వర్గాలు ప్రభుత్వ గణాంకాలపై మాత్రమే ఆధారపడకుండా, స్వతంత్ర శ్రామిక మార్కెట్ డేటా, ఆ రంగం పనితీరు సూచీలు, ప్రైవేట్ ఆడిట్లపై ఆధారపడాల్సిన అవసరం ఉంది. ఎస్ అండ్ పీ అప్‌గ్రేడ్ పెరుగుతున్న ప్రపంచ విశ్వాసానికి ఒక సూచిక. కానీ, ఇది లోతైన నిర్మాణాత్మక మార్పు లేదా సమగ్ర ఆర్థిక విజయాన్ని ధ్రువీకరించదు. బీజేపీ పాలనలో భారతదేశ అభివృద్ధి గాథ వైరుధ్యాలతో నిండి ఉన్నది. ఆకర్షణీయమైన వృద్ధి గణాంకాలు, నిరంతర నిరుద్యోగం, పెరుగుతున్న అసమానతలు, రాజీపడిన గణాంక నిర్వహణతో ఇది కూడి ఉన్నది. పురోగతి సాధించడం వాస్తవం. అదే సమయంలో సందేహాలు కూడా వాస్తవమే. భారతదేశం ఇప్పుడు పతాక శీర్షికల్లో కనిపించే విజయాల నుంచి గణనీయమైన సంస్కరణల వైపు కదలాలి. అంటే డేటాలో సమగ్రతను పునరుద్ధరించడం, స్వతంత్ర సంస్థలను బలోపేతం చేయడం, పారదర్శక పద్ధతులను ప్రోత్సహించడం, అధికారిక గణాంకాలపై కఠినంగా ఆడిట్ చేయడం. అప్పుడే భారతదేశ వృద్ధి విస్తృతంగా, దీర్ఘకాలికంగా, నిజంగా, సమగ్రంగా ఉంటుంది. ప్రస్తుతానికి రేటింగ్ అప్‌గ్రేడ్ ఒక మైలురాయి మాత్రమే. ఫినిష్ లైన్ కానే కాదు. పాలకులు, ఇన్వెస్టర్లు, పౌరులు భారతదేశ పురోగతిపై సంబురాలు జరుపుకొంటే ఎలాంటి అభ్యంతరం లేదు. కానీ, ఆశావాదంతో, శ్రద్ధతో, పారదర్శకతతో జవాబుదారీతనంపై అచంచలమైన నిష్ఠతో మాత్రమే విజయోత్సవాలు చేసుకోవాలి. అప్పుడు మాత్రమే భారతదేశ ఆర్థిక కథనం పూర్తిగా, అందర్నీ ఒప్పించేలా చెప్పబడుతుంది.

# మేల్కొనకపోతే ప్రజాస్వామ్యానికే ప్రమాదం!

'ఫాసిజం అనేది ఒక్క రాత్రిలో రాదు. మెల్లమెల్లగా దేశంలోకి చొచ్చుకువస్తుంది. వ్యవస్థలను క్రమంగా బలహీనపరుస్తుంది. ఆ తర్వాత ప్రజాస్వామ్యాన్ని పూర్తిగా సమాధి చేస్తుంది..' జర్మనీలో నాజీ అనుభవాలను దృష్టిలో ఉంచుకొని చాలా మంది చరిత్రకారులు, రచయితలు చేసిన వ్యాఖ్యలివి.. ప్రస్తుతం భారతదేశం అటువైపే ప్రయాణిస్తున్నదా? అనే తీవ్రమైన ఆందోళన ప్రజాస్వామ్యవాదులను కలచివేస్తున్నది. ఎన్నికల నిర్వహణలో ఎలక్షన్ కమిషన్ వ్యవహరిస్తున్న తీరును ఇటీవల రాహుల్ గాంధీ బయటపెట్టాక.. ఈ ఆందోళన మరింత పెరిగింది. ఇండియాలో కూడా అలాంటి సిద్ధాంతాలను అనుసరిస్తున్నారా అనే అనుమానం వ్యక్తమవుతున్నది. ఈ అనుమానం.. వాస్తవరూపం దాల్చే దారిలో అడుగులు పడక ముందే.. ప్రజలు, ముఖ్యంగా యువత మేల్కొనాల్సిన అవసరముంది. లేకుంటే ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడి.. ప్రజల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది. దేశంలో ప్రస్తుతం జరుగుతున్న కొన్ని పరిణామాలు.. ఆనాటి జర్మనీలో నాజీల పాలనా లక్షణాలను గుర్తుకు తెస్తున్నాయని విమర్శకులు, మేధావులు, ఫ్రీలాన్స్ జర్నలిస్టు లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాజీ పాలనలో హిట్లర్ ఒక్కడినే దేశరక్షకుడిగా చిత్రీకరించారు. అప్పుడు జర్మనీలో జాతీయతను ఒక ఆయుధంగా మలిచి.. ప్రశ్నించే, విమర్శించే వారిని దేశద్రోహులుగా ముద్రవేసేవారు. ఇప్పుడు ఇండియాలోనూ భారత్ మాతాకీ జై వంటి నినాదాలను జాతీయతకు, తమ రాజకీయ ఎజెండాకు ఒక సాధనంగా మలుచుకుంటున్నారు. భారత్ లో విపక్ష పార్టీల నేతలు, వారి కుటుంబసభ్యులపై ఈడీ, సీబీఐ, ఐటీ వంటి ప్రభుత్వ సంస్థల ద్వారా వారిని బలహీనపర్చే కార్యక్రమం కొనసాగుతున్నది. ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించే నేతలు, మేధావులు, సామాజిక కార్యకర్తలపై దేశద్రోహం ముద్ర వేసి అనేక సంవత్సరాలుగా జైళ్లలో ఉంచుతున్నారు. మైనార్టీలైన ముస్లింలు, క్రైస్తవుల పట్ల వివక్ష పెరిగేలా కుట్రలు పన్ని అమలు చేస్తున్నారు. సీఏఏ, ఎన్ఆర్సీ వంటి చట్టాలు ఇందులో భాగమే అనే అభిప్రాయాలున్నాయి. గోరక్షకుల దాడులు, మతమార్పిడి ఆరోపణలతో దాడులు, మణిపూర్‌లో జాతి హింస వంటివి ఈ వివక్షను స్పష్టంగా సూచిస్తున్నాయి. ముఖ్యంగా ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాల్సిన ఎలక్షన్ కమిషన్ పై వస్తున్న తీవ్రమైన ఆరోపణలు ఇందుకు నిదర్శనం. అయితే ప్రజల్లో ఉన్న అనుమానాలను నివృత్తి చేసేలా ఈసీ సరైన జవాబు ఇవ్వకపోవడం ఈ అనుమానాలను మరింత బలోపేతం చేస్తున్నది. కొన్నేళ్లుగా వెలువడుతున్న తీర్పులను చూస్తే న్యాయవ్యవస్థపైనా ఒత్తిడి ఉన్నట్లు స్పష్టమవుతున్నది. అంతేకాకుండా గతంలో బీజేపీ ప్రతినిధిగా పని చేసిన ఒక నాయకురాలిని బాంబే హై కోర్టు జడ్జిగా ప్రతిపాదించడం కూడా ఇందులో భాగమేననే చర్చ జరుగుతున్నది. 'ఎలాంటి నేరం చేయకున్నా దేశంలోని అనేక మంది కవులు, రచయితలు, ప్రొఫెసర్లు, న్యాయవాదులు జైళ్లలో మగ్గుతున్నారు.. కానీ బహిరంగంగా మారణహోమానికి పిలుపునిచ్చేవారికి మాత్రం బెయిల్ దొరుకుతున్నది' అని అరుంధతి రాయ్ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. విమర్శనాత్మక ఆలోచనలను అణచివేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. విమర్శలు చేసినందుకు జేఎన్ యూ వంటి వర్సిటీల్లో విద్యార్థులు, ప్రొఫెసర్లు దాడులకు గురైన సందర్భాలు ఉన్నాయి. ఇదీ జర్మనీలో నాజీల విధానాన్ని గుర్తుకు తెస్తున్నాయన్నారు. జోసెఫ్ గోబెల్స్ నాయకత్వంలోని ప్రచార మంత్రిత్వ శాఖ జర్మనీలో మీడియాను పూర్తిగా నియంత్రించింది. ఇప్పుడు భారతదేశంలో మీడియా స్వేచ్ఛ క్రమంగా క్షీణిస్తున్నదని రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ వంటి సంస్థలు గుర్తించాయి, 2025 వరల్డ్ ఫ్రీడమ్ ఇండెక్స్ ప్రకారం 180 దేశాల్లో మీడియా స్వేచ్ఛలో ఇండియా 151వ స్థానంలో ఉన్నది. అంతేకాకుండా ప్రతిసంవత్సరం వివిధ కారణాలతో వందలాది మంది జర్నలిస్టులను అరెస్ట్ చేస్తున్నారు. జర్నలిస్టుల హత్యలు సైతం జరుగుతున్నాయి. నాజీల పాలనలో మీడియా అంతా ప్రభుత్వ అనుకూల వార్తలను మాత్రమే ప్రసారం చేసేది. భారత్ లోనూ ప్రస్తుతం మీడియా ప్రభుత్వ వ్యతిరేక వార్తలకు చోటివ్వకుండా ప్రభుత్వ భజననే చేస్తున్నది. భారతదేశ ప్రధాన ప్రతిపక్ష నేత లేవనెత్తిన సందేహాలను దేశవ్యాప్తంగా అనేక పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా కవర్ చేయకపోవడం, అప్రధాన వార్తగా ప్రచురించడం ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నది. ఇంటర్నెట్ షట్ డౌన్ లు, సోషల్ మీడియా కంటెంట్ ను బ్లాక్ చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు. ప్రస్తుతం దేశపాలకులు అనుసరిస్తున్న విధానాలు ప్రజల్లో ఒకరకమైన అనుమానం, భయాన్ని సృష్టిస్తున్నాయి. చరిత్ర చెప్పిన పాఠాల నుంచి ప్రజలు ఇప్పటికైనా నేర్చుకోవాలి. అందరూ ఏకమవ్వాలి. భారతదేశం ఫాసిజం వైపు జారకుండా కాపాడుకోవాలి. ప్రజాస్వామ్య పరిరక్షణకు ముందుకు కదలాలి.



# కలెక్టరేట్లో సర్దార్ గౌతు లచ్చన్న 116 వ జన్మదిన వేడుకలు

**చిత్రపటానికి పూలమాల అలంకరించి నివాళులర్పించిన పరిపాలనాధికారి కడలి కాశీ విశ్వేశ్వరరావు**

**అమలాపురం, జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్ ఆగస్టు 16:** ఉత్తరకోస్తా నందు ఉదయిం చిన ప్రజా సూర్యుడు, స్వా తంత్ర్య సమర యోధుడు సర్దార్ గౌతు లచ్చన్న ని కలెక్టరేట్ పరిపాలన అధికారి కడలి కాశీ విశ్వేశ్వ రరావు అన్నారు. శనివారం స్థానిక కలెక్టరేట్ నందు సర్దార్ గౌతు లచ్చన్న 116 వ జన్మదిన వేడుకలను అధి కారికంగా జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా పరి పాలనా ధికారి మాట్లాడుతూ తెలుగు స్వాతంత్ర్య సమర యోధులు, బడుగు బలహీన వర్గాల పెన్నిధి, రైతు బాంధవుడు, కార్మిక శ్రేయోభిలాషి అయినా, స్వర్గీయ సర్దార్ గౌతు లచ్చన్న చిత్రప టానికి పూలమాలలు అలం కరించి పుష్పగుచ్చాలతో ఘనంగా నివాళులర్పించారు. బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి, స్వాతంత్ర్య సమర యోధులు గౌతు లచ్చన్న జయంతి వేడుకలు ప్రభుత్వ లాంఛనాలతో నేడు జరుగు చున్న సందర్భ%శీ%గా శు భాకాం క్షలు తెలియజేస్తూ. ఈ మహో న్నత అవకాశాన్ని ఇచ్చిన ప్రభుత్వానికి కృత్ఞతలు తెలియజేశారు. స్వాతంత్ర్య సమరయోధుడు గౌతు లచ్చన్న వారి జయంతి సందర్భంగా వారి సేవలను స్మరించుకుంటూ వారికి ఘనంగా నివాళులు అర్పిం చారు. ఆయన శ్రీకాకుళం ప్రజలకు తరతరాలుగా స్ఫూర్తిగా నిలిచారన్నారు. ప్రజాసేవ పట్ల ఉన్న వారికి ఉన్న నిబద్ధత ప్రతి ఒక్కరికి సర్వదా మార్గదర్శకంగా నిలుస్తోంద న్నారు. ఆయన ధైర్యం సేవ యొక్క వార సత్వం ఇప్పటికీ మనకు మార్గనిర్దేశం చేస్తుం దన్నా రు. స్వాతంత్ర్య సమరయోధుడుగా పోరా టాలకు మారు పేరుగా గౌతు లచ్చన్న, బ్రిటిష్ రాజ్ పై తిరగబడ్డ సర్దార్ లచ్చన్న గా ప్రజల గుండెల్లో నిలిచార న్నారు. సర్దార్ వల్ల భాయ్ పటేల్ తర్వాత సర్దార్' అనే బిరుదు పొందిన రెండవ వ్యక్తిగా ప్రసిద్ధి చెందారన్నారు. ఈ బిరుదును ఆయన సాహసం, కార్యదక్షతకు మెచ్చి ప్రజలు ఇచ్చారన్నారు. స్వాతంత్ర్య సమరయోధునిగా గాంధీజీ పిలుపుతో తన 21 వఏటనే స్వాతంత్ర్య ఉద్యమం లో చేరారన్నారు. సహాయ నిరాకరణ ఉద్యమం, క్విట్ ఇండియా ఉద్య మాల్లో చురుగ్గా పాల్గొని పలుమార్లు జైలు జీవితం గడిపారన్నారు. బ్రిటిష్ ప్రభుత్వం ఆయనపై కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు జారీ చేయడంతో అజ్ఞాతవాసంలో ఉండి కూడా కార్యకలాపాలు సాగించారన్నారు. హైకో ర్టులో కొట్టు వేయబడిన ఓ బి సి కోట పునరుద్ధరణకు పాటుపడ్డార న్నారు. బీసీ వెల్ఫేర్ అధికారి పి రమేష్ ప్రసంగిస్తూ దాదాపు 35 సంవత్సరాల పాటు చట్ట సభలకు ఎన్నికయ్యారన్నా రు. టంగుటూరి ప్రకాశం పంతులు, బెజవాడ గోపాలరెడ్డి మంత్రివర్గాల్లో మంత్రిగా సేవలందించార న్నారు. జమీందారీ, ఇనాందారీ వ్యవస్థలకు వ్యతిరే కంగా అనేక రైతు ఉద్య మాలను నడిపార న్నారు. వెనుకబడిన తరగ తులు, అణగారిన వర్గాల అభ్యు న్నతి కోసం నిరంతరం కృషి చేశారని దళితులకు దేవా లయ ప్రవేశం కల్పించడం, వారి విద్యాభివృద్ధికి పాటు పడటం వంటి సామాజిక సంస్కరణలను తీసుకుని రావడంతో పాటుగా, గౌతు లచ్చన్న కేవలం ఒక వ్యక్తి కాదనీ, ఒక ఉద్యమం, ఒక విప్లవానికి ప్రతీకగా పరిగ ణించబడ్డారన్నారు. నిస్వార్థమైన నాయకత్వం, నిజాయితీ, నిబద్ధత ఆయన సొంతమ న్నారు. సామాజిక సమస్యలపై ఆయన పోరాడిన విధానం, ప్రజా సమస్యలను చట్ట సభల్లో గట్టిగా వినిపించిన తీరు గురించి, ఆయన జీవిత%శీ% యువతరానికి ఆదర్శంగా స్ఫూర్తిదాయకంగా నిలు స్తుందన్నారు. ఈ కార్యక్ర మంలో బీసీ వెల్ఫేర్ వసతి గృహ సంక్షేమ అధికారులు కల్పవల్లి అనురాధ, గౌరీ కాత్యాయని సిహెచ్ సాయిరాం, సిహెచ్ రాధాకృష్ణ రాజేష్ తదితరులు పాల్గొన్నారు




# నేతన్నల సమస్యలపై మంత్రి సుభాష్ అధికారులతో సమీక్ష సమావేశం

**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :-** చేనేత రంగానికి పూర్వ వైభవం తీసుకొచ్చి, వారి బతుకుల్లో నూతన వెలుగులు తీసుకొస్తామని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ వెల్లడించారు. శనివారం కె గంగవరం మండలం అద్దంపల్లి గ్రామంలో చేనేత జౌళి శాఖ అధికారులు, వివిధ బ్యాంకుల అధికారులతోనూ చేనేత సంఘాల కార్మికులతోను మంత్రి సుభాష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. మొదట చేనేత కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను సావధానంగా విన్నారు. అనంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యం చేసిన చేనేత రంగానికి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు జవసత్వాలు తీసుకొచ్చేందుకు మగ్గానికి 200, మరమగ్గానికి 500 యూనిట్లు విద్యుత్ రాయితీని ప్రకటించడంతో నేతనాలకు మేలు జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా పలువురు చేనేత సంఘాల నాయకులు పలు సమస్యలు మంత్రి సుభాష్ దృష్టికి తీసుకువచ్చారు. త్రిఫ్ట రుణాలు మంజూరు చేస్తూ ఆప్కో ద్వారా విక్రయాలు మరలా పునరు ద్ధరించేలా చర్యలు చేపట్టడంతో పాటు, డ్రాయల్ లిమిట్ 75 నుంచి 90 శాతానికి పెంచాలని, ఆప్కోలో పెండింగ్లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని కోరారు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ మేరకు నేతన్న నేస్తం కింద రూ. 25 వేలు ఆర్థిక సహాయాన్ని వెంటనే ఇచ్చేలా కృషి చేయాలన్నారు. వెంటనే మంత్రి సుభాష్ స్పందిస్తూ చేనేత కార్మికులు కూటమి ప్రభుత్వానికి వెన్నెముకగా నిలిచారని వారి సంక్షేమానికి అన్ని విధాలుగా ముఖ్య మంత్రి ప్రత్యేక చొరవతో కృషి చేయడం జరుగుతుందన్నారు. అలాగే 50 ఏళ్ల వయసు పైబడిన నేతన్నలకు రూ. 4 వేల పింఛన్ ఇస్తున్నామన్నారు. నూలు కొనుగోలుపై సబ్సిడీ, క్లస్టర్ టెక్స్టైల్ పార్క్ అభివృద్ధి, చేనేత శాలల నిర్మాణాలకు ప్రభుత్వం ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగుతుందన్నారు. చేనేత కార్మికుల నైపుణ్యం వెలికి తీసే ఉద్దేశంతో నూతన డిజైన్లు దరఖాస్తులు ప్రభుత్వం ఆహ్వానిస్తుందన్నారు. ఒక జిల్లా ఒకే ఉత్పత్తి పథకానికి సంబంధించి కేంద్రం నుండి 26 అవార్డులు ప్రకటించగా మన రాష్ట్రానికి 9 అవార్డులు దక్కాయని వాటిలో 4 అవార్డులు చేనేత రంగానికి సంబంధించి రావడం గర్వకారణమన్నారు. ఎం ఎస్ఎంఈ పార్కులలో నేతన్నలకు ప్రత్యేక యూనిట్లు కేటా యించడం జరిగిందన్నారు. ఒకవైపు నేతన్నలకు సంక్షేమ పథకాలు అందిస్తూనే చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ నదుపాయం కల్పించి వారి ఆర్థిక ఉన్నతికి వెన్నుదన్నుగా నిలుస్తోందన్నారు. వ్యవసాయం తరవాత అత్యధిక మంది చేనేత రంగంపై అధారపడి జీవిస్తున్నారన్నారు. దేశ సామాజిక, ఆర్థిక నుస్థిరాభివృద్ధికి చేనేత పరిశ్రమ ఊతం ఇచ్చిందని, వారి కష్టసుఖాల్లో కూటం ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. స్వతంత్ర భారతంలో చేనేత హస్త కళలకు ప్రాధాన్యత చాలా ఎక్కువన్నారు. నేతన్న కళ్లల్లో సంతోషం వర్షించాలంటే అయా కుటుంబాలు ఆర్థికంగా బలపడాలన్నారు. నాటి చేనేత పరిశ్రమ తక్కువ పెట్టుబడి, స్వల్ప శక్తి వినియోగం, కాలంతో పాటు వస్తున్న మార్పులకు అనుగుణంగా తమ డిజైన్లను మార్చడం లాంటివి సానుకూల అంశాలుగా చేసుకొని మార్కెట్లో డిమాండ్ ఉన్న చేనేత వస్త్రాల తయారీపై దృష్టి పెట్టి జీవనోపాదులను మెరుగు పరుచుకోవాలని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందించే సహాయ సహకారాలను సకాలంలో ఇస్తూ అన్ని విధాలుగా అండగా భరోసాగా నిలు స్తామన్నారు. ఈ కార్యక్ర మంలో డిసిసిబి బ్యాంక్ సీఈవో ప్రవీణ్ కుమార్, చేనేత జౌళి శాఖ జిల్లా అధికారి పెద్దిరాజు, అభివృద్ధి అధికారి కె. గంగరాజు, సహాయ అభివృద్ధి అధికారి ఏ వెంకటేశ్వరరావు, డిసిసిబి బ్యాంక్ ద్రాక్షారామ బ్రాంచ్ మేనేజర్ మాణిక్యాంబ దేవి, నోడల్ అధికారులు, అద్దంపల్లి, శివల, హసనాబాద్, ఆదివారపు పేట సొసైటీలకు చెందిన చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో విలీనం చేయాలి

**అఖిల పక్ష జాయింట్ యాక్షన్ కమిటీ తీర్మానం**

**రామచంద్రపురం నియోజకవర్గం విశ్వం వాయిస్ న్యూస్ :-** రామచంద్రపురం నియోజకవర్గ అఖిల పక్ష జాయింట్ యాక్షన్ కమిటీ (జె.ఏ.సీ) సమావేశం రామచంద్రపురంలో కామ్రేడ్ చెలికాని రామారావు స్మారక భవనంలో జరిగింది. ఈ సమావేశంలో రామచంద్రపురం నియోజక వర్గాన్ని కాకినాడ జిల్లాలో విలీనం చేయాలని ఏకగ్రీవంగా ఒక ముఖ్య తీర్మానం ఆమోదించారు. ఈ సమావేశానికి ప్రముఖ న్యాయవాది మాగాపు అమ్మిరాజు అధ్యక్షత వహించారు. రామచంద్రపురం టీడీపీ సీనియర్ నాయకులు గరికిపాటి సూర్య నారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉండవిల్లి గోపాల్ రావు, వైఎస్ఆర్ పార్టీ పట్టణ అధ్యక్షులు గాధంశెట్టి శ్రీధర్, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు గొల్లపల్లి కృష్ణ, సీనియర్ న్యాయవాదులు గాలింకి చిట్టిబాబు, దొమ్మల పాటి సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఖాన్, విక్టర్ నంద, వైఎస్ఆర్ షర్మిల పార్టీ అధ్యక్షులు కోట శ్రీనివాస్ రామచంద్రపురం నియోజకవర్గాన్ని కాకినాడ జిల్లాలో విలీనం ప్రజల సౌలభ్యం, పరిపాలనా సదుపాయాలు, అభివృద్ధి దృష్ట్యా ఈ విలీనం అత్యవసరం అని జె.ఏ.సీ పేర్కొంది. రాబోయే రోజుల్లో ఈ డిమాండ్ నెరవేర్చే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని జె.ఏ.సీ నాయకులు సమావేశంలో స్పష్టం చేశారు.

జె.ఏ.సీ నాయకులు మరింతగా పేర్కొంటూ సోమవారము నుండి సంబంధిత అధికారులకు, ప్రజా ప్రతినిధులకు వినతిపత్రాలు సమర్పిస్తామని తెలిపారు. ప్రజల ఆకాంక్ష నెరవేర్చే వరకు నిరంతర పోరాటం కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. రామచంద్రపురం ప్రజల సమిష్టి కృషితో ఈ ఉద్యమాన్ని విజయవంతం చేసి, కాకినాడ జిల్లాలో విలీనం సాధించడమే జె.ఏ.సీ లక్ష్యం అని సమావేశంలో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూ, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏ.రీశ్వంత్ రాయ్, టిడిపి నాయకులు బాబూరావు, సీపీఐ నాయకులు పి.రాము, సీపీఐ (ఎం.ఎల్ ) న్యూడెమోక్రసీ పార్టీ నాయకులు వి.భీమా శంకరం, టిడిపి పార్టీ నాయకులు బలరాం, టీడీపీ నాయకులు నాయుడు మాస్టర్, లాయర్స్ కమల కుమారి, హరినాద్ రాష్ట్ర వి.ఆర్.ఓ సంఘాల అధ్యక్షులు బాపూజీ, వామపక్ష పార్టీ నాయకులు అంబటి కృష్ణ, శారద, తోట సూరిబాబు, నవీన్, నాగరాజు, రాజారెడ్డి విలేకర్లు వెంకట రమణ, ప్రసాద్, జనసేన నాయకులు నల్లా బ్రదర్స్, టీడీపీ నాయకులు శిరిగినీడి దుర్గా ప్రసాద్, దాసు తదితరులు పాల్గొని ప్రసంగించారు.




## రాయవరం విజ్ఞాన్ లో కృష్ణాష్టమి కార్యక్రమాలు

**కృష్ణుడు గోపిక లో వేషధారణలో ఆకట్టుకున్న చిన్నారులు**

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంఈఓ, విజ్ఞాన సంస్థల చైర్మన్, డైరెక్టర్**



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్:** మండల కేంద్రమైన రాయవరంలో గల శ్రీ విజ్ఞాన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను శుక్రవారం పాఠశాల ప్రిన్సిపల్ ఎన్.త్రివేణి ఆధ్వర్యంలో ముందస్తుగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి వై సూర్యనారాయణ, ఆదికవి నన్నయ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్, విజ్ఞాన్ విద్యాసంస్థల అకడమిక్ అడ్వైజర్ డాక్టర్ అమ్మిరెడ్డి, విజ్ఞాన్ విద్యాసంస్థల డైరెక్టర్ శేష వేణి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు. అనంతరం చిన్నారులచేత ఉట్టికొట్టే కార్యక్రమాన్ని నిర్వహించి చిన్నారులతో ఉట్టి కొట్టిస్తూ ఉత్సాహపరిచారు. అనంతరం శ్రీకృష్ణుడి గొప్పతనం, లీలలు, చిలిపి పనులు గూర్చి విద్యార్థులకు వివరించి పలు పోటీలలో ప్రతిభ కనబరిచిన చిన్నారులకు బహుమతులు అందించి ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ పాఠశాల టీచర్లు, సహాయకులు పాల్గొన్నారు.

## విద్యానిధిలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు




**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** శ్రీ కృష్ణాష్టమి వేడుకలు అమలాపురం విద్యానిధి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. విద్యానిధి విద్యాసంస్థల చైర్మన్ ఆకుల బాపన్న నాయుడు.. ఈ వేడుకల్లో పాల్గొని, చిన్నారుల కృష్ణుడు గోపికల వేషధారణలు చూసి ఆనందించారు. విద్యార్థిని విద్యార్థులు పలు సాంస్కృతిక ప్రదర్శనలు ప్రదర్శించి అలరించినారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్యామల మహాలక్ష్మి, ప్రిన్సిపాల్ టి. నాగమాధవి, అంటోనితో పాటు ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వెంకన్న గుడిలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని అమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మాజీ చైర్ పర్సన్ దూడల విరీతాదేవిఫణి ల ఆర్థికసహాయంతో, పిరమిడ్ స్ప్రిచువల్ సొసైటీ సభ్యులచే ఏర్పాటు చేసిన శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయంలో స్టేజ్ ప్రాంతం విద్యుత్ దీపాలంకరణలతో ప్రత్యేక డెకరేషన్లతో ముస్తాబుచేశారు తల్లిదండ్రులు తమ చిన్నారులకు రాధా, కృష్ణుల వేషాలు వేయించి తీసుకుని వచ్చారు. చిన్నారులకు రాధా, కృష్ణుల వేషాధారణ పోటీలు నిర్వహించారు. చిన్నారులచే నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం ఉట్టిని కొట్టారు. ఈ కార్యక్రమంలో దూడల విరీతాదేవి, దూడలఫణి, కొవ్వూరి గాయత్రీ, యెందూరి సీత, పప్పోప్పుల ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించిన కలెక్టర్



**అమలాపురం, జిల్లా ప్రతినిధి విశ్వం వాయిస్ న్యూస్ ఆగస్టు 16:** ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వ హణ స్పందన సంస్థ వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో రానున్న రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వెల్లడించారు శనివారం జిల్లా కలెక్టర్ జిల్లాస్థాయి అధికారుల తో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అప్ర మత్తంగా ఉండాలని సూచించారు. కోనసీమ జిల్లాలోని డ్రైన్లు కాలువల గట్లు పూడికలు తొలగిం చాలని సముద్రంలోనికి చేపల వేటకు వెళ్లిన మత్స్యకారుల వివరాలు తెలుసుకోవాలని వెనుకకు రప్పించాలని, అదేవిధంగా రానున్న రెండు రోజులు మత్స్యకారులు ఎవరు సముద్రంపై వేటకు వెళ్ళ రాదని సూచించారు. కోనసీమ జిల్లాలోని ప్రజలు అత్యవసర పరిస్థితులు ఉంటే మాత్రమే బయటకు రావాలని అదేవిధంగా ఎటువంటి ప్రయాణాలు చేయరాదనీ ప్రజానీకానికి తెలియజే యాలన్నారు. కోనసీమ జిల్లా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నందు 08856 293104 ఫోను సౌకర్యం ఏర్పాటు చేయడం జరిగిందనీ అత్యవసర పరిస్థితులలో ఈ నెంబర్లో సంప్రదించి సహాయం కోరవ చ్చునన్నారు డివిజన్లో స్థాయిలలో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లా విద్యాశాఖ అధికారులు జిల్లాలోని అన్ని పాఠశా లలో భవన స్థితిగతులను పరిశీలించి శిధిలావస్థలో ఉన్న ఎడల అవసరమైతే మరియొక పాఠశాలకు విద్యార్థినీ విద్యార్థులను తరలించాలని ఆదేశించారు అందరూ డివిజనల్ అధికారులు తమ పరిధిలోని రెవిన్యూ పోలీస్ ఎలక్ట్రికల్ అధికారులతో సమావేశం నిర్వహించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగ కుండా తగు చర్యలు తీసు కోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

## స్మార్ట్ మీటర్ల బిగింపు పై ప్రజలు వ్యతిరేకత వ్యక్తం చేయండి...

**ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ రావు..**



విద్యుత్ వినియోగదారులు తీవ్రంగా నష్టపోయే స్మార్ట్ మీటర్ల బిగింపు పై ప్రజలు తిరుగుబాటు చేయాలని. వారికి వైసిపి పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్సీ కుడిపూడి సూర్య నారాయణరావు అన్నారు.. శనివారం ఆయన అమలాపురం శెట్టిబలిజ గ్రంథాల యంలో మీడియాతో మాట్లాడుతూ వినియోగదారుడు అనుమతి లేకుండా మీటర్లు బిగించుకోకూడదని కంపెనీలు ప్రభుత్వానికి ఇచ్చిన నిబంధనలో ఉందని. కానీ అది పాటించకుండా విద్యుత్ శాఖ అధికారులు బలవంతంగా అదాని స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారని అన్నారు. తక్కువ వాడే విద్యుత్ వినియోగదారుడు కి ఇకపై వేలల్లో బిల్లు వచ్చే ప్రమాదం ఉందని అన్నారు. స్మార్ట్ మీటర్ల బిగింపు పై ప్రజలు చేసే వ్యతిరేకతకు వైసీపీ పార్టీ అండగా నిలుస్తుందని అన్నారు. గతంలో విద్యుత్ ఛార్జీలు పెంచి కొన్ని పార్టీలు పతనానికి గురి అయ్యాయని.. నేడు అదే పరిస్థితి కూటమి ప్రభుత్వం ఎదురుకోవాల్సి వస్తుందని ఎమ్మెల్సీ అన్నారు.. ఈ సమావేశంలో వైసిపి పార్టీ కోనసీమ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు మట్టపర్తి నాగేంద్ర. న్యాయవాది వైసిపి నాయకులు కుడుపూడి త్రినాధరావు. నాయకులు ముంగర ప్రసాద్ దండుమేను రూపేష్ కుడుపూడి వెంకటేష్. సామాజిక సేవాకర్త గాబ్రియల్. తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణాష్టమి వేడుకలు రావులపాలెం



**విశ్వం వాయిస్ న్యూస్ రావులపాలెం**
స్థానిక రావులపాలెం గ్రామంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కృష్ణాష్టమి అనేది శ్రీకృష్ణుడి జన్మదినాన్ని జరుపుకునే ఒక ముఖ్యమైన హిందూ పండుగ. ఇది భారతదేశం అంతటా, ముఖ్యంగా ఉత్తర భారతదేశంలో చాలా వైభవంగా జరుపుకుంటారు. శ్రీకృష్ణుడు విష్ణుమూర్తి ఎనిమిదవ అవతారం. ద్వాపరయుగంలో కంసుని అరాచకాల నుంచి ప్రజలను రక్షించడానికి కృష్ణుడు జన్మించాడు. ఈ పండుగ చెడుపై మంచి సాధించిన విజయాన్ని సూచిస్తుంది. కృష్ణుడు అధర్మాన్ని నాశనం చేసి ధర్మాన్ని నిలబెట్టాడని నమ్ముతారు. కృష్ణుడు ప్రేమ, జ్ఞానం, భక్తికి ప్రతీక. ఈ పండుగ ఆయన బోధనలను, ప్రేమను గుర్తుచేస్తుంది. భక్తులు పండుగ రోజు ఉపవాసం ఉంటారు. కృష్ణుడు అర్ధరాత్రి జన్మించాడు కాబట్టి, అర్ధరాత్రి పూజ తర్వాతే భక్తులు ఉపవాసాన్ని విరమిస్తారు.ల ఇళ్లలో మరియు ఆలయాలలో శ్రీకృష్ణుడి విగ్రహాలను అలంకరించి పూజలు చేస్తారు. కృష్ణుడికి ఇష్టమైనవిగా భావించే వెన్న, పెరుగు, పాలు, మరియు ఇతర పలహారాలను నైవేద్యంగా సమర్పిస్తారు. చాలా చోట్ల కృష్ణుడి బాల్య లీలలను, ప్రదర్శిస్తారు. భజనలు, కీర్తనలు ఆలపిస్తారు. కృష్ణాష్టమి ఘట్టంగా ఉట్లు కొట్టడం కొన్ని ప్రాంతాలలో, ఎత్తులో కట్టిన ఉట్లను మానవ పిరమిడ్ వేసి కొడతారు. కొన్ని కొన్నిచోట్ల యువకులు చాలా అట్టహాసంగా చాలా ఉత్సాహంగా ఈ కార్యక్రమాలను నిర్వహిస్తారు. ఇది కృష్ణుడు చిన్నతనంలో వెన్న దొంగిలించిన లీలను సూచిస్తుంది.

## గొల్లపాలెంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

ఉట్టి కొట్టి సందడి చేసిన మంత్రి సుభాష్



**విశ్వం వాయిస్ న్యూస్ కాజులూరు** కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామంలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఈ వేడుకల్లోపాల్గొన్నారు. యువకులతో కలిసి సరదాగా ఉట్టికొట్టి అందరినీ అలరించారు. చిన్నారులు, యువకులు, కూటమి పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఉట్టుకొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ప్రజలందరికీ ఎంతో ఇష్టమైన కృష్ణాష్టమి పండుగ ఘనంగా నిర్వహించడం ఆనందకరమన్నారు. అప్పట్లో శ్రీకృష్ణుని అల్లరి తట్టుకోలేక వెన్న,పెరుగు ఉట్టిలో పెట్టి చేతికి అందకుండా పైన దాచుకునేవారని, అయినా సరే తన స్నేహితులతో వెళ్ళి వెన్న, పెరుగు దొంగిలించి తినేవాడని, అందుకే ఉట్టి బాగా ప్రాశస్త్యం పొందిందని మంత్రి అన్నారు. ప్రజలంతా ఆనందంగా, సుఖ సంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానన్నారు. పిల్లల ధరించిన శాస్త్రీయ దుస్తులు, శ్రీకృష్ణ,గోపికల వేషధారణలు కనుల విందుగా ఉన్నాయని అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు చావ్వాకుల నారాయణమూర్తి, క్లస్టర్ ఇంన్చార్జ్ లు పలివెల రాజు, వనుం వీరబ్రహ్మం, నీటిసంఘం అధ్యక్షులు తాడి రామారెడ్డి, మండల టీడీపీ మాజీ అధ్యక్షులు పేపకాయల బాబ్జి, సొసైటీ చైర్మన్ అంగర కృష్ణ, వల్లు అర్జునరావు, గ్రామకమిటి అధ్యక్షులు నక్కా శ్రీను, జనసేన నాయకులు దేగల సతీష్ తదితరులు పాల్గొన్నారు

## మహిళలకు ఉచిత బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వం ప్రజలకు మేలు చేసే ప్రభుత్వం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తరుణంలో జగ్గంపేట శాసనసభ్యులు టిటిడి బోర్డు మెంబర్ జ్యోతులను గోకవరం డిపోలో ఉచిత బస్సును ప్రారంభించడం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు మహిళలు పాలాభిషేకం చేశారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఉచిత బస్సు కు జెండా ఊపి, మహిళలతో ప్రయాణం చేశారు . ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ ఐదు రకాల బస్సులలో ఉచిత బస్సు ప్రయాణం సాగించే అవకాశం ప్రభుత్వం కల్పించిందని పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు సిటీ ఆర్డినరీ, ఎక్స్ ప్రెస్ ,మెట్రో ఎక్స్ప్రెస్ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం చేయవచ్చు అన్నారు. ఈ పథకం ద్వారా 2.6 2 కోట్ల స్త్రీలకు లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ పథకానికి సంవత్సరానికి 1942 కోట్ల రూపాయలు ప్రభుత్వం భరిస్తుందన్నారు.ఆధార్ కార్డ్ ,రేషన్ కార్డ్ , ఓటర్ కార్డ్ ఏదైనా చూపిస్తే మహిళలకు ఉచిత ప్రయాణం చేయవచ్చు అన్నారు. ఉచిత ఉచిత బస్సు ప్రయాణం ట్రాన్స్ జెండర్లకు కూడా వర్తిస్తుందని వారు కూడా ఉచితంగా ప్రయాణం చేయవచ్చునన్నారు.రాష్ట్రవ్యాప్తంగా8458 బస్సుల ను ప్రభుత్వం కేటాయించిందన్నారు.ఆధార్ కార్డు చూపించగానే కండక్టర్ నుండి జీరో అమౌంట్ తో టికెట్ ఇవ్వడం జరుగుతుందన్నారు.డ్రైవర్ల కొరత అధిగమించడానికి నూతనంగా అదనపు సిబ్బందిని ఏర్పాటు చేస్తామన్నారు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఏపీలోని ఆడబిడ్డలకు ఉచితంగా బస్సు ప్రయాణం అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.మహిళామ తల్లులకు ఉపాధి కొరకు ఉద్యోగాలు చేసుకునే వారికి ఈ పథకం ఎంతోఉపయోగపడుతుందన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చిన మొదటి నెల నుండి సూపర్ సిక్స్ పథకాలకు స్వీకరించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి నియోజవర్గ స్థాయి మండల స్థాయి కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కూకట్ పల్లి నాలాను పరిశీలించిన ఎమ్మెల్యే మాధవరం

**హైదరాబాద్ :** కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు నేడు ఐడిఎల్ లేక్ వే వద్ద ఉన్న నాలాను పరిశీలించారు. గత ప్రభుత్వ హాయంలో కేటీఆర్ ఔఊఆః కింద 100 కోట్ల నిధులు కేటాయించగా సున్నం చెరువు నుండి మైసమ్మ చెరువు వరకు, కామునీ చెరువు నుండి ముళ్లకత్వ చెరువు వరకు, రంగదాముని చెరువు వరకు నాలా వాల్ నిర్మాణం కొరకు నిధులు కేటాయించిన పనులు ప్రారంభించకుండా అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక కార్పొరేటర్లు ఇరిగేషన్, మున్సిపల్ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన

# వాడవాడలా అత్యంత వైభవం శ్రీకృష్ణ జన్మదినం

ఆలయాల్లో విశేష అలంకరణలు, ఉట్లోత్సవాలు

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** శ్రీకృష్ణ జన్మాష్టమి, కృష్ణాష్టమి, జన్మాష్టమి, గోకులాష్టమి అని హిందువులు పలు పేర్లతో సంభోదించుకునే శ్రీకృష్ణుడు పుట్టిన రోజు వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఇది విష్ణువు ఎనిమిదవ అవతారమైన కృష్ణుడి జననాన్ని జరుపుకునే వార్షిక హిందూ పండుగ. గీత గోవిందం వంటి కొన్ని హిందూ గ్రంథాల్లో, కృష్ణుడిని సర్వోన్నత దేవుడిగా, అన్ని అవతారాలకు మూలంగా గుర్తించిన కృష్ణుడి జననాన్ని శ్రావణ మాసంలో (అమంత సంప్రదాయం ప్రకారం) చీకటి పక్షంలోని ఎనిమిదవ రోజు (అష్టమి)నా నేటి శనివారం ఈ వేడుకలను కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఘనంగా ఆచరించారు. శంఖవరం మండలంలోని వివిధ గ్రామాల్లోని కృష్ణాలయాల్లో శనివారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అన్నవరం రత్నగిరి శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి దేవస్థానంలో కొండపైన వేద పురోహిత పండితులు వేద మంత్రోచ్చారణలతో శాస్త్రోక్తంగా శ్రీకృష్ణ జన్మాష్టమి పూజలను ఘనంగా నిర్వహించారు. కత్తిపూడిలో వేంచేసి ఉన్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ఆవరణలోని శ్రీ వేణుమాధవ స్వామి ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సుందరంగా అలంకరించిన వేదికపై స్వామి ఉత్సవ విగ్రహాన్ని ఉంచి వివిధ రకాల పుష్పాలతో స్వామివారికి పూజలు నిర్వహించారు. పూజల్లో భాగంగా ఆలయ చైర్మన్ కేళంగి నూకరాజు, అమ్మాజీ దంపతుల ఆధ్వర్యంలో పురోహితులు వేమకోటి త్రినాథ్ శర్మ సత్యనారాయణ శర్మలు వేదమంత్రోచ్ఛారణల మధ్య కేళంగి కృష్ణమూర్తి, సుబ్బలక్ష్మి, కేళంగి పేర్రాజు, నాగజ్యోతి, కేళంగి హరినాథ్, రఘువాణి దంపతుల చేతుల మీదుగా విగ్నేశ్వర పూజ, శుద్ధి పుణ్యాహవాచనం, మండపారాధన,



నవగ్రహారాధన, శ్రీ సూక్తం, పురుష సూక్తం, రుద్ర నమకం చమకం, అష్టోత్తర శతనామంతో పాటు స్వామి వారికి పంచామృత అభిషేకం గావించారు. అనంతరం మంత్రపుష్ప నీరాజనం నిర్వహించారు. ఆలయాన్ని వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. స్వామిని నూతన పట్టు వస్త్రాలు, వివిధ జాతుల పుష్పమాలలతో అలంకరించారు. స్వామి వారు దేదీప్యమానంగా దర్శనమిచ్చురు. అనంతరం పలువురు చిన్నారులు శ్రీకృష్ణుని వేషధారణలో వచ్చి స్వామి వారిని దర్శించు కున్నారు. గ్రామంలోని నాలు కృష్ణాలయాల్లోనూ శ్రీకృష్ణ పరమాత్మ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉట్లోత్సవాల కార్యక్రమాల్లో యువతీ, యువకులు, పెద్దలు పోటీ పడి మరీ పాల్గొన్నారు. మండల కేంద్రం శంఖవరం యాదవ కాలనీలోని శ్రీ కృష్ణాలయంలో కూడా ఈ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయాల ప్రాంగణాలు, దారి పొడవునా విద్యుత్తు దీపాల అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గ్రామాల్లో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# మన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు సమరయోధుల త్యాగ ఫలం





ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

వ్యవసాయ యాంత్రీకరణకు డ్రోన్ పంపిణీ

ఉచిత బస్సు స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**శంఖవరం, విశ్వం వాయిస్ :** నేడు మన యావత్ దేశ 140 కోట్ల భారత పౌరులు అనుభవిస్తున్న ఈ స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగ ఫలమని కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పేర్కొన్నారు. ఏలేశ్వరం మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ గొల్లపల్లి నరసింహమూర్తి(బుజ్జి) ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన 79 వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో ఎమ్మెల్యే సత్యప్రభ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భారత రత్న, పూజ్య బాబా సాహెబ్, భీమారావ్ రాంజీ అంబేద్కర్, జాతిపిత, మహాత్మా మోహన్ దాస్ కరమ్ చంద్ గాంధీ చిత్రపటాలకు పూల మాలలను వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి దివ్య స్మృతికి అంజలి ఘటించారు. వారి దేశ సేవలను స్మరించు కున్నారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జాతీయ జెండాకు వందనాన్ని సమర్పించారు. అనంతరం సభికులను ఉద్దేశించి ఎమ్మెల్యే ప్రసంగించారు. పరదేశీయుల పాలన నుంచి మన దేశ విముక్తి, స్వేచ్ఛా, స్వాతంత్రాల కోసం ప్రాణత్యాగం చేసి అమరులైన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను మరువ లేమన్నారు. ఈ రోజు మనం అనుభవిస్తున్న ఈ ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ , స్వాతంత్ర్యాలు ఎందరో మహనీయుల పోరాటాలు, త్యాగాలు ఫలితం అన్నారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ, ఈ దేశ పౌరుల భవిష్యత్తు నిర్మాణానికి పునాదులు వేసుకుంటూ, వికసిత్ భారత్ వైపు సమాజం అడుగులు వెయ్యాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే అందరికీ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి తీపి తినుబండారాలను పంపిణీ చేశారు.

ఇదే కార్యక్రమంలో మండలంలోని పేరవరం గ్రామానికి చెందిన నిమ్మకాయల అప్పన బాబు, సూరిబాబులతో ఐదుగురు సభ్యుల రైతు సంఘానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయశాఖ రాయితీ ధరకు సరఫరా చేసిన డ్రోనును ఎమ్మెల్యే అందజేసారు. రైతులకు మేలు చేయాలనే లక్ష్యంతో ఎన్డీఏ ప్రభుత్వం పని చేస్తున్నదని ఎమ్మెల్యే అన్నారు. అందులో భాగంగానే వ్యవసాయ పంటలకు మందులను పిచికారీ చేయడానికి ఉపయోగించే రూ. 10,000,00 విలువ చేసే డ్రోనును కేవలం రూ. 2,000,00 లకే అందించింది అన్నారు. ఒక్కో డ్రోన్ పై రూ. 8,000,00 లను రాయితీని రైతుల తరపున ప్రభుత్వమే భరిస్తోంది అన్నారు. వ్యవసాయాన్ని యాంత్రీకరించాలి తద్వారా రైతులు ఉత్తమ ఫలితాలు సాధించాలనే లక్ష్యంతో ఎన్డీఏ ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే అన్నారు. 2024 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి పార్టీలు ప్రకటించిన మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాల హామీల అమలులో భాగంగా రాష్ట్రంలో అంతర్గతంగా వివిధ జిల్లాలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ రోడ్డు రవాణా సంస్థ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించే స్త్రీ శక్తి పథకాన్ని ఎమ్మెల్యే సత్యప్రభ ప్రారంభించారు. ఏలేశ్వరం ఆర్టీసీ డిపోలో ఉచిత బస్సుకు పురోహితులు శాస్త్రోక్తంగా పూజలను చేసారు. అనంతరం బస్సుకు ఎమ్మెల్యే టెంకాయలు కొట్టి పథకాన్ని ప్రారంభించారు. అనంతరం బస్సుకు ఎమ్మెల్యే టెంకాయలు కొట్టి పథకాన్ని ప్రారంభించారు. మహిళలకు ఉచిత ప్రయాణ జీరో టిక్కెట్లను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పంపిణీ చేశారు. స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి చిత్రపటానికి ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమాల్లో జనసేన రాష్ట్ర పార్టీ సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్యకిరణ్ (కత్తిపూడి బాబీ), జనసేన కాకినాడ జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు కరణం సుబ్రహ్మణ్యం, భారతీయ జనతా పార్టీ ప్రత్తిపాడు నియోజకవర్గం సమన్వయకర్త సింగిలి దేవి సత్తిరాజు, ఏలేశ్వరం మండలాధీశుడు గొల్లపల్లి నరసింహ మూర్తి (బుజ్జి), రైతులు, ఎన్డీఏ కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభల గోడపత్రిక ఆవిష్కరణ

కూటమి ప్రభుత్వ హామీ మేరకు సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని డిమాండ్



**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** ఏపీ బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) కాకినాడ జిల్లా రెండో మహాసభలు జగ్గంపేటలో సెప్టెంబర్ 30, అక్టోబర్ 1 రెండు రోజులపాటు జగ్గంపేటలో జరగనున్నాయని ఆ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చెక్కల రాజ్ కుమార్ తెలియజేస్తూ, గోడపత్రికను రావులమ్మ గుడి వద్ద ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ,జగన్ ప్రభుత్వ హయాంలో భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలను నిలుపుదల చేస్తూ 1214 మెమో సర్కులర్ 2020 జారీచేసి కార్మికుల పొట్టకొట్టిందని విమర్శించారు. ఎన్నికల ముందు కూటమి పెద్దలు అధికారంలోకి వస్తే సంక్షేమ బోర్డు పథకాలను పునరుద్ధరిస్తామని మేనిఫెస్టోలో పేర్కొని సంవత్సరం గడుస్తున్నా అమలులోకి రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలను తిరిగి ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రాబోయే మూడేళ్లలో సంక్షేమ పథకాలు అమలుకు మరియు కార్మికుల శ్రేయస్సుకు సంఘం కార్యక్రమాల రూపకల్పనకు ఈ మహాసభలు ఉపయోగపడతాయని, జగ్గంపేట ప్రజానీకం, ప్రజాప్రతినిధులు, మేధావులు, కార్మికుల శ్రేయస్సు కోరే వారందరూ ఈ మహాసభలకు సహకరించి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో రొంగల ఈశ్వరరావు, కొల్లి సత్తిబాబు, బోరా సత్తిబాబు, కెంగం దుర్గాప్రసాద్, నండ్ల చిరంజీవి, పెన్నాడా వీరబాబు, కంది బాబు, కంది సతీష్, గంగుమళ్ల శ్రీను, కెంగం రాజు, కెంగం బుజ్జి, కర్రీ బాబూరావు, కడితి గణపతి తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శిగా ఎంపీ సానా సతీష్ బాబు



**కాకినాడ రూరల్ : విశ్వం వాయిస్ న్యూస్.** క్రికెటర్గా తన ప్రయాణాన్ని ప్రారంభించిన రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు గారికి మరోసారి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి బాధ్యతలు నేడు విజయవాడ క్లబ్ లో నిమ్మగడ్డ రమేష్ గారు ప్రకటించిన ఎన్నికల ఫలితాలు లో ఏకగ్రీవంగా అప్పగించబడ్డాయి. వరుసగా రెండోసారి ఈ పదవిలో కొనసాగుతూ రాబోయే మూడేళ్లపాటు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కి నాయకత్వం వహించనున్నారు. మొదటి టర్మ్లోనే ఆయన చేసిన కృషి విశేషమైంది. మహిళా క్రికెట్కి ప్రోత్సాహం, గ్రామీణ ప్రతిభావంతులను గుర్తించడం,విశాఖ స్టేడియాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు తీర్చిదిద్దడం, అంతర్జాతీయ మ్యాచ్లను ఆ వేదికకు తీసుకురావడం వంటి విజయాలు ఆయన నాయకత్వానికి నిదర్శనాలు.ఈ కృషికి బీసీసీఐ నుంచి ప్రశంసలు లభించాయి. కార్యదర్శి జయ్ షా ప్రత్యేకంగా అభినందించారు. ఆంధ్ర క్రికెటర్ అసోసియేషన్ కార్యదర్శిగా ఎన్నికైన రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబును సాన సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్ తో, చింతపల్లి అర్జున్ తో పాటు కాకినాడకు చెందిన క్రికెట్ అభిమానులు తూర్పుగోదావరి జిల్లా క్రికెట్ అసోసియేషన్ సభ్యులు క్రికెట్ అభిమానులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలుతెలిపారు.

# ఘనంగా జిల్లా టిడిపి విభిన్న ప్రతిభవంతుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర పుట్టిన రోజు వేడుకలు

ఆశీస్సులు అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

**జగ్గంపేట :విశ్వం వాయిస్ న్యూస్** కాకినాడ జిల్లా టిడిపి విభిన్న ప్రతిభ వంతుల అధ్యక్షులు మండపాక అప్పన్నదొర పుట్టినరోజు వేడుకలు అంగరంగ వైభవంగా శనివారం ఘనంగా నిర్వహించారు. జగ్గంపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జీను మణిబాబు ఆధ్వర్యం లో స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి టీటీడీ బోర్డు మెంబర్, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా పాల్గొని కేకును కట్ చేసి తినిపించారు.జ్యోతుల నెహ్రూ ఆశీర్వాదాలు అప్పన్న దొర పొందాడు. ఈ సందర్భంగా అప్పన్న దొర మాట్లాడుతూ చిన్న కార్యకర్త నుంచి నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ గా, కాకినాడ జిల్లా విభిన్న ప్రతిభవంతుల అధ్యక్షులుగా నన్ను నియమించిన తన ఆరాధ్య దైవం జ్యోతుల నెహ్రూ కి యువనేత, యంగ్ అండ్ డైనమిక్ లీడర్ జ్యోతు నవీన్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు. యువ కార్యకర్తలకు మార్గదర్శినిగా నిలిచిన మండల అధ్యక్షులు జీను మణిబాబుకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానన్నారు.

ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ డైరెక్టర్ మారిశెట్టి భద్రం, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, టౌన్ టిడిపి అధ్యక్షులు పాంద్రంగి రాంబాబు, నియోజవర్గ యువత అధ్యక్షులు దేవరపల్లి మూర్తి, నియోజకవర్గ బ్రాహ్మణ సంఘం అధ్యక్షులువేములకొండ జోగారావు, మండల యువత అధ్యక్షులు రాయి సాయి, నియోజవర్గ యువత ఉపాధ్యక్షులు బద్ది సురేష్, దాపర్తి సీతారామయ్య, తాళ్లూరు సర్పంచ్ ఎస్ వీరబాబు, కొండ్రోతు శ్రీను, తూము కుమార్, కుర్ల చిన్నబాబు, కొత్త ప్రసాద్, కాళ్ల వెంకటేష్, కోడూరి రమేష్, గొల్లపల్లి శ్రీదేవి, షేక్ వల్లి, య డ్రంశెట్టి మణికంఠ, దార బల్ల గోవిందు, సద్గురు మూర్తి అధిక సంఖ్యలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.





# గూడూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

- కుల, మత విద్వేషాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- వైసీపీ పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్
-జాతీయ పతాక వందనం చేసిన జక్కంపూడి రాజా, గూడూరి శ్రీనివాస్,రౌతు
- డాక్టర్ గూడూరి కార్యాలయం లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** ప్రజలు కుల, మత విద్వేషాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఏ పార్టీ ఏ మతాన్ని రెచ్చ గొడుతుందో, ఎవరు కులాల మధ్య విద్వేషాలు సృష్టిస్తున్నారో అనే అంశాల్ని ప్రజలు గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ పేర్కొన్నారు. భారతదేశ 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు డాక్టర్ గూడూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్థానిక తిలక్ రోడ్ లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గ కార్యాలయంలో శుక్రవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. డాక్టర్ గూడూరి అధ్యక్షతన పలువురు నాయకులు స్వాతంత్ర స్ఫూర్తిదాయక దేశ కాలమాన పరిస్థితులపై ప్రసంగించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు, మాజీమంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, మాజీ శాసనసభ్యులు రౌతు సూర్యప్రకాశరావు, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్ పర్సన్ మేడపాటి షర్మిల రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి గూడూరి రాధిక, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నగర మాజీ అధ్యక్షులు నందెపు శ్రీనివాస్,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు మార్తి లక్ష్మి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం నగర అధ్యక్షురాలు పోలు విజయలక్ష్మి, మాజీ కార్పొరేటర్లు స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రజలు అప్రమత్తంగా ఉన్నప్పుడే కుట్ర రాజకీయాలకు స్వస్తి పలికినట్టు అవుతుందని డాక్టర్ గూడూరి అన్నారు. కార్యక్రమంలో కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

# సి.సి.యమ్.ట్రస్టు ద్వారా రోగులకు రొట్టెలు,పళ్ళు పంపిణీ

## - 79వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని సేవలు.

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** 79వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని సి.సి.యమ్. ట్రస్టు ఆర్థిక సహాయంతో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు, ప్రసూతి వార్డులలో ఉన్నవారందరికి,చిన్న పిల్లలకు, మరికొంతమంది రోగులకు బ్రెడ్స్, ఫ్రూట్స్ శ్రీను చేతులమీదుగా పంపిణీ చేశారు.ట్రస్టు ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ ద్వారపూడి శ్రీను మాట్లాడుతూ సి.సి.యమ్.ట్రస్టు సభ్యులు మరియు దాతలు ఆర్థిక సహాయంతో 79వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని ఈ సహాయం చేయడం జరుగుతుంది,రోగులందరికి దేవుడు ఆరోగ్యం దయ చేయాలని అన్నారు. అంతేకాకుండా గర్భిణీతో ఉన్న వారందరికీ చక్కటి బిడ్డలకు జన్మనివ్వాలని కోరారు. బాలింతలకు, చంటిబిడ్డలకు దేవుడు ఆయురారోగ్యాలతో చల్లగా చూడాలని కోరారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ చైతన్య మాట్లాడుతూ సి.సి.యమ్.ట్రస్టు ద్వారా 79వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని డా.ద్వారపూడి శ్రీను చేస్తున్న సేవాకార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. ఆసుపత్రి ఆర్.యమ్.ఓ సుబ్బారావు మాట్లాడుతూ ఆగస్టు 15న ఈరోజు 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సి.సి.యమ్.ట్రస్టు ద్వారా ఈరోజు రొట్టెలు పంపిణీ చేయడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హుక్కుంపేట గ్రామ మాజీ సర్పంచ్ పసలపూడి శ్రీనివాస్ , హెడ్ కానిస్టేబుల్ అనపర్తి పి.యస్ పసలపూడి రఘ ముఖ్య అతిథులుగా విచ్చేసి రోగులకు బ్రెడ్స్, ఫ్రూట్స్ పంపిణీ చేశారు. పసలపూడి శ్రీనివాస్ మాట్లాడుతూ సి.సి.యమ్.ట్రస్టు ద్వారా 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు బ్రెడ్స్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం చాల ఆనందంగా ఉందన్నారు. హెడ్ కానిస్టేబుల్ పసలపూడి రఘ మాట్లాడుతూ రోగుల పట్ల ద్వారపూడి శ్రీనుకి ఎంత ప్రేమ ఉందో ఈరోజు జరిగిన కార్యక్రమమును బట్టి అర్థం అవుతుంది. మరెన్నో సేవాకార్యక్రమాలు సి.సి.యమ్ ట్రస్టు ద్వారా శ్రీను చేయాలని అన్నారు. ఈ సేవాకార్యక్రమంలో పలువురు హస్పిటల్ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొడమంచిలి సుజాత, శివాని,ద్వారపూడి సంతోష్,ద్వారపూడి సుందర్,



# పి-4 పథకాన్ని ఆదర్శంగా తీసుకున్న మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు

- జీవితంలో పేదల కోసం ఎంతోకొంత సహకారం అందించాలి
- మనుకున్న దానిలో కొంత సమాజానికి సేవ చెయ్యాలి
- అభిమానుల మధ్య ఆదిరెడ్డి అప్పారావు జన్మదిన వేడుకలు

**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** మనకున్న దానిలో కొంత సమాజ సేవ కోసం కేటాయించాలని మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అ ప్పారావు పిలుపునిచ్చారు. మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు తన పుట్టినరోజును పురష్కరించుకుని సీఎం నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన పి%-%4 పథకాన్ని ఆదర్శంగా తీసుకుని నలుగురు అభాగ్యులను దత్తత తీసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన ఎంబిబిఎస్‌లో చేరిన కోటిచింతల కశ్యప్ అనే పేద విద్యార్థికి రూ.15000 నగదు, బేతల కృష్ణవేణి అనే దివ్యాంగురాలికి వీల్ చెర్, యాంద్ర పైడియ్య అనే దివ్యాంగుడికి ట్రై సైకిల్, శీలం నాగరాజు అనే చిరు వ్యాపారికి తోపుడు బండిని అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజం కోసం మనవంతు సహకారం అందించాలన్నారు.మన జీవితంలో పేదల కోసం ఎంతోకొంత సహకారం అందించాలని పిలుపునిచ్చారు. సంక్షేమం, అభివృద్ధి కోసం మనం సహకారం అందించాలన్నారు. తమ ఆదిరెడ్డి కుటుంబం ఎల్లప్పుడూ ప్రజా సంక్షేమమే కోరుకుంటుందని, అందుకనే తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరపున నిత్యం పేదలకు ఏదో ఒక సహాయం చేస్తూనే ఉంటామన్నారు. తాను దత్తత తీసుకున్న నలుగురికి ఎప్పుడూ సహకారం అందిస్తూనే ఉంటామన్నారు. ప్రతిభ కనబరిచే పేద విద్యార్థులకు సహకారం అందిస్తామన్నారు.



### వేడుకగా మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు పుట్టిన రోజు వేడుకలు

కాగా మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు పుట్టిన రోజు వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. తిలక్ రోడ్డులోని నగర టీడీపీ కార్యాలయం వద్ద జరిగిన ఈ వేడుకల్లో ఆయన అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్‌లను ఆయన సతీమణి, నగర తొలి మహిళ మేయర్ ఆదిరెడ్డి వీర రాఘవమ్మతో కలిసి మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు కట్ చేశారు. భారీ గజ మాలతో ఆదిరెడ్డి దంపతులను సత్కరించారు. కూటమి నాయకులు నాయకులు, కార్యకర్తలు, అభిమానలు, తెలుగు మహిళలు, వివిధ సంఘాల ప్రతినిధులు కలిసి మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావుకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.



# కొవ్వూరు కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ సేవలకు ఉత్తమ విశిష్ట సేవా పురస్కారం

## కార్పొరేట్ బ్యాంకులతో పోటీపడుతూ ప్రజలకు ఉత్తమ బ్యాంకింగ్ సేవలను - మద్దిపట్ల శివరామకృష్ణ

**విశ్వం వాయిస్ న్యూస్, కొవ్వూరు**

కార్పొరేట్ బ్యాంకులతో పోటీపడుతూ ప్రజలకు ఉత్తమ బ్యాంకింగ్ సేవలను అందించడంలో, బ్యాంకు అభివృద్ధి పదంలో నడిపించడంలో కార్యవర్గం బ్యాంకు సిబ్బంది సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ విశిష్ట సేవ పురస్కారం అందుకోవడం జరిగిందని కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ సొసైటీ అధ్యక్షులు మద్దిపట్ల శివరామకృష్ణ అన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించిన సేవ పురస్కార అవార్డులలో కొవ్వూరు కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఉత్తమ విశిష్ట సేవా పురస్కారం అందుకున్న సందర్భంగా శనివారం కొవ్వూరు పట్టణంలోని కోపరేటివ్ అర్బన్ బ్యాంక్ నందు అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మద్దిపట్ల శివరామకృష్ణ మాట్లాడుతూ 2001 సంవత్సరం లో నష్టాల బాటలో ఉన్న కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు 2002వ సంవత్సరంలో కార్యవర్గ బాధ్యతలను చేపట్టి ప్రజలకు విశిష్ట సేవలను అందిస్తూ, అతి తక్కువ వడ్డీతో వ్యవసాయ రుణాలను , బంగారు ఆభరణాలపై రుణాలను, గృహనిర్మాణ రుణాలను, విద్యా రుణాలను అందిస్తూ ప్రజల మన్ననలను పొందుతూ బ్యాంకు లాభాల బాటలో నడిపించడంలో కార్యవర్గం సిబ్బంది సహకారం గణనీయమైందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉత్తమ విశిష్ట సేవా పురస్కారాలను అందుకోవడం ఆనందదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో కోపరేట్ వర్కింగ్ బ్యాంక్ సొసైటీ కార్యదర్శి వి ఎస్ శ్రీనివాస్, డైరెక్టర్లు పాలింపాటి చినబాబు చౌదరి, దాయన రామకృష్ణ, కుప్పాల ప్రసాదు రావు తదితరులు పాల్గొన్నారు.



### సుబ్బారావునగర్లో జాతీయ జెండాను ఆవిష్కరించిన టీ.కే విశ్వేశ్వర రెడ్డి

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టీకే విశ్వేశ్వర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పతాకావిష్కరణ చేయడం జరిగింది.అనంతరం క్వారీ ఏరియా సుబ్బారావునగర్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు బత్తిని సుబ్బారావు విగ్రహాలకు పూలమాలలు వేసి టి కే విశ్వేశ్వర్ రెడ్డి పతాకావిష్కరణ చేసి పిల్లలకు పుస్తకాలు పెన్నులు స్వీట్స్ పంచిపెట్టారు. ఈ సందర్భంగా టికె మాట్లాడుతూ మనకు స్వతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అయినా ఇప్పటికీ కూడా పేదల నిరుపేదలుగానే ఉండిపోయారని ధనవంతులు ఇంకా ధనవంతులుగా మారుతున్నారని ఎవరైతే భారతదేశ స్వతంత్ర కోసం పోరాటం చేశారు వారిని గుర్తించేవారు లేరని ఎవరైతే బ్రిటిష్ వారికి తొత్తులుగా వ్యవహరించారో వారు ఇప్పుడు రాజ్యం వెలుచున్నారని నరేంద్ర మోడీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అంటే భయపడి వణుకుతున్నాడని నరేంద్ర మోడీ మన ఎన్నికల వ్యవస్థని సిబిఐ ని తన గుప్పెట్లో పెట్టుకొని దేశాన్ని సర్వనాశనం చేస్తున్నాడని మరల ప్రజలందరూ కూడా తిరుగుబాటు చేసి మన స్వతంత్రాన్ని కాపాడుకోవాలని టీకే పిలుపుయిచ్చినారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బిల్డర్ బాబి, జిల్లా అధికార ప్రతినిధి అడుసుమల్లి రమేష్, జిల్లా దివ్యాంగుల కాంగ్రెస్ చైర్మన్ విజయ దుర్గారెడ్డి,ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పట్టాభి,నగర ప్రధాన కార్యదర్శి పట్నాలశ్రీను,కాటం రవి,బ్లాక్ వన్ అధ్యక్షులు బర్రె సుబ్రమణ్యం, లింగాస్టిక్స్ చైర్మన్ కిషోర్ కుమార్, జైన్ ,రాష్ట్ర కార్యదర్శి బెజవాడ రంగారావు,డాక్టర్ రాజశేఖర్,మనోజ్ కుమార్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దెయ్యాల రాజు,డి అబ్బులు, సిహెచ్ సతీష్,ఎం దుర్గాప్రసాద్, టి రాజు తదితరులు పాల్గొన్నారు.


### పవర్ లిఫ్టింగ్ పోటీల్లో నాగసాయికి గోల్డ్ మెడల్



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక నటరాజ్ జయరాం డియేటర్ల వద్ద యాళ్ళ సత్యనారాయణ భారతీయ వ్యాయామ కళాశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పవర్ లిఫ్టింగ్ పోటీలను నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ లిఫ్టింగ్ పోటీలలో 435 వెయిట్ లో కిల్లంపల్లి నాగసాయి కి గోల్డ్ మెడల్ ను నిర్వాహకులు నారాయణ అందజేశారు. ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొనడం ఒక మంచి అనుభవం, మంచి నైపుణ్యత ను సాధించాలి, స్టేట్ స్థాయిలో కూడా ప్రతిభను కనభరచాలి అని ఉంది అన్నారు. నాగసాయి నీ పలువురు ప్రముఖులు అభినందించారు.

### సూపర్ సిక్స్... సూపర్ హిట్

- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- నగర టీడీపీ కార్యాలయం వద్ద వేడుకకగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**రాజమహేంద్రవరం,విశ్వం వాయిస్ న్యూస్:** గత ఎన్నికల నేపథ్యంలో తమ కూటమి సూపర్ సిక్స్ పథకాలను ప్రకటించిందని, తమ కూటమి అధికారంలోకి రాగానే ఆ పథకాలను ఒక్కోక్కటిగా అమలు చేయడం జరిగిందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరించుకుని స్థానిక తిలక్ రోడ్డుని తన కార్యాలయం వద్ద టీడీపీ నాయకులతో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఏ జెండా చూస్తే ప్రతి భారతీయ పౌరుడి మనస్సు పులకరిస్తుందో... ఏ జెండా చూస్తే యావత్ దేశం గర్వంగా తలెత్తుకుంటుందో... ఏ జెండా చూస్తే ఒక ఉద్వేగం... అనుబంధం కనిపిస్తుందో.... అదే మూడు రంగల జెండా మన జాతీయ జెండా అని అన్నారు. ప్రపంచంలోనే అతి శక్తివంతమైన జెండా... మన తెలుగువాడు రూపొందించిన జెండా మనందరికీ గర్వకారణం.. స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తికి నిదర్శనం అని పేర్కొన్నారు. 78 ఏళు పూర్త చేసుకుని తొందరలోనే 100 సంవత్సరాల ఉత్సవాలకు సిద్ధమవు తున్నామని, అందులో భాగంగా ఆజాదిక అమృత్ మహోత్సవం అనే ఒక కార్యక్రమాన్ని తీసుకుని ప్రధాని నరేంద్ర మోడీ ప్రతి ఒక్కరిలో దేశ భక్తిని పెంపొందించాలనే ఉద్దేశంతో హర్ గర్ తిరంగ అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు. అయితే పారిశుద్ధ్యం పరంగా రాజమహేంద్రవరం నగరానికి ఇంకా స్వాతంత్ర్య రాలేదన్నారు. పారిశుద్ధ్య కార్మికుల కష్టాన్ని మనం గుర్తించాలన్నా పారిశుద్ధ్య నిర్వహణ విషయంలో ప్రజల సహకారం చాలా అవసరమన్నారు. అందరం కలిసికట్టుగా పని చేద్దాం... నగరాన్ని అభివృద్ధి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నగర కమిటీ నాయకులు, అధిక సంఖ్యలో మహిళలు, యువకులు పాల్గొన్నారు.

### బురద మయంగా మారిన రోడ్లు



**విశ్వం వాయిచ్ న్యూస్, కొవ్వూరు** డ్రైనేజీ పూడికలు సరిగా తీయకపోవడం వాళ్ళ డ్రైనేజీ నీళ్లు రోడ్డు మీదకు రావడంతో ప్రజలు చాలా అవస్థలు పడుతున్నారు. కొవ్వూరు పట్టణం రెండో వార్డ్ శ్రీరామ్ కాలనీలో శనివారం తెల్లవారుజామున కురిసిన చిన్నపాటి వర్షానికి రోడ్లు బురదమయం అయ్యాయి. కనీసం వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు మున్సిపాలిటీ వారు తీసుకోవడం లేదని, వార్డులలోని శానిటేషన్ సరిగ్గా చేయడం లేదని, దీని వలన ప్రజలు అంటువ్యాధులకు గురవుతారని కాలనీవాసులు వాపోయారు.



# 2047 నాటికి స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు అడుగులు




**అమరవీరుల పోరాటాలు, త్యాగాల పోరాటమే నేటి స్వాతంత్ర్యం.**

**79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి కందుల దుర్గేష్ జాతీయ జెండా ఆవిష్కరణ**

**వేడుకల్లో జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక ఆర్ట్స్ కళాశాల మైదానం లో 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, జిల్లా ఎస్పీ నర్సింహ కిషోర్ ,జెసి చిన్న రాముడు పాల్గొన్నారు. ముందుగా మువ్వన్నెల జాతీయ జెండాను కందుల దుర్గేష్ ఆవిష్కరించారు.అనంతరం జిల్లా పోలీసులతో గౌరవ వందనం స్వీకరించి, శాంతి కపోతాలను వేదిక నుంచి ఆకాశంలోకి వదిలారు. ఈ సందర్భంగా కందుల దుర్గేష్ మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుండి విచ్చేసిన ప్రజా ప్రతినిధులు, అధికారులు, పుర ప్రముఖులు, పత్రికా ప్రతినిధులు, ప్రజలందరికీ నా హృదయ పూర్వక శుభాకాంక్షలు. బాలబాలికలకు, విద్యార్థినీ విద్యార్థులకు నా శుభాశీస్సులు. స్వార్థం ఎరుగని ఎందరో దేశభక్తులు..బ్రిటిష్ సామ్రాజ్యవాదుల అకృత్యాలకు నిరసనగా చేసిన సహాయ నిరాకరణ... మరణానికి వెరవని సిపాయి వీరులు.. బ్రిటీషు హింస పై సాగించిన రణ ఫలితమే నేటి స్వాతంత్ర్యం. నేడు మనం 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నాం. ఎందరో నాయకులు, స్వాతంత్ర సమర యోధులు, అమరవీరుల పోరాటాలు, త్యాగాల ఫలితంగా మన దేశానికి 1947, ఆగస్టు 15న స్వాతంత్ర్యం సిద్ధించింది. ఈ సందర్భంగా ఆ మహనీయులను స్మరిస్తూ వారందరికీ ఘన నివాళులు అర్పిస్తున్నాను.బ్రిటిష్ వలస పాలనలో దేశం ఎంతో ఆర్థిక దోపిడీకి గురి అయ్యింది. ఆ స్థితి నుంచి నేడు 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ దిశగా, 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యంతో ప్రపంచంలోనే అత్యంత బలీయమైన ఆర్థిక వ్యవస్థ సాధన దిశగా అడుగులేస్తున్నాం. గౌరవ భారత ప్రధాని నరేంద్ర మోది ఆశయ సాధనకు అనుగుణంగా, విజనరీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని 2047 నాటికి స్వర్ణాంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు అడుగులు వేస్తోంది. సంక్షేమానికి, అభివృద్ధికి సమాన ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోంది. 1/12అపార అనుభవం, పరిపాలనాదక్షత, దార్శనికత ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో పేదరిక నిర్మూలన, ఆర్థిక అసమానతలు తొలగించడం కోసం ప్రభుత్వ, ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యం తో పి4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం. మార్గదర్శులతో బంగారు కుటుంబాలను అనుసంధానిస్తూ పేదల అభ్యున్నతి కి కృషి చేస్తున్నాం. ఎన్నికలలో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను వరుసగా అమలుచేస్తున్నాం. పాఠశాలకు వెళ్లే ప్రతి విద్యార్థికి "తల్లికి వందనం" కార్యక్రమం ద్వారా 15 వేల రూపాయలు ఆర్థిక తోడ్పాటు, ప్రతి ఏటా రైతుకు అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం ద్వారా 20 వేల రూపాయల పెట్టుబడి సాయం, అర్హులైన మహిళలందరికీ ఉచితంగా ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు వంటి వాటిని ఇప్పటికే అమలు చేశాం.మహిళలకు "స్త్రీ శక్తి" పథకం ద్వారా ఉచిత బస్సు సౌకర్యాన్ని నేటి నుంచి అమలు చేస్తున్నాం అని చెప్పడానికి నేను ఎంతో సంతోషిస్తున్నాను. ఈ పథకం ద్వారా జిల్లాలో సుమారు 50 వేల మంది మహిళలకు ప్రయోజనం చేకూరనుంది.యువతకు 20 లక్షల ఉపాధి అవకాశాలు, ఉద్యోగం లేని నిరుద్యోగులకు 3 వేల రూపాయల చొప్పున నిరుద్యోగ భృతి, మహాశక్తి పథకం కింద ప్రతి మహిళకు 1500 రూపాయల ఆర్థిక సహాయం వంటి వాటిని రానున్న రోజుల్లో అమలు చేస్తాం.ఇచ్చిన హామీ మేరకు ఎన్టీఆర్ భరోసా పింఛను పథకం కింద 17 కేటగిరీల లబ్ధిదారులకు ఇంటివద్దనే పింఛన్లు అందిస్తున్నాం. దేశం లో పింఛన్ల పై అత్యధికంగా ఏడాదికి సుమారు గా 36 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని చెప్పడానికి నేను ఎంతో గర్విస్తున్నాను.పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లను ప్రారంభించుకున్నాం. జిల్లాలో ఐదు అన్నా క్యాంటీన్లు అందుబాటులోకి వచ్చాయి. త్వరలో మరిన్ని అన్నా క్యాంటీన్లు అందుబాటులోకి రానున్నాయి. ప్రజా సమస్యల పరిష్కార వేదిక "మీకోసం" ద్వారా ప్రజాసమస్యలకు జవాబుదారీతనంతో కూడిన సత్వర పరిష్కారాలని అందిస్తున్నాం.ప్రజల్లో ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశ్యం గా జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నెల2రోజుల పాటు యోగాంధ్ర కార్యక్రమం చేపట్టి, యోగా కార్యక్రమాలలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొనేలా చైతన్య పరిచాం."హర్ ఘర్ తిరంగా" వంటి వినూత్న కార్యక్రమాలతో జాతీయ స్పూర్తిని పెంపొందించేలా వాడవాడలా పలు కార్యక్రమాలు చేపట్టి స్వాతంత్ర్య సమరయోధులకు ఘనంగా నివాళు లర్పించాం.చారిత్రక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక ప్రాధాన్యత కలిగిన జిల్లా ప్రధాన కేంద్రం రాజమహేంద్రవరాన్ని పర్యాటక పరంగా మరింత అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తున్నాం. కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తం గా ఐదేళ్లలో 25 వేల కోట్ల రూపాయల పర్యాటక పెట్టుబడులు లక్ష్యంగా ప్రయాణం ప్రారంభించి, ఏడాది కాలంలోనే 11 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు సాధించింది.స్వాతంత్ర్య దినోత్సవ పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలో చేపట్టిన, చేపట్టనున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల సంక్షిప్త సమాచారాన్ని మీ ముందు ఉంచుతున్నాను.

వ్యవసాయ శాఖ:-"అన్నదాత సుఖీభవ" పథకం కింద జిల్లాలో మొదటి విడతలో లక్షా 14 వేల 991 మంది రైతులకు 57 కోట్ల 50 లక్షల రూపాయలు, పీఎం కిసాన్ పథకం కింద 20వ విడతలో లక్షా 3 వేల 834 మంది రైతులకు 20 కోట్ల 76 లక్షల రూపాయల సొమ్మును వారి బ్యాంకు ఖాతాకు జమ చేశాం.ప్రస్తుత ఖరీఫ్ సీజన్ లో 324 క్వింటాళ్ల వరి విత్తనాలు, పశువుల మేతకు 609 క్వింటాళ్ల పచ్చిరొట్ట విత్తనాలు రాయితీపై అందించాం. 2025 ఖరీఫ్ సీజన్ లో ఇప్పటివరకు 42 వేల మెట్రిక్ టన్నుల ఎరువులను రైతులకు సరఫరా చేశాం. ఇంకా 21 వేల మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉన్నాయి.ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాం. జిల్లాలో 40 వేల 261 మంది రైతులు 16 వేల 406 హెక్టార్లలో ప్రకృతి సేద్యం చేస్తున్నారు. 2025 ఖరీఫ్ సీజన్ లో 307 కోట్ల రూపాయల పంట ఋణాలు లక్ష్యం కాగా ఇప్పటివరకు 3 వేల 193 మంది రైతులకు 13 కోట్ల రూపాయలు ఋణాలు అందించాం.జిల్లాలో 57 వేల 107 మంది కౌలు రైతులకు పంట ఋణాలు పొందేందుకు అవసరమైన పంట సాగు హక్కు పత్రాలను పంపిణీ చేశాం. విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల నాణ్యత పరీక్ష కొరకు జిల్లాలో 4సమగ్ర3పరీక్షా కేంద్రాలు రైతులకు సేవలు అందిస్తున్నాయి. "పొలం పిలుస్తోంది" కార్యక్రమం ద్వారా వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులు ప్రతి మంగళ, బుధవారాల్లో రోజుకు రెండు గ్రామాలలోని రైతులతో సమావేశమై వ్యవసాయ అనుబంధ కార్యక్రమాలపై రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.ఉద్యాన శాఖ :-జిల్లాలో 1,093 మంది రైతుల నుంచి 493 టన్నుల కోకో గింజలను సేకరించి టన్నుకు 5 వేల రూపాయల చొప్పున 2 కోట్ల 46 లక్షల రూపాయలు రాయితీగా విడుదల చేశాం. జిల్లాలో 2021 నుంచి



2025 వరకు ఉద్యాన రైతులకు ఇవ్వవలసిన 26 కోట్ల 95 లక్షల రూపాయల బకాయిలను కూటమి ప్రభుత్వం చెల్లించింది. జిల్లాలో 6 వేల హెక్టార్ల లో ఆయిల్ ఫామ్ విస్తరణ కొరకు 17 కోట్ల 40 లక్షల రూపాయలు వెచ్చించనున్నాం.

జలవనరుల శాఖ :-జిల్లాలో 2025 ఖరీఫ్ సీజన్ లో 3 లక్షల 20 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నాం. జిల్లాలో వివిధ ప్రాజెక్టుల నిర్వహణ, మరమత్తులు కోసం 12 కోట్ల 41 లక్షల రూపాయలతో ఓ %ఐ% యం, ఎన్డీయం నిధులతో 204 పనులను చేపట్టగా, 97 పనులు పూర్తయ్యాయి. మిగిలినవి పురోగతి లో ఉ న్నాయి. సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజ్ మరమ్మత్తుల కోసం 150 కోట్ల రూపాయలతో ప్రతిపాదనలు సిద్ధం చేశాం.

మత్స్య శాఖ :-2024-25 ఆర్థిక సంవత్సరంలో 7 కోట్ల స్పాను లక్ష్యంగా నిర్దేశించుకుని 100 శాతం సాధించాం. 2025-26 ఆర్థిక సంవత్సరం లో 16 కోట్ల 80 లక్షల స్పాను (చిరుచేప విత్తనం) ఉత్పత్తి లక్ష్యం కాగా ఇప్పటి వరకు 8 కోట్ల స్పాను ఉత్పత్తి సాధించాం. జిల్లాలో 583 మంది ఆక్వా రైతులకు యూనిట్ విద్యుత్ ను రూపాయి 50 పైసలకే రాయితీపై అందిస్తున్నాం.

పశుసంవర్ధక శాఖ :-జిల్లాలో 679 గోకులాలను 90 శాతం రాయితీతో నిర్మించి నూరుశాతం లక్ష్యాలను సాధించాం. తద్వారా పాడి రైతులకు 12 కోట్ల 22 లక్షల రూపాయల లబ్ధి చేకూర్చాం. జిల్లాలో 660 మెట్రిక్ టన్నుల పశువుల, సమీకృత దాణాలను 50 శాతం రాయితీతో అందించాం. తద్వారా పాడి రైతులకు 75 లక్షల 42 వేల రూపాయల లబ్ధి చేకూర్చాం. పాడి రైతులకు 50 శాతం రాయితీతో గడ్డి కత్తిరించు యంత్రాలు, 75 శాతం రాయితీతో పశుగ్రాస విత్తనాలు అందజేశాం. తద్వారా రైతులకు 82 లక్షల రూపాయల లబ్ధి చేకూర్చాం.జిల్లాలో41230 పశువులకు బీమా కల్పించడానికి ప్రభుత్వ వాటాగా సుమారు 18 లక్షల రూపాయలు ఖర్చు చేశాం.

డిఆర్ డిఏ/మెప్మా :-ఎన్టీఆర్ భరోసా పింఛను పథకం కింద 17 కేటగిరీల్లో 2 లక్షల 36 వేల 331 మందికి 103 కోట్ల 26 లక్షల రూపాయలు ప్రతి నెలా ఒకటో తారీఖున ఇంటి వద్దనే పంపిణీ చేస్తున్నాం. ఈ ఆగస్టు నెల నుంచే జిల్లా లో నూతనంగా 3 వేల 833 మంది కి స్పౌజ్ (భాగస్వామి) పింఛన్లు మంజూరు చేసి, ఇంటి వద్దనే అందించాం.గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ఒక వెయ్యి 839 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజ్ కింద ఇప్పటి వరకు 173 కోట్ల రూపాయల ఋణాలను అందించాం. సూక్ష్మ ఋణ ప్రణాళిక ద్వారా 29 వేల 734 సంఘాలకు 969 కోట్ల రూపాయల ఋణాలు అందించడానికి ప్రణాళికలు సిద్ధం చేశాం. 'లక్ పతి దీది' పథకం ద్వారా మహిళలను లక్షాధికారులుగా తీర్చిదిద్దుతున్నాం. పట్టణ ప్రాంతాల్లోని నిరుపేదలు సొంత గృహాలు నిర్మించుకోవడం కోసం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద 3 వేల 68 మందికి 97 కోట్ల మేర గృహ ఋణాలు మంజూరు చేశాం.స్త్రీ నిధి ద్వారా 6 వేల 881 మంది డ్వాక్రా మహిళలకు 40 కోట్ల 46 లక్షల రూపాయలు, ఉన్నతి పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ స్వయం సహాయక సంఘాలకు చెందిన 120 మంది మహిళలకు 71 లక్షల రూపాయల ఋణాలు అందించాం. స్వయం సహాయక సంఘ మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే క్రమంలో ఒక వెయి 515 మందికి 25 కోట్ల రూపాయల ఋణాలు మంజూరు చేశాం.

సంక్షేమం -జిల్లాలో 21 ప్రభుత్వ సాంఘిక సంక్షేమ వసతి గృహాలలో మరమ్మతులు, మౌలిక సదుపాయాల కల్పనకు 3 కోట్ల 78 లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నాం. ఈ విద్యా సంవత్సరం నుంచి సంక్షేమ వసతి గృహాలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నాం.పి.వి.టి గ్రూపులను గుర్తించి వారి సమగ్ర అభివృద్ధి కోసం "పీఎం జన్మన్" పథకం ద్వారా గృహ నిర్మాణం, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం.వెనుకబడిన తరగతులకు చెందిన 346 మంది వ్యక్తుల స్వయం ఉపాధికి 7 కోట్ల 60 లక్షల రూపాయలు, ఆర్థికంగా వెనుకబడిన సామాజిక వర్గాలకు5చెందిన 30 మందికి 55 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించుటకు ప్రణాళికలు సిద్ధం చేశాం.జిల్లాలో 518 మంది పాస్టర్లకు ప్రతినెలా 5 వేల రూపాయల చొప్పున, 104 మంది ఇమామ్ లు, మౌజంలకు 10 వేల రూపాయలు, 5 వేల రూపాయల చొప్పున గౌరవ వేతనం అందిస్తున్నాం.

ఐసీడిఎస్ :-జిల్లాలో 1556 అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీలు, బాలింతలు, 6 సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లల సంరక్షణ చేపడుతున్నాం. జిల్లా వ్యాప్తంగా లక్ష మంది పిల్లలకు అంగన్వాడి కేంద్రాల్లో పౌష్టికాహారం, ఆరోగ్య సేవలు, ప్రీ స్కూల్ విద్యను అందిస్తున్నాం. చిన్నారి ఆరోగ్యం కార్యక్రమం ద్వారా వయస్సుకు తగిన ఎత్తు, బరువు, ఎత్తుకు తగిన బరువు లేని పిల్లలకు ప్రత్యేక పోషకాహారాన్ని, వైద్య సేవలని అందిస్తున్నాం. "మిషన్ వాత్సల్య" పథకం కింద 660 మంది అనాధలకు నెలకు 4 వేల రూపాయల చొప్పున 7 నెలల 15 రోజులకు గాను కోటి 98 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశాం.?:-"తల్లికి వందనం" కార్యక్రమం ద్వారా పాఠశాలలకు వెళుతున్న ఒక లక్షా 89 వేల 183 మంది విద్యార్థినీ, విద్యార్థులకు 15 వేల రూపాయల చొప్పున 283 కోట్ల 77 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించాం. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో 1 నుంచి 10 తరగతి వరకు చదువుతున్న 98 వేల 853 విద్యార్థినీ, విద్యార్థులకు 2 వేల 366 రూపాయలు విలువచేసే "సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర" కిట్లను అందించడానికి 22 కోట్ల 32 లక్షల 42 వేల రూపాయలు ఖర్చు చేశాం.డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, ఇంటర్మీడియట్ కళాశాలలు, ప్రభుత్వ హైస్కూల్ ప్లస్ పాఠశాలల్లో చదివే విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనాన్ని అందించడానికి 16 కోట్ల 7 లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నాం. కౌమార బాలికల ఆరోగ్యం, వ్యక్తిగత పరిశుభ్రతను మెరుగుపరచాలనే లక్ష్యంతో, 33 వేల 762 మంది బాలికలకు 'బాలికా రక్ష' కార్యక్రమం ద్వారా ఉచిత శానిటరీ ప్యాడ్లను అందిస్తున్నాం.జిల్లాలో ఉల్లాస్-అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా 5,087 మంది వయోజన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా6నిర్దేశించుకున్నాం. గత మార్చి నెల లో జరిగిన




"అక్షరాస్యత, సంఖ్యా అంచనా పరీక్ష" లో 98 శాతం ఉత్తీర్ణత సాధించడం ద్వారా రాష్ట్రంలో మన జిల్లా ప్రథమ స్థానంలో నిలవడం మనందరికీ గర్వకారణం.

నైపుణ్యాభివృద్ధి :-పిఎంకె వి వై , పీఎం విశ్వకర్మ వంటి కార్యక్రమాల ద్వారా హెల్త్ కేర్, ఐటీ, లాజిస్టిక్స్, ఎలక్ట్రానిక్స్ రంగాల్లో 3 వేల 500 మందికి పైగా యువతకు శిక్షణ ఇచ్చాం. ఉద్యోగ మేళాలు నిర్వహించడం ద్వారా 2 వేల 278 మందికి ఉపాధి కల్పించాం. "రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్" ద్వారా యువ సృజనాత్మకతకు ప్రోత్సాహం ఇచ్చి నూతన ఆవిష్కరణలను, పారిశ్రామిక విజయాలు మలిచే వేదికగా అడుగులు వేస్తున్నాం.రెవెన్యూ :-సర్వే %ఒ% ల్యాండ్ రికార్డ్స్ విభాగం ఆధ్వర్యంలో జిల్లాలో రీసర్వే కార్యక్రమం వేగంగా కొనసాగుతోంది. జిల్లాలో మొత్తం 272 రెవెన్యూ గ్రామాలకు గాను ఇప్పటివరకు 190 గ్రామాల్లో రీ-సర్వే పూర్తయింది. గ్రామకంఠం, జిరాయితీ భూములను 22 ఏ నిషేధిత జాబితా నుంచి తొలగించడం, 232 కేసుల్లో సర్వే నంబర్ పొరపాట్లు సరిచేయడం ద్వారా 265 మందికి ప్రయోజనం కల్పించాం. దీంతో భూ రికార్డులు మరింత కచ్చితంగా, పారదర్శకంగా మారాయి. "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" ద్వారా నిరంతరం భూ మరియు సర్వే సంబంధిత సమస్యలకు పరిష్కారాలు చూపుతున్నాం.వైద్యారోగ్యం :-జిల్లాలో వివిధ పీహెచ్సీలకు అనుబంధంగా 13 ఆరు పడకల యూనిట్ల నిర్మాణం కోసం 98 లక్షల 30 వేల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. రంగంపేట, గోపాలపురం, తాళ్లపూడి, ఉండ్రాజవరం, బిక్కవోలు మండలాలలో బ్లాక్ స్థాయి ప్రజా ఆరోగ్య యూనిట్ల నిర్మాణం కోసం 2 కోట్ల 78 లక్షల 35 వేల రూపాయలు మంజూరు చేశాం.2024 25 ఆర్థిక సంవత్సరంలో "డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ" పథకం కింద 2 లక్షల 8 వేల 714 మందికి వైద్య ఖర్చుల నిమిత్తం 382 కోట్ల 72 లక్షల రూపాయలు ఖర్చు చేశాం. "జననీ సురక్ష" పథకం ద్వారా ప్రసూతి ఆర్థిక సహాయంగా 6 వేల 400 మంది తల్లులకు 53 లక్షల 76 వేల రూపాయలు అందించాం. "ప్రధానమంత్రి మాతృ వందన యోజన" కింద 10 వేల 526 మందికి 40 లక్షల 97 వేల రూపాయల ఆర్థిక ప్రయోజనం కల్పించాం. 7గృహ నిర్మాణం :-జిల్లాలో ఇప్పటి వరకు 64 వేల 797 ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించగా, 33 వేల 389 ఇళ్లు పూర్తయి రాష్ట్రంలో జిల్లా అగ్రస్థానంలో నిలిచింది. గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల స్థలాలు మంజూరు చేసి, పేద కుటుంబాలకు సొంత ఇంటి కల నిజం చేస్తున్నాం. ఎన్టీఆర్ గ్రామీణ గృహ నిర్మాణ పథకం ద్వారా 20 వేల 221 మంది లబ్దిదారులకు 40 కోట్ల రూపాయల బకాయిల చెల్లింపులు సిద్ధంగా ఉన్నాయి.జిల్లాలో అసంపూర్తిగా ఉన్న ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయడానికి అదనపు ఆర్థిక సహాయం కింద యస్.సి, బి.సి లకు 50 వేల రూపాయలు, ఎస్.టి లకు 75 వేల రూపాయల చొప్పున 3 వేల 805 మంది లబ్దిదారులకు 10 కోట్ల 12 లక్షల రూపాయలు మంజూరు చేశాం. మార్చి 2026 నాటికి జిల్లాలో 15 వేల 177 గృహాలు నిర్మించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నాం.పర్యాటక రంగం :-మన తూర్పు గోదావరి జిల్లాకు గర్వకారణం అయిన గోదావరి తీరాన్ని ప్రపంచ పర్యాటక పటంలో నిలపాలన్న సంకల్పంతో, కూటమి ప్రభుత్వం కేంద్ర పర్యాటక మంత్రిత్వ శాఖ సహకారంతో 94 కోట్ల 44 లక్షల రూపాయల తో "అఖండ గోదావరి ప్రాజెక్టు" ను ప్రారంభించింది. ఇందులో భాగంగా 125 ఏళ్ల చారిత్రక హేవ్ లాక్ వంతెనను పర్యాటక హబ్ గా రూపొందించడం, రాజమహేంద్రవరం పుష్కరఘాటుకు కొత్త ఆధ్యాత్మిక శోభనిచ్చే అభివృద్ధి చేయడం, కడియం నర్సరీ ఎక్స్పీరియన్స్ సెంటర్, నిడదవోలు శ్రీ కోట సత్తెమ్మ ఆలయ యాత్రికుల సదుపాయాలను మెరుగుపరచడం వంటి పనులు చేపట్టనున్నాం.ఈ ప్రాజెక్టు పూర్తయితే గోదావరి తీరానికి సరికొత్త సాంస్కృతిక శోభవస్తుంది. భక్తి, వినోదం, సాంస్కృతిక శోభ సమ్మేళనం ఏర్పడుతుంది. స్థానికులకు ప్రత్యక్షంగా ఒక వెయ్యి, పరోక్షంగా 8 వేలకు పైగా ఉద్యోగాలు కలుగుతాయి. 2027లో జరగబోయే గోదావరి పుష్కరాల నాటికి పర్యాటకులను ఆకర్షించే విధంగా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి అన్ని రంగాల వారితో సమన్వయంతో పనిచేస్తున్నాం.గ్రామీణ నీటి సరఫరా :-జిల్లాలో జల జీవన్ మిషన్ పథకం కింద 288 కోట్ల 43 లక్షల రూపాయల నిధులతో 730 పనులు మంజూరు కాగా ఇప్పటివరకు 5178పనులు పూర్తయ్యాయి. ఈ పనుల నిమిత్తం ఇప్పటివరకు 91 కోట్ల 40 లక్షల రూపాయలు ఖర్చు చేశాం. జిల్లాలో ఇప్పటివరకు 42 వేల 850 గృహాలకు మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేశాం. జిల్లాలో జిల్లా మినరల్ ఫండ్ కింద 15 కోట్ల 25 లక్షల రూపాయల నిధులతో 165 పనులు మంజూరు కాగా ఇప్పటివరకు 62 పనులు పూర్తయ్యాయి.పౌరసరఫరాలు:-2025 రబీ సీజన్లో 216 రైతు సేవా కేంద్రాల ద్వారా 3 లక్షల 53 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి 30 వేల 481 మంది రైతుల ఖాతాల్లో 815 కోట్ల రూపాయలు జమ చేశాం. జిల్లాలో 5 లక్షల 63 వేల 770 మంది తెల్ల రేషన్ కార్డుదారులకు ప్రతి నెల 8 వేల 200 మెట్రిక్ టన్నుల ఫోర్టిఫైడ్ బియ్యం, 282 మెట్రిక్ టన్నుల పంచదారను పంపిణీ చేస్తున్నాం. "టేక్ హెూమ్ రేషన్" పథకం ద్వారా గర్భిణీలకు ఒక్కొక్కరికి ప్రతి నెల 3 కేజీల బియ్యం, ఒక కేజీ కందిపప్పు, అర లీటరు ఆయిల్ను సరఫరా చేస్తున్నాం. ఇప్పటివరకు జిల్లాలో 13 వేల 574 టేక్ హెూమ్ రేషన్ కిట్లను గర్భిణీలకు పంపిణీ చేశాం.దీపం%-%2 పథకం ద్వారా తెలుగింటి ఆడపడుచులకు ఏడాదికి 3 వంట గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందించే కార్యక్రమం గత సంవత్సరం ప్రారంభించి ఇప్పటి వరకు 7 లక్షల 79 వేల 486 సిలిండర్లు ఉచితంగా అందించడం ద్వారా 65 కోట్ల 47 లక్షల రూపాయల మేర లబ్ది చేకూర్చాం. గడిచిన 3నెలల కాలంలో నూతనంగా 7 వేల 530 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేసి నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్నాం. వయోవృద్ధులకు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు, దివ్యాంగులకు ఇంటి వద్దనే రేషన్ అందిస్తున్నాం.రోడ్లు భవనాలు :-జిల్లాలో 1339 కిలోమీటర్ల మేర రాష్ట్ర రహదారులు విస్తరించి ఉన్నాయి. జిల్లాలో నాబార్డ్ గ్రాంటు తో 12 కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో 22 కిలోమీటర్ల నిడివి గల రహదారి అభివృద్ధి పనులు మంజూరు కాబడి పురోగతిలో ఉన్నాయి.మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం:-ఉపాధి హామీ పథకం ద్వారా ఈ ఆర్థిక సంవత్సరం లో 30 లక్షల పనిదినాలు లక్ష్యం కాగా ఇప్పటివరకు 29 లక్షల పనిదినాలు కల్పించాం. ఉపాధి హామీ శ్రామికులకు 276 రూపాయల సగటు వేతనం చెల్లించాం.9వేతనాలు, మెటీరియల్ కాంపోనెంట్ రూపంలో 118 కోట్ల రూపాయలు ఖర్చు చేశాం.ఈ ఆర్థిక సంవత్సరం లో 2 వేల 100 ఎకరాల్లో పండ్ల తోటల పెంపకం చేపట్టాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నాం. 8 ఎకరాలలో 32 అకిరా మియావకి పనులు చేపట్టి 86 వేల 400 మొక్కలు పెంచాలని లక్ష్యం గా నిర్దేశించుకున్నాం.విద్యుత్ శాఖ :-జిల్లాలో 46 వేల మంది వ్యవసాయ వినియోగదారులకు 9 గంటలు నిరంతరాయ విద్యుత్ సరఫరాను పగటి పూటే అందిస్తున్నాం. "బాబు జగ్జీవన్ రామ్ జీవనజ్యోతి" పథకం ద్వారా జిల్లాలో 52 వేల 232 మంది ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్తును అందించడం ద్వారా 47 కోట్ల 34 లక్షల రూపాయల లబ్ది చేకూర్చాం. పీఎం సూర్య ఘర్ ముఫ్ బిజిలి యోజన పథకం ద్వారా జిల్లాలో 2 వేల 134 మందికి సోలార్ రూఫ్ టాప్ లను రాయితీపై ఏర్పాటు చేసుకుని విద్యుత్ బిల్లులను ఆదా చేసుకునేలా చర్యలు చేపట్టాం.

పరిశ్రమల శాఖ :-జిల్లాలో జూన్ 2024 నుంచి జూలై 2025 వరకు వెయ్యి 615 సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల స్థాపనకు ధ్రువపత్రాలు జారీ చేశాం. జిల్లా పరిశ్రమల కేంద్రం ద్వారా పీఎంఈజీపీ పథకం కింద 2025-26 ఆర్థిక సంవత్సరంలో 5 పారిశ్రామిక యూనిట్లకు అనుమతులు మంజూరు చేశాం. రాజానగరం మండలం కలవచర్ల లో 104 ఎకరాల విస్తీర్ణంలో పారిశ్రామిక పార్కు నిర్మాణాన్ని పూర్తి చేశాం. ఈ పార్కును త్వరలో ప్రారంభిస్తాం.

పంచాయతీ రాజ్ :-జిల్లాలో 299 గ్రామ పంచాయతీలకు గాను 269 పంచాయితీలలో చెత్త నుండి సంపద సృష్టి కేంద్రాలను నిర్మించాం. గ్రామీణ ప్రాంతాలలోని గ్రామకంఠం భూముల్లో నివసిస్తున్న ప్రజల ఆవాసాలకు ఆధునిక పద్ధతులలో సర్వే నిర్వహించి వారికి యాజమాన్య హక్కు పత్రాలు జారీ చేసే స్వమిత్వ సర్వే ను 291 గ్రామాల్లో పూర్తి చేశాం. 26 గ్రామాలలో యాజమాన్య హక్కు పత్రాలు పంపిణీ చేశాం. జిల్లా లో 203 పంచాయతీలను బహిరంగ మల విసర్జన రహిత (%ూణఖీ%) మోడల్ గ్రామ పంచాయతీలు గా ప్రకటించాం.2024 -25 ఆర్థిక సంవత్సరంలో పల్లె పండుగ కార్యక్రమం ద్వారా ఉపాధి హామీ నిధులతో జిల్లాలో 94 కోట్ల 31 లక్షల రూపాయల వ్యయంతో సుమారు 150 కిలోమీటర్ల మేర అంతర్గత సిమెంట్, కాంక్రీట్ రహదారుల10నిర్మాణం చేపట్టాం. ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన పథకం ద్వారా 14 కోట్ల 97 లక్షల రూపాయల నిధులతో 27 కిలోమీటర్ల పొడవు మేర రహదారులు మంజూరు కాగా 20 కిలోమీటర్ల మేర రహదారుల నిర్మాణం పూర్తి చేశాం.

గనులు మరియు భూ గర్భ శాఖ :-నూతన ఉచిత ఇసుక విధానం ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 36 లక్షల 24 వేల టన్నుల ఇసుకను ప్రజలకు ఉచితంగా సరఫరా చేసి రాష్ట్రంలో జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. వర్షాకాలంలో నందు ఇసుక కొరత అధిగమించుటకు జిల్లాలో 29 స్టాక్ పాయింట్ల ద్వారా సుమారు 10 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వ చేశాం. దీని ద్వారా మన జిల్లాలోనే కాకుండా పక్క జిల్లాల ఇసుక అవసరాలు కూడా తీరుస్తున్నాం.శాంతి, భద్రతలు:-మహిళలు, బాలికల భద్రత, రక్షణ కొరకు పోలీసు వ్యవస్థను అప్రమత్తం చేసి నిఘా వ్యవస్థను మరింత పెంచాం. పెట్రోలింగ్ వాహనాల ద్వారా ,సహాయం కొరకు కాల్ అందిన వెంటనే బాధితులకు సత్వర రక్షణ కల్పిస్తున్నాం. వర్కింగ్ ఉమెన్, విద్యార్థినులకు బాసటగా ఉండి రాత్రి సమయాలలో వారు సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు వినూత్నంగా జిల్లాలో ఉమెన్ డ్రాప్ ఎట్ హెూం వాహనాన్ని పోలీస్ శాఖ అందుబాటులోకి తెచ్చింది. జిల్లాలో మాదకద్రవ్యాలు, గంజాయి, అక్రమ రవాణాపై ఉక్కుపాదం మోపి చట్టాలను మరింత కఠినంగా అమలు చేసి చెడు దారి పట్టిన యువతను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాం.

రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ :-రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ పరిధిలో పార్కులు, డ్రైనేజీలు, మురుగునీటి శుద్ధి ప్లాంట్లు వంటి వాటిని అభివృద్ధి చేస్తున్నాం. ప్రజా ఆరోగ్యం కేటగిరి లో దేశవ్యాప్తంగా రాజమహేంద్రవరం నగర పాలక సంస్థ 19వ స్థానం సాధించినందుకు గర్వకారణంగా ఉంది. ప్రజల భాగస్వామ్యంతో ఆక్రమణల తొలగింపు, రోడ్ల విస్తరణ పనులుతో నగరాన్ని మరింత అందంగా తీర్చిదిద్దే విధంగా అడుగులు వేస్తున్నాం.రాజమహేంద్రవరం పట్టణాభివృద్ధి సంస్థ :-2027 గోదావరి పుష్కరాలు దృష్ట్యా రుడా పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం. రాజమహేంద్రవరం నగరంలో రహదారులు, పార్కుల అభివృద్ధి కోసం 5 కోట్ల 52 లక్షల రూపాయల నిధులను రాజమహేంద్రవరం పట్టణాభివృద్ధి సంస్థ కేటాయించింది. 11క్రీడలు :-యువతలో క్రీడా నైపుణ్యాన్ని ప్రోత్సహించే ఉద్దేశ్యంతో పలు కార్యక్రమాలు చేపడుతున్నాం. సీతానగరంలో క్రీడా వికాస కేంద్రం నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. త్వరలో ప్రారంభిస్తాం. జరుగుతుంది. గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని నారాయణపురం లో గత జూన్ నెలలో ఇండోర్ కాంప్లెక్స్ పనులను ప్రారంభించాం.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ లకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజా ప్రతినిధులతో కలిసి జిల్లా సర్వతోముఖాభివృద్ధికి సమన్వయంతో కృషి చేయాలని ఆశిస్తున్నాను.న్యాయ వ్యవస్థ ద్వారా జిల్లాలో సత్వర న్యాయం అందచేయడానికి కృషి చేస్తున్న గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి, ఇతర గౌరవ న్యాయమూర్తులకు, జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి దిశలో నిలిపేందుకు కృషి చేస్తున్న వివిధ శాఖల అధికారులకు, సిబ్బందికి, పేదరిక నిర్మూలనకు సహకరిస్తున్న బ్యాంకు అధికారులకు అభినందనలు తెలియజేస్తున్నాను.విశిష్ట సేవలు అందించి నేడు ప్రశంసా పత్రాలు అందుకుంటున్న వివిధ శాఖల అధికారులకు, సిబ్బందికి నా ప్రత్యేక అభినందనలు.జిల్లా సమగ్రాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న జిల్లా ఇంచార్జి మంత్రివర్యులు, జిల్లా పరిషత్ ఛైర్మన్లు, పార్లమెంట్ సభ్యులు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు, వివిధ కార్పోరేషన్ల ఛైర్మన్ లు, పురపాలక, పంచాయతీ రాజ్, సహకార వ్యవస్థ లకు చెందిన స్థానిక సంస్థల ప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, మీడియా ప్రతినిధులకు అభినందనలు తెలియజేస్తున్నాను.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో గౌతు లచ్చన్న జయంతి వేడుకలు



విశ్వం వాయిస్ న్యూస్ రాజమహేంద్రవరం రాజకీయాలకు అతీతంగా పేదల కోసం పోరాటం చేసిన మహనీయుడు గౌతు లచ్చన్న అని అడిషనల్ ఎస్పీ ఏ ఆర్ ఎల్ చెంచిరెడ్డి అన్నారు. శనివారం రాజమహేంద్రవరం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ స్వతంత్ర సమరయోధులు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సర్దార్ గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా మహనీయుని స్మరించుకుంటూ ఆయన ఆశయాలకు సాధన ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ఏఆర్ రవికుమార్ ఇన్స్పెక్టర్ ఎస్సైఐ శ్రీనివాసరావు ఐ సంజీవ్ కుమార్ మరియు తదితర పోలీస్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా నిర్వహించిన మాజీ ప్రధాని వాజ్ పేయి వర్ధంతి వేడుకలు



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్ న్యూస్** శనివారం దివంగత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి వర్ధంతి పురస్కరించుకుని అమలాపురం భారతీయ జనతా పార్టీ పట్టణ కార్యాలయం నందు అమలాపురం పట్టణ అధ్యక్షులు అయ్యల భాస్కర రావు(భాషా) అధ్యక్షతన వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లా పవన్ కుమార్ పాల్గొని వాజ్ పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఆయన మాట్లాడుతూ వాజ్ పేయి సంఘ్ పరివార్ సభ్యుల నుంచి ప్రధానమంత్రి వరకు, ప్రధాన మంత్రిగా ఆయన చేసిన ముఖ్యమైన సంఘటనల్లో స్వర్ణ చతుర్భుజి వంటి ముఖ్యమైన కార్యక్రమాలను గురించి వివరించారు. అలాగే వాజ్పేయి పరిమితి చెందిన రాజకీయ నైపుణ్యంతో విప్లవాత్మక నిర్ణయాలతో దేశాన్ని అభివృద్ధి వైపుగా నడిపించిన నాయకుడు అని తెలిపారు. దేశాభివృద్ధికి ఆయన గణనీయంగా కృషి చేశారన్నారు. బలమైన, సంపన్నమైన భారతదేశాన్ని నిర్మించడానికి వాజ్పేయి జీవితాంతం కృషి చేశారన్నారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఆనాడు వాజపేయి చేసిన సహకారం తెలుగు జాతి ఎప్పటికీ మర్చిపోదన్నారు. తాను నమ్మిన సిద్ధాంతానికి చివరి వరకు కట్టుబడి ఉన్న వ్యక్తి అని, ఆయనకు మార్చి 2015 లో భారతదేశ అత్యున్నత పురస్కారం భారతరత్న లభించిందన్నారు. వాజ్ పేయి గొప్ప రాజనీతజ్ఞుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి దాట్ల వెంకట సుబ్బరాజు, ఇళ్ళ సత్యనారాయణ, సీనియర్ నాయకులు సంసాని రత్నకుమార్, దేవదాసు నాగార్జున, ప్రసాద్, పావులూరి వెంకట్, భూపతి రాజు సత్యనారాయణ వర్మ , పేరా బత్తుల సుబ్బారావు, ఇరుకువ జిల వెంకట్రావు, బండి శ్రీనివాస్, కొండేటి జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం రూ.10 వేలు ఇవ్వాలి

మహిళలకు ఉచిత ప్రయాణం సరే.. మరి ఆటో డ్రైవర్ల పరిస్థితి ఏమిటి..?

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు టి.కె.విశ్వేశ్వరరెడ్డి డిమాండ్




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్త్రీ శక్తి పథకంలో మహిళల కు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం మంచిదే అయినా దీని వల్ల నష్టపోయే ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం రూ.10 వేలు ఇవ్వాలని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు టి.కె.విశ్వేశ్వర రెడ్డి డిమాండ్ చేశారు. రాజమండ్రి ప్రెస్ క్లబ్ లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ.10 వేలు ఇచ్చేదని గుర్తు చేస్తూ ఇప్పుడు కూటమి ప్రభుత్వం కూడా వారికి న్యాయం చేయాలని కోరారు.ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఇకపై ఆటో డ్రైవర్లకు గిరాకీ ఉండదని వారికి ఆర్థికంగా నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.అందుకే ప్రభుత్వం వారి గురించి అలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలని లేకుంటే ఈనెల చివరిలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు.తమ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన ఓటు చోర్ ఆందోళనతో మోడీ ప్రభుత్వం ఈవీఎంల ద్వారా దొంగ ఓట్లుతో ఏవిధంగా అధికారంలోకి వచ్చిందనేది ప్రజలకు తెలిసిందని విశ్వేశ్వరరెడ్డి అన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అమెరికాకు దాసోహం అంటోందని, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ను చూసి ప్రధాని నరేంద్ర మోడీ భయపడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. సమావేశంలో జే టి రామారావు, దేశినీడి బల రామనాయుడు, డాక్టర్ కే రాజశేఖర్, కిషోర్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ పొందిన మంద ఉషారాణి

సాహిత్యం- సమగ్ర పరిశీలన అంశంపై పరిశోధన

సమాజంలో అందరికీ ఆదర్శం..ప్రతిభకు అభినందనలు

మంద వెంకటేశ్వర రావు దంపతులను అభినందించిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ



**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్:** ప్రొఫెసర్ జి.కృష్ణంరాజు పర్యవేక్షణలో జమ్మూల మూడి ప్రకాశం సాహిత్యం – సమగ్ర పరిశీలన అంశంపై పరిశోధన చేసి, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ నుండి తెలుగు విభాగంలో మంద ఉషారాణి డాక్టరేట్ పొందారు.ఈ పరిశోధన గ్రంథానికి డాక్టరేట్ పొందిన మంద ఉషారాణిని పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అభినందించారు. శనివారం ఉదయం హైదరాబాద్ మందకృష్ణ స్వగృహంలో మంద వెంకటేశ్వ రావు దంపతులు, పిల్లలు పద్మశ్రీ మందకృష్ణ మాదిగను కలసి ఆశీస్సులు అందుకున్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో మూడు దశాబ్దాల నుండి మందకృష్ణ అన్న నాయకత్వంలో అత్యంత క్రమశిక్షణ నిజాయితీ, నిబద్ధత కలిగిన నాయకుడిగా ఉద్యమంలో జాతీయ స్థాయి నాయకుడిగా ఎదిగినప్పటికీ కుటుంబం పట్ల ఎంతో బాధ్యతగా వ్యవహరించారు. మంద వెంకటేశ్వర రావు సతీమణికి చదువు మీద ఉన్న అత్యంత మమకారంతో పేదరికం అడ్డొచ్చినా ఇద్దరు బిడ్డలను చదివించుకుంటూనే తన సతీమణి చేత పీహెచ్డీ పూర్తి చేయించి సమాజంలో అందరికీ ఆదర్శంగా నిలబడ్డారు. కృషి,పట్టుదల, బలమైన దృఢ సంకల్పం ఉంటే పేదరికం అడ్డుకాదని మంద వెంకటేశ్వరరావు దంపతులు నిరూపించారు.

నిరు పేద కుటుంబం అయినప్పటికీ ఉద్యమ కారులకు నెలలు తరబడి ఆశ్రయం కల్పించి తమకు ఉన్న దాంట్లోనే ఎంతో ప్రేమగా ఆదరించే గొప్ప మనసున్న వ్యక్తుల్లో వెంకటేశ్వరరావు దంపతులు ముందు వరసలో నిలుస్తారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జాతీయ కమిటీ కమిటీ సభ్యులు మాట్లాడుతూ సోదరి డాక్టర్ మంద ఉషారాణి భవిష్యత్తులో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా ఉన్నత లక్ష్యాలను అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ.. పలువురు ప్రముఖులు, నాయకులు,శ్రేయభిలాషులు మంద ఉషారాణినీ అభినందించారు.

# ఆదర్శప్రాయుడు సర్దార్ గౌతు లచ్చన్న

- అధికారికంగా ఆయన జయంతి చేసుకోవడం ఆనందదాయకం
- స్వతంత్రం వచ్చిన మర్నాడే పుట్టినరోజు కావడం అదృష్టం లేకుంటే ఈ మహనీయుని కూడా మరిచిపోదురేమో
- గౌతు లచ్చన్న జయంతి కార్యక్రమంలో డా.అనసూరి పద్మలత



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** బలహీన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన సర్దార్ గౌతు లచ్చన్న అందరికీ ఆదర్శప్రాయులని డా అనసూరి పద్మలత అన్నారు. స్థానిక వైజంక్షన్ దగ్గర గౌతు లచ్చన్న విగ్రహానికి ఆమె పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అధికారికంగా లచ్చన్న జయంతిని ఇక్కడ నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఎక్కడో అభివృద్ధికి నోచుకోని శ్రీకాకుళం జిల్లాలో నిరుపేద వెనుకబడిన కుటుంబంలో పుట్టి పెద్దగా చదువుకోకపోయినా స్వాతంత్ర్య సమరంలో లచ్చన్న పాల్గొన్నారని ఆమె గుర్తుచేసారు. లచ్చన్న పోరాట పటిమ అందరూ అలవర్చుకోవాలన్నారు. ఈదేశంలో సర్దార్ అనే బిరుదు చాల తక్కువ మందికి ఉందని అందులో లచ్చన్న ఒకరని డా పద్మలత పేర్కొన్నారు. ఎవరెవరో కొత్త కొత్త నాయకులొచ్చి, పాతవాళ్లను మరిచిపోతున్నారని అయితే స్వతంత్రం వచ్చిన మర్నాడే అయన పుట్టినరోజు కావడం విశేషమని,లేకపోతే ఈయనను కూడా మరిచిపోయి ఉండేవారని ఆమె పేర్కొన్నారు.

# రత్నగిరికి అరవిందో బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే



**శంఖవరం, విశ్వం వాయిస్** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గము శంఖవరం మండలం అన్నవరంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం రత్నగిరి శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి దేవస్థానం బస్సును శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ శనివారం ప్రారంభించారు. దేవస్థానంలో ఉదయం 10 గంటలకు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో దేవస్థానం పురోహితులు బస్సుకు శాస్త్రోక్తంగా పూజలను నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే బస్సుకు టెంకాయను కొట్టి, బస్సు రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. రత్నగిరి సంప్రదాయ పతాకాన్ని ఊపి రవాణా సేవలను ఆరంభించారు. దీంతో ఈ బస్సు దేవస్థానం నుంచి స్థానిక రైల్వే స్టేషనుకు, అక్కడ నుంచి తిరిగి వెనుకు భక్తులను రవాణా చేసేందుకు ప్రయాణీకులకు అంకితం కానుంది. ఇప్పటికే ఈ దేవస్థానానికి మునుపటివి కొన్ని బస్సులు ఉండగా వీటికి అదనంగా అరబిందో ఫార్మా కంపెనీ సుమారు రూ. 35-40 లక్షల విలువైన 40 సీట్ల సౌకర్యం ఉన్న ఓ కొత్త బస్సును బహూకరించింది. దీంతో కంపెనీ జనరల్ మేనేజర్ శుక్రవారం సాయంత్రం దేవస్థానంనకు బస్సును సమర్పించారు. ఇలా బస్సును బహూకరిస్తామని గతంలోనే ప్రకటించిన అరబిందో కంపెనీ తాను ఇచ్చిన మాట ప్రకారం బస్సును బహుకరించి తన ప్రమాణాన్ని, విశ్వసనీయతను నిలుపుకుంది. ఈ బస్సును దేవస్థానానికి తరలి వచ్చి వెళ్ళే భక్తుల రవాణా సౌకర్యార్థం నిర్ధేశిత రుసుము సొమ్ములు వసూలుతో ఆర్జిత సేవలను అందిస్తామని, దీంతో బాటే దేవస్థానంలో కొండపైన ఎక్కడ నుంచి ఎక్కడికైనా భక్తులకు ఉచిత రవాణా సేవలను అందిస్తామని దేవస్థానం ప్రకటించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి ఆలయానికి బస్సును అందించిన అరవిందో ఫార్మా ఫౌండేషనుకు కృతజ్ఞతలు తెలిపారు. దైవదర్శనానికి విచ్చేసే భక్తులకు ఈ బస్సు అత్యంత సౌకర్య వంతంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర పార్టీ సంయుక్త కార్యదర్శి మేడిశెట్టి సూర్యకిరణ్ (కత్తిపూడి బాబీ), జనసేన కాకినాడ జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు కరణం సుబ్రహ్మణ్యం, శంఖవరం మండలం మాజీ వైస్ ఎంపీపీ బొమ్మిడి సత్యనారాయణ, పూర్వపు ఉభయ గోదావరి జిల్లాల తెలుగు దేశం పార్టీ పూర్వపు ప్రచార కార్యదర్శి పర్వత సురేష్, రాష్ట్ర టి.ఎన్.టి.యు.సి. ఉపాధ్యక్షుడు వెన్నా ఈశ్వరుడు (శివ), ఎన్.డి.ఏ. కూటమి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన కె యస్ జవహర్



**విశ్వం వాయిస్ న్యూస్, కొవ్వూరు** శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని కొవ్వూరు నియోజకవర్గం కొవ్వూరు మండలం వాడపల్లి గ్రామంలోని శ్రీకృష్ణ ఆలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్, మాజీ మంత్రి కె.ఎస్ జవహర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జవహర్ మాట్లాడుతూ శ్రీ కృష్ణుని అశీసులు ప్రజలందరి మీద ఉండాలని ఆ దేవదేవుని కోరుకున్ననాని అన్నారు. ప్రజలందరికి మరొకసారి శ్రీ కృష్ణఅష్టమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బూరుగుపల్లి వీర రాఘవులు , బూరుగుపల్లి శ్రీనివాస్, పసలపూడి సుభాష్ చంద్రబోస్ , వేగి సత్యనారాయణ (చిన్న) , చవ్వాకుల సత్యనారాయణ , బిక్కిన గోపి , కొడవటి రాయుడు, బొల్లా భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## పశ్చిమ గోనగూడెంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు.



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** పశ్చిమ గోనగుడెం గ్రామంలో వేంచేసియున్న రుక్మిణి సహిత శ్రీకృష్ణ ఆలయంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం కృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని గోనగూడెం క్రిష్ణాలయంలో వేద పండితులు ఇరగవరపు రఘు ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృత అభిషేకాలు, వివిధ ఫల పుష్పాలతో స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా రాత్రి ఉట్టు కొట్టే సన్నివేశాన్ని భక్తులు పెద్ద ఎత్తున తిలకించి, భక్తిశ్రద్ధలతో పులకించారు. అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ కి గురై వ్యక్తి మృతి



**విశ్వం వాయిస్ క్రైమ్ న్యూస్, కొవ్వూరు** కుమారదేవం గెస్ట్ హౌస్ లో పని చేస్తున్న బొక్క రత్నరాజు ఎలక్ట్రికల్ షాక్ కు గురై చనిపోయినట్లు కొవ్వూరు రూరల్ ఎస్ ఐ శ్రీహరి తెలిపారు. గెస్ట్ హౌస్ దిగువున వున్న మోటార్ ని ఆన్ చేయడానికి వెళ్లి కాలు జారీ ఎలక్ట్రికల్ వైర్ కి తగలడంతో విద్యుత్ షాక్‌కి గురై అక్కడికక్కడే చనిపోయారని, స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించామని తెలిపారు. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ శ్రీహరి తెలిపారు.

## ఆర్టీసీ కాంప్లెక్స్ లో ఆదిత్య సేవలు




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రపదేశ్ రాష్ట్రంలో మహిళలకు శ్రీశక్తి పథకం లో భాగంగా మహిళలకు ఉచిత బస్ సౌకర్యం కల్పించిన నేపధ్యంలో రాజమండ్రి ఆర్టీసీ కాంప్లెక్స్ లో రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్,సిటీ,రూరల్ ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి,ఆదిరెడ్డి వాసు,ప్రజాప్రతినిధులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఆదిత్య స్కూల్ ఆఫ్ యానిమేషన్, ఆదిత్య మహిళా,డిగ్రీ కళాశాల విద్యార్థినిలు ఆదిత్య బిజినెస్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఉచిత బస్ ప్రయాణాన్ని విద్యార్థులకు స్త్రీలకు అందుబాటులోకి తీసుకొని వచ్చామని మంత్రి కందుల దుర్గేష్, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి,ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు తెలిపారు. సిహెచ్ ఫణి కుమార్, ఎం చంద్రశేఖర్, డి రామకృష్ణ, ఎస్ కే రహమాన్, ఎన్ఎస్ఎస్ డీన్ నాగేశ్వరరావు,డాక్టర్ బి. హెచ్.వి రమాదేవి, ఎన్ ఎస్.ఎస్ వాలంటీర్స్ సాయి,భేటీ,విమల,శిరీష పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ఆదిత్య విద్యార్థులు సేవలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక సరస్వతి ఘాట్ సమీపంలో ఇస్కాన్ టెంపుల్ నందు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో భాగంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ మరియు రెడ్ క్రాస్ యూత్ మెంబర్స్ , ఆదిత్య విద్యార్థులు సేవలందించారని ఆదిత్య విద్యా సంస్థల డైరెక్టర్ ఎస్పీ గంగిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.దీనిని డాక్టర్ జీవీఎస్ నాగేశ్వరరావు, డాక్టర్ బి హెచ్ వి రమాదేవి, భేటీ విమల ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

## ప్రభుత్వ ఉద్యోగుల గుర్తింపు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**విశ్వం వాయిస్ న్యూస్ కొవ్వూరు** అటు ప్రభుత్వానికి ఇటు ఉద్యోగ సంఘాలకు ఒక వారధి లాగా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఏపీజీఇ పనిచేస్తుందని ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ నక్క వెంకటరత్నం అన్నారు. శనివారం కొవ్వూరు పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం నందు ప్రభుత్వ ఉద్యోగ సంఘ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నక్క వెంకటరత్నం మాట్లాడుతూ రాష్ట్రంలో ఉద్యోగుల పక్షాన అనేక సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఇంకా అభివృద్ధి చెందాలని నిరంతరం వారి సమస్యలపై పోరాటం చేస్తున్నామని అన్నారు. ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లను అందించే దిశగా సంస్థ పని చేస్తుంది . కావున ఉద్యోగులందరూ ఈ యొక్క సంఘానికి మద్దతు తెలపాలని సంఘ అభివృద్ధి కొరకు ప్రతి ఒక్క ఉద్యోగి కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి మోహన్, సుంకవల్లి హరికృష్ణ, మద్రి సుబ్రహ్మణ్యం, పోలిశెట్టి శివ మరియు తదితరులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ముఖ్య నేతలతో మంత్రులు సమావేశం



**హైదరాబాద్:** ఈ సమావేశంలో పాల్గొన్న అజారుద్దీన్, కార్పోరేషన్ చైర్మన్ లు అనిల్ ఈరవర్తి, జంగా రాఘవ రెడ్డి,రాయల్ నాగేశ్వర రావు,గుత్తా అమిత్ రెడ్డి, కార్పొరేటర్ సి ఎన్ రెడ్డి , బూత్ ఇన్చార్జి లు, ఇతర ముఖ్య నేతలు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.జూబ్లీహిల్స్ లో ఎమ్మెల్యే అకాల మరణంతో ఉప ఎన్నిక అనివార్య కారణాల వల్ల వచ్చింది.జూబ్లీహిల్స్ లో చాలా సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న పనులు పూర్తి చేయాలిగతంలో ఈ నియోజకవర్గం నిర్లక్ష్యానికి గురైంది.అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వండి ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి.కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిందిఅధికారంలో ఉన్న పార్టీగా జూబ్లీహిల్స్ గెలిస్తే అభివృద్ధి సాధ్యం అవుతుంది ప్రజా పాలన ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి.ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందికొత్త రేషన్ కార్డులు అందిస్తున్నాం. ఎన్నిక వచ్చిందని జూబ్లీహిల్స్ కే రేషన్ కార్డులు పరిమితం కాలేదు.. రాష్ట్రం మొత్తం రేషన్ కార్డులు అందిస్తున్నాంసన్న బియ్యం పంపిణీ చేస్తున్నాం.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం.హైదరాబాద్ లో రోడ్లు, డ్రైనేజీ,శానిటేషన్ వ్యవస్థ అభివృద్ధి చేస్తున్నాంహైదరాబాద్ ను ప్రపంచ పటంలో నిలిపే విధంగా అభివృద్ధి చేస్తున్నాం.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం లో కృష్ణా, గోదావరి జలాలు తప్ప అదనంగా ఒక చుక్క నీరు కూడా తేలేదుహైదరాబాద్ మౌలిక సదుపాయాలు కల్పించడం లో గత ప్రభుత్వం విఫలం అయింది.నడుస్తున్న బండి కి మరింత మద్దతు ఇచ్చి ..హైదరాబాద్ అభివృద్ధి మరింత జరగాలి నగరంలో ఎక్కడ చూసినా జూబ్లీహిల్స్ గెలుస్తుంది అని వినబడాలి.హైదరాబాద్ మరింత అభివృద్ధి జరగాలంటే ప్రభుత్వానికి మీ ఆశీర్వాదం ఉండాలి ఈ ఉప ఎన్నిక జూబ్లీహిల్స్ సమస్యల పరిష్కారానికి ఉపయోగించు కోవాలి. జూబ్లీహిల్స్ రూపు రేఖలు మార్చుకోవాలిఎక్కడికి వెళ్లి నా జూబ్లీహిల్స్ కాంగ్రెస్ గెలుస్తుంది అనే మాట తీసుకోవాలి.

# వర్షపు నీరు నిల్వకుండా చూడాలి

**రానున్న 2 రోజులు అప్రమత్తంగా ఉండాలి**

**కలెక్టర్ పమేలా సత్పతి**

**నగరంలో పలు ప్రాం తాలు పరిశీలన**



**కరీంనగర్ :** భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఇబ్బంది పడకుండా రోడ్లపై, ఖాళీ స్థలాల వద్ద వర్షపు నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని, భారీ వర్షాల సూచన నేపథ్యంలో రానున్న రెండు రోజులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. వరద నీరు నిలిచే అవకాశం ఉన్న జిల్లాకేంద్రంలోని కట్టరాంపూర్ పరిధిలోని గౌతమినగర్, అలుగునూర్ చౌరస్తాలను శనివారం నగరపాలిక కమిషనర్ ప్రపుల్ దేశాయ్, డీఆర్ఎఫ్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్, సిబ్బందితో కలిసి పరిశీలించారు. గౌతమినగర్ లో డ్రైనేజీ లేక రోడ్డుపై, ఖాళీ స్థలాల్లో వరద చేరుతుంది. దీంతో భూముల యజమానులు అభ్యంతరం తెలుపగా ప్రజలకు, వాహనదారులకు ఇబ్బంది లేకుండా వరద వెళ్లేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.వర్షాల వేళ నిత్యం అప్రమత్తంగా ఉంటూ. నాలాలు శుభ్రం చేసి రోడ్లపై చెత్తాచెదారం లేకుండా చూడాలని పేర్కొన్నారు. మునిసిపల్, రెవిన్యూ, పోలీస్, ఆర్ అండ్ బి, విద్యుత్, పంచాయతీరాజ్ ఇరిగేషన్ శాఖ అధికారులు రానున్న రెండు రోజుల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సమన్వయంతో వర్షాల వల్ల ఎదురయ్యే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. వారి వెంట మున్సిపల్ డీఈ వెంకటేశ్వర్లు, టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీధర్, డీఆర్ఎఫ్ సిబ్బంది రెవెన్యూ అధికారులు తదితరులు ఉన్నారు.

# డోస్ పెంచిన కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డి



**హైదరాబాద్ :** తెలంగాణ కాంగ్రెస్‌లో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అంశం హాట్ టాపిక్‌గా మారింది. మంత్రివర్గ విస్తరణలో ఆయనకు నిరాశ ఎదురవడంతో అప్పటి నుంచి సీఎం రేవంత్‌పై అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారు. నిత్యం విమర్శలు చేస్తూ పొలిటికల్ హీట్ పెంచుతున్నారు. అటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సైతం అధిష్ఠానం కోమటిరెడ్డికి మంత్రి పదవి ఇస్తామన్నది నిజమేనని చెప్పడం గమనార్హం. అయితే అధిష్ఠానం ఇచ్చిన హామీతో పాటు తన పనితనాన్ని చూసి మంత్రి పదవి ఇవ్వాలని కోమటిరెడ్డి చెబుతున్నారు. అన్నదమ్ముళ్లకు ఇద్దరికీ మంత్రి పదవి ఇస్తే ఏమవుతుందని ప్రశ్నిస్తున్నారు. ఈ క్రమంలో మరోసారి కోమటిరెడ్డి సంచలన కామెంట్స్ చేశారు. పైసలు, నిధులు అన్నీ మీకేనా అంటూ రేవంత్ రెడ్డిని నిలదీశారు.యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ఎల్లగిరిలో జరిగిన సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విగ్రహావిష్కరణ సభలో కోమటిరెడ్డి పాల్గొన్నారు. గత 20 నెలలుగా మునుగోడు నియోజకవర్గంలో రోడ్లు, భవనాల నిర్మాణాల కోసం ఒక్క రూపాయి కూడా నిధులు రాలేదని రాజగోపాల్ రెడ్డి ఆరోపించారు. మంత్రిని వందసార్లు కలిసినా ఫలితం లేకపోయిందని, ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నించక తప్పదన్నారు. “పదవులు మీరే తీసుకుంటున్నారు.. నిధులు కూడా మీరే తీసుకుంటున్నారని అడగాలా వద్దా?” అని రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించారు. తాను ముఖ్యమంత్రిని కానీ, పార్టీని కానీ విమర్శించడం లేదని, మునుగోడు నియోజకవర్గానికి నిధులు రావడం లేదనే ఆవేదనతోనే ఈ వ్యాఖ్యలు చేస్తున్నానని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలోనే ఆయన పై వ్యాఖ్యలు చేశారు. “వలిగొండ-చౌటుప్పల్ రోడ్డు నిర్మాణ పనులు నిలిచిపోయాయి. ఎందుకంటే కాంట్రాక్టర్లకు బిల్లులు రావడం లేదు. ఆ బిల్లులు ముఖ్యమంత్రి ఆదేశిస్తేనే వస్తాయి. అందుకే నేను ముఖ్యమంత్రిని ఉద్దేశించి పదవులు మీకే.. పైసలూ మీకేనా? అని అడిగాను” అని రాజగోపాల్ రెడ్డి వివరించారు మంత్రి పదవి ఇవ్వడమనేది అధిష్ఠానం నిర్ణయమని రాజగోపాల్ రెడ్డి అన్నారు. పదవి రావలసి ఉంటే ఎవరూ ఆపలేరని వ్యాఖ్యానించారు. ఒకవేళ తనకు మంత్రి పదవి వస్తే మునుగోడు ప్రజలకు న్యాయం జరుగుతుందని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి నాయకులను ఎన్నుకోవాలని, ఎందుకంటే నియోజకవర్గ అభివృద్ధికి నిధుల కోసం వారితో కలిసి తాను పోరాడాలని ప్రజలకు పిలుపునిచ్చారు.


**రేవంత్ ఒక్క పైసా కూడా ఇవ్వడం లేదు**

గత కొన్ని నెలలుగా రేవంత్ రెడ్డిని టార్గెట్ చేస్తూ కామెంట్స్ చేస్తున్నా కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మరోసారి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తాను ఎందుకు అలాంటి కామెంట్స్ చేస్తున్నారో చెప్పుకొచ్చారు. తన నియోజకవర్గానికి కావాల్సిన నిధులు విడుదలలో జాప్యం జరుగుతోందని ఆరోపించారు. నిధులు లేక, పదవులు లేక ఏ చేయడానికి ఎమ్మెల్యేగా ఉన్నామంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఎల్లగిరిలో వల్లభ్‌భాయి పటేల్ విగ్రహావిష్కరణ సలో పాల్గొని రేవంత్ రెడ్డి డబ్బులు ఇవ్వడం లేదని ఆరోపించారు. వలిగొండ- చౌటుప్పల్ రోడ్డు నిర్మాణ బిల్లు రావడం లేదని అందుకే కాంట్రాక్టర్లు పనులు చేయడం లేదని ఆరోపించారు. దీనిపై మంత్రిని అడిగితే తన చేతుల్లో ఏమీ లేదని అంతా ముఖ్యమంత్రి చేతుల్లో ఉన్నట్టు చెబుతున్నారని అన్నారు.కాంగ్రెస్ పార్టీని కానీ ప్రభుత్వాన్ని కానీ విమర్శించం లేదని రాజగోపాల్ రెడ్డి అన్నారు. ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి రోడ్లకు, బిల్డింగ్‌లకు నిధులు రావడం లేదని చెప్పుకొచ్చారు. ఎన్నిసార్లు మంత్రులను కలిసినా ప్రయోజనం లేదని వాపోయారు. ముఖ్యమంత్రి వద్ద మొరెట్టుకున్న ప్రయోజనం లేకుండా పోయిందని ఆరోపించారు. నిధులు ఇవ్వడం లేదని పదవులూ ఇవ్వడం లేదని అన్నారు. అందుకే ప్రజల తరపున ప్రశ్నించాల్సి వస్తోందని వాపోయారు. అలాంటి టైంలో పదవులు, పైసల గురించి అడగాలా వద్దా అని నిలదీశారు. పదవులు గురించి అధినాయకత్వం చూసుకుంటుందని రాజగోపాల్ రెడ్డి అభిప్రాయపడ్డారు. వచ్చినప్పుడు అది కచ్చితంగా వస్తుందని ఎవరు ఆపినా ఆగదని అన్నారు. చేసిన పనులకు మాత్రం కచ్చితంగా డబ్బులు రాష్ట్ర ప్రభుత్వమే ఇవ్వాలని అన్నారు. అందుకే అడుగుతున్నానని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మాత్రం మంచి నాయకులను ఎన్నుకోవాలని అప్పుడే నిధుల కోసం కొట్లాడేందుకు వీలు కలుగుతుందని అన్నారు.తనకు మంత్రి పదవి రాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడ్డుపడుతున్నారనే కోపంతో ఉన్న ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ఈ మధ్య కాలంలో వ్యతిరేక గళం వినిపిస్తున్నారు. నేరుగా ముఖ్యమంత్రిని టార్గెట్ చేస్తున్నారు. పది పదిహేనేళ్లు తానే ముఖ్యమంత్రిని అని చెప్పుకున్న రేవంత్‌రెడ్డిని తప్పుపట్టారు. అక్కడి నుంచి మొదలైన ఈయన విమర్శలు ఇంకా కొనసాగుతున్నాయి. దీనిపై క్రమశిక్షణ సంఘానికి పలువురు ఫిర్యాదు చేశారు. ఆయనతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కూడా ప్రయత్నిస్తున్నట్టు మల్లు రవి ఈ మధ్య కాలంలో ప్రకటించారు. ఇంత జరుగుతున్నా తగ్గేదేలే అన్నట్టు రాజగోపాల్ రెడ్డి విమర్శలు కంటిన్యూ చేస్తున్నారు. ఇప్పుడు నేరుగా సీఎంను టార్గెట్ చేస్తున్న రాజగోపాల్ రెడ్డిపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో అనే చర్చ కాంగ్రెస్‌లో నడుస్తోంది.

## ఆ కోర్సులకు అనుమతి లేదు

**హైదరాబాద్ :** ఉన్నత విద్యా సంస్థలు అందించే పలు కోర్సులు రద్దు చేయాలని కోరుతూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆరోగ్య సంరక్షణ, నేషనల్ కమిషన్ ఫర్ అలైడ్ అండ్ హెల్త్‌కేర్ ప్రొఫెషన్స్ యాక్ట్ 2021 కిందికి వచ్చే కోర్సులను ఓపెన్, ఆన్‌లైన్, డిస్టెన్స్ లెర్నింగ్ విధానంలో బోధించడం ఇకపై పూర్తిగా నిలిపివేయాలని కాలేజీలు, యూనివర్సిటీలను ఆదేశించింది. ఓపెన్, ఆన్‌లైన్ పద్ధతుల్లో ఆయా కోర్సుల్లో ప్రవేశాలు కల్పించరాదని స్పష్టం చేసింది.జులై-ఆగస్టు 2025 విద్యా సంవత్సరం నుంచి ఈ కోర్సులపై నిషేధం వర్తిస్తుందని పేర్కొంది. జూలై 23, 2025న జరిగిన జఉఅ 592వ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకోగా.. ఏప్రిల్ 22న జరిగిన 24వ దూర విద్య బ్యూరో వర్కింగ్ గ్రూప్ సమావేశం సిఫార్సులను అందించింది. తాజాగా దీనిపై ప్రకటన వెలువరించింది. ఈ ఆదేశాల మేరకు 2025-26 విద్యా సంవత్సరం నుంచి ఏ కళాశాలలు, విశ్వవిద్యాలయాలు ూఆఒ, ఆన్‌లైన్ మోడ్‌లో ప్రవేశాలు కల్పించడానికి అనుమతించబడవని పేర్కొంది.ఈ నిషేధం సైకాలజీ, మైక్రోబయాలజీ, ఫుడ్ అండ్ న్యూట్రిషన్ సైన్స్, బయోటెక్నాలజీ, క్లినికల్ న్యూట్రిషన్, డైటెటిక్స్ వంటి స్పెషలైజేషన్లకు వర్తిస్తుంది. అలాగే సైకాలజీ, మైక్రోబయాలజీ, ఫుడ్ అండ్ న్యూట్రిషియన్ సైన్స్, బయో టెక్నాలజీ, క్లినికల్ న్యూట్రిషన్, డైటెటిక్స్ సహా ఆరోగ్య సంరక్షణ కోర్సులన్నింటిపై నిషేధం కొనసాగుతుందని యూజీసీ తెలిపింది. ఇంగ్లీష్, హిందీ, పంజాబీ, ఆర్థిక శాస్త్రం, చరిత్ర, గణితం, ప్రజా పరిపాలన, తత్వశాస్త్రం, రాజకీయ శాస్త్రం, గణాంకాలు, మానవ హక్కులు ? విధులు, సంస్కృతం, మనస్తత్వశాస్త్రం, భౌగోళిక శాస్త్రం, సామాజిక శాస్త్రం, మహిళా అధ్యయనాలు వంటి అంశాలలో బ్యాచిలర్ ఆఫ్ ఆర్ట్స్ డిగ్రీ వంటి బహుళ స్పెషలైజేషన్లను యథాతథంగా అందిస్తామని, కేవలం ఆరోగ్య సంరక్షణకు సంబంధించిన స్పెషలైజేషన్ కోర్సులను మాత్రమే ఉపసంహరించుకుంటున్నట్లు యూజీసీ స్పష్టం చేసింది.

## శ్రీకృష్ణాష్టమి సందర్భంగా పలు దేవాలయాలని దర్శించిన నల్లా పవన్ కుమార్



**అమలాపురం టౌన్ విశ్వం వాయిస్న్యూస్** అమలాపురం రూరల్ మండలం జనుపల్లి గ్రామంలో ఉన్న ఇస్కాన్ దేవాలయంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా శనివారం ఉదయం నుంచి అధిక సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. అదేవిధంగా బీజేపీ జాతీయ నేత నల్లా పవన్ ఆలయాన్ని సందర్శించి శ్రీకృష్ణుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి భగవాన్ పెద బాలయోగీశ్వరుల వారి తపో ఆశ్రమం నందు జరిగిన కృష్ణాష్టమి వేడుకలలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని భక్తులు అందరికీ కిష్ణాష్టమి శుభాకాంక్షలు తెలియజేసారు

## ఘనంగా మాజీ ప్రధాని వాజపేయి వర్ధంతి కార్యక్రమం



**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు లో శనివారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో చింతూరు రాజీవ్ గాంధీ సెంటర్లో మాజీ ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ అటల్ బిహారీ వాజ్ గారి వర్ధంతి సందర్భంగా బిజెపి చింతూరు మండల అధ్యక్షులు బట్ట లక్ష్మయ్య రాజు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు జమాల్ ఖాన్, టీడీపీ నాయకులు జహంగీర్, టీడీపీ మాజీ మండల అధ్యక్షులు ఇల్లా చిన్నారెడ్డి. బిజెపి నాయకులు నామా శ్రీనివాస్. భాస్కర్ శివాజీ టిడిపి నాయకులు పొది న రామారావు. శ్రీరామ్. జనసేన పార్టీ మండల అధ్యక్షులు మడివి రాజు సేన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## మన్యం కవి నూనె రమేష్ కు తెలుగు భాషా దినోత్సవ సంబరాలకు ఆహ్వానం




**చింతూరు డివిజన్ విశ్వం వాయిస్ న్యూస్:** శ్రీశ్రీ కళావేదిక నిరంతర సాహితీ, సాంస్కృతిక వ్రతువులో భాగంగా తెలుగు భాషా, తెలుగు సాహిత్యం, తెలుగు కళలు, తెలుగు సంప్రదాయాల పరిరక్షణలో భాగంగా సాహిత్య ప్రభంజనం సృష్టిస్తూ వందలాది సాహితీ కార్యక్రమాలు చేస్తున్నారు . ఈ నేపధ్యంలో.శ్రీశ్రీ కళావేదిక ఆగస్టు 31-2025 ఆదివారం - కొత్త రఘురామయ్య కాలేజీ ఆడిటోరియం-నరసరావుపేట- పల్నాడు జిల్లా లో తెలుగు భాషా దినోత్సవ సంబరాలకు మన్యం కవి నూనే రమేష్ కు ఆహ్వానం అందినట్లు తెలిపారు .వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి గారి జయంతిని పురస్కరించుకుని తెలుగు సాహిత్య సేవలను గుర్తించి తెలుగు భాషా పరిరక్షణలోచేస్తున్న కృషికి గుర్తింపుగా పల్నాడు జిల్లా -నరసరావుపేటలో జరిగే తెలుగుభాషా దినోత్సవ సంబరాలులో “తెలుగు తేజం”తెలుగు భాషా సేవా పురస్కారానికి ఎంపిక చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొనుటకు ఆహ్వానం అందటం పట్ల నూనె రమేష్ మరియు స్థానికులు ఆనందం వ్యక్తం చేశారు. తెలుగు భాషా దినోత్సవ సంబరాలు విజయవంతం కావాలని అభిలషించారు. ఈ కార్యక్రమం లో పాల్గొనే అవకాశం కల్పించిన శ్రీ శ్రీ కళావేదిక చెర్మెన్ డాక్టర్ కత్తిమండ ప్రతాప్ మహిళా అధ్యక్షురాలు జి ఈశ్వరిభూషణం కు ధన్యవాదములు తెలియజేసారు

## మానవాళికి శ్రీకృష్ణతత్వం మార్గదర్శకం డాక్టర్ కెవి రమణ చారి

**హైదరాబాద్ :** పరమాత్మగా కీర్తింపబడే శ్రీకృష్ణుడు మూర్తి అని శ్రీకృష్ణుడు మానవాళికి భవద్గీతను ప్రసాదించిన ప్రేమ మూర్తి అని శ్రీకృష్ణతత్వం అందరికీ మార్గదర్శకం అని తెలంగాణ ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ కె.వి రమణ చారి అన్నారు త్రిమూర్తుల గౌరీ శంకరు కుటుంబీకులు నెలకొల్పిన చిక్కడపల్లి శ్రీకృష్ణ మందిరంలో మూడు రోజుల శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను డాక్టర్ కె.వి రమణాచారి ముఖ్యఅతిథిగా హాజరై లాంచనంగా సాంప్రదాయబద్ధంగా ప్రారంభించారు.అనంతరం పూజలు చేసి భోపాలుడికి కంకర్యాలు సమర్పించారు ఈ సందర్భంగా రమణాచారి మాట్లాడుతూ ప్రతి ఏటా త్రిమూర్తుల గౌరీ శంకరం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ధార్మిక రీతిలో సంగీత కృత్య ప్రసంగా కార్యక్రమాలతో తరిస్తూ కొనసాగిస్తూ ఉన్నారని అభినందించారు అలాగే శ్రీకృష్ణ మందిరం మరింత విశాలంగా సౌకర్యంగా ఉండేందుకు తగు సూచనలు చేసి గౌరీ దంపతులను గౌరీ శంకర్ దంపతులను ఆశీర్వదించారు ఉత్సవాలలో ముఖ్యంగా జయ వెంకటేష్ బృందం చే వేదపట్టణం సూర్య కుమార్ బృందం కి విష్ణు లలిత సహస్ర పారాయణం జరిగాయి గీతారెడ్డి శ్రీ సంయుక్త బృందం చే భక్తి సంగీత ప్రజ్ఞ కళా సమితి వారికి మల్లాది విజయలక్ష్మి బృందం భజన కీర్తనలు జరిగాయి అతిథులుగా చేసిన రమణాచారి కె.వి.కృష్ణకుమారి కమలాకర భారతి లతో పాటు ఎలాకాలను కృష్ణ మందిరం రక్షణ ధర్మకర్తలు త్రిమూర్తుల గౌరీ శంకర్ దంపతులు ఘనంగా సత్కరించి ప్రసాద వితరణ కావించారు

## నాగాలాండ్ గవర్నర్ శ్రీ లా గణేషన్ మరణం పార్టీ కి తీరని లోటు

**బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు**

**హైదరాబాద్ :** నాగాలాండ్ గవర్నర్ శ్రీ లా గణేషన్ మరణం పార్టీ కి తీరని లోటు అని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రాంచందర్ రావు పేర్కొన్నారు.. శ్రీ లా గణేషన్ అనారోగ్యంతో మరణించారన్న వార్త తీవ్రంగా బాధించిందనన్నారు.వారు భారతీయ జనతా పార్టీ లో అనేక బాధ్యతలు నిర్వహించారు. రాజ్యసభ సభ్యులుగా, తమిళనాడు బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా, భారతీయ జనతా పార్టీ జాతీయ స్థాయిలో అనేక బాధ్యతలను నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర పార్టీ ఇన్చార్జిగా వ్యవహరించి పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వ్యక్తి. జాతీయ భావం తో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ లో సేవలందించినారు.

## రాజగోపాల్ రెడ్డి వ్యవహారం పరిశీలించాలని క్రమశిక్షణ కమిటీకి సిఫారసు

**హైదరాబాద్ :** తనకు మంత్రి పదవి రాకుండా అడ్డుకుంటున్నారని మునుగోడు నియోజక వర్గం అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా వివక్ష చూపిస్తున్నారని రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఏ ఉద్దేశంతో అన్నారో తెలుసుకుంటామని తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజగోపాల్ రెడ్డి వ్యవహారం పరిశీలించాలని క్రమశిక్షణ కమిటీని ఆదేశించామని, రాజగోపాల్ రెడ్డి వ్యవహారాన్ని క్రమశిక్షణ కమిటీ చూసుకుంటుందని తెలియజేశారు.

# బిజినెస్

## మీరు బీఎస్ఎన్ఎల్ సిమ్ తీసుకుంటున్నారా? ముందు ఇవి తెలుసుకోండి!




టారిఫ్ పెంపు తర్వాత చాలా మంది కస్టమర్లు BSNLకి మారారు. కంపెనీ కూడా దీనిని పరిగణనలోకి తీసుకుంటుంది. మరిన్ని సేవలను ప్రవేశపెడుతోంది. బీఎస్ఎన్ఎల్ ఇప్పుడు తన వినియోగదారులకు 4%+% సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఇప్పుడు 5జీ సేవలపై పని చేస్తోంది. సేవలను పర్యవేక్షించడానికి ప్రభుత్వం పనితీరు మానిటరింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేసిందని కేంద్ర సమాచార, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా గతంలోనే తెలిపారు. అయితే మీరు బీఎస్ఎన్ఎల్‌కి మారుతున్నట్లయితే ఏయే ప్రాంతంలో నెట్‌వర్క్ మెరుగ్గా ఉందో తెలుసుకోవడం చాలా ముఖ్యం. మీ ప్రాంతంలో బీఎస్ఎన్ఎల్ టవర్ ఉందా లేదా అనేది ముందు తెలుసుకోవాలి. సెల్‌ఫోన్ హ్యాండ్‌సెట్‌లో ఇతర ఫోన్‌ల నుండి సిగ్నల్‌లను పంపడానికి, స్వీకరించడానికి రేడియో ట్రాన్స్‌మిటర్, రిసీవర్ ఉంటాయి. ఈ సిగ్నల్‌లు తక్కువ శక్తితో ఉంటాయి. అలాగే తక్కువ దూరం మాత్రమే ప్రయాణించగలవు, సెల్ ఫోన్‌లు సమీప బేస్ స్టేషన్‌తో కమ్యూనికేట్ చేయడానికి వీలు కల్పిస్తాయి. దీనిని "సెల్" అని కూడా పిలుస్తారు. బేస్ స్టేషన్ బహుళ సెల్ ఫోన్‌ల నుండి సిగ్నల్‌లను రూట్ చేస్తుంది. బేస్ స్టేషన్ల మధ్య కాల్‌లను బదిలీ చేస్తుంది. సెల్‌ఫోన్ కాల్స్ చేయడానికి అది మొబైల్ ఫోన్ బేస్ స్టేషన్‌కు స్పష్టమైన, నాణ్యమైన, అంతరాయం లేని రేడియో సిగ్నల్‌ను కలిగి ఉండాలి.

## ఏఐ నుంచి మానవాళిని కాపాడాలంటే? - హింటన్ సూచన



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతిక రంగంలో సంచలనాలను సృష్టిస్తోంది. ప్రతి రంగంలోనూ చాలా వేగంగా అభివృద్ధి చెందుతున్న ఏఐ మానవాళిని తుడిచిపెట్టే అవకాశం ఉందని.. "గాడ్ ఫాదర్ ఆఫ్ ఏఐ"గా ప్రసిద్ధి చెందిన బ్రిటిష్ – కెనడియన్ కంప్యూటర్ శాస్త్రవేత్త 'జియోఫ్రీ హింటన్' ఆందోళన వ్యక్తం చేశారు. లాస్ వెగాస్‌లో జరిగిన Ai4 సమావేశంలో హింటన్ మాట్లాడుతూ.. ఏఐ మానవాళికి ప్రమాదంగా మారుతుందని, దీనిపై నియంత్రణ కలిగి ఉండాలని హెచ్చరించారు. పెద్దవాళ్ళు.. పిల్లలకు మిఠాయి ఇచ్చి ఏమార్చిన విధంగా భవిష్యత్తులో ఏఐ మనుషులను నియంత్రించే అవకాశం ఉందని ఆయన అన్నారు. మోసం చేయడం, దొంగిలించడం వంటివి కూడా ఏఐ సులభంగా చేసేస్తోంది. ఇటీవల ఒక ఏఐ ఇంజినీర్ వ్యక్తిగత సమాచారాన్ని బయటకు చెప్పేస్తా అని భయపెట్టిన ఉదంతాన్ని హింటన్ ఉదాహరణగా చెప్పారు. కాబట్టి ఏఐ భావోద్వేగ స్పందనలను కలిగి ఉండాలి. అప్పుడే సమాజహితంగా ఉంటుందని అన్నారు. ఏఐలో కరుణ భావాన్ని పెంపొందించడం అత్యంత ముఖ్యమైనదని హింటన్ వెల్లడించారు. తల్లి – బిడ్డ సంబంధం మాదిరిగా ఏఐను రూపొందించాలని ఆయన వివరించారు. ఏఐ ఇప్పటికే భయంకరమైన ఆలోచనలను ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని ప్రదర్శిస్తోంది. ఆ ఆలోచనలు ఎల్లప్పుడూ మనం ట్రాక్ చేయగల భాషలోనే ఉంటాయని భావించకూడదు. ఇది కొత్త భాషను ఏర్పాటు చేసుకునే అవకాశం కూడా ఉంది. ఇదే జరిగితే ఆ తరువాత జరిగే పరిణామాలను అంచనా వేయలేము. అయితే ఏఐ వల్ల ప్రమాదాలు ఉన్నప్పటికీ.. వైద్య రంగంలో ఇది చాలా ఉపయోగకరంగా ఉంటుందని జియోఫ్రీ హింటన్ అన్నారు.

# ఫాస్టాగ్ వార్షిక పాస్.. తొలిరోజు 1.4 లక్షల మంది కొనుగోలు




స్వాతంత్ర్య దినోత్సవం నుంచి దేశంలో ఫాస్టాగ్ టోల్ చెల్లింపు విధానంలో పెనుమార్పులు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. తరచూ ప్రయాణించే వారికి మరింత సులభ, చౌక హైవే ప్రయాణాన్ని కల్పించేందుకు కొత్తగా ఫాస్టాగ్ వార్షిక పాసును నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఏఐ) అందుబాటులోకి తెచ్చింది. ప్రైవేట్ కార్లు, జీపులు, వ్యాన్ల కోసం ప్రవేశపెట్టిన రూ.3,000 వార్షిక హైవే టోల్ పాసు శుక్రవారం నుంచి అమల్లోకి వచ్చింది. దేశవ్యాప్తంగా ఉన్న జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలలోని సుమారు 1,150 టోల్ ప్లాజాల్లో %ఖీూఋు్ౖర% వార్షిక పాస్ సౌకర్యాన్ని ఎన్‌హెచ్ఏఐ విజయవంతంగా అమలు చేసింది. తొలి రోజు సాయంత్రం 7 గంటల వరకు దాదాపు 1.4 లక్షల మంది వినియోగదారులు వార్షిక పాస్‌ను కొనుగోలు చేసి యాక్టివేట్ చేసుకున్నట్లు ఎన్‌హెచ్ఏఐ వెల్లడించింది. అదేవిధంగా టోల్ ప్లాజాల్లో దాదాపు 1.39 లక్షల లావాదేవీలు నమోదైనట్లు తెలిపింది. ఈ వార్షిక పాస్ తీసుకున్న వినియోగదారులు ఎస్ఎమ్ఎస్ ద్వారా జీరో టోల్ మెసేజ్ అందుకుంటున్నట్లు ఎన్‌హెచ్ఏఐ వివరించింది.

**ఎవరికి వర్తిస్తుంది?**

ప్రైవేట్ కార్లు, జీపులు, వ్యాన్లకు మాత్రమే ఈ వార్షిక ఫాస్టాగ్ పాస్ వర్తిస్తుంది. ఎన్‌హెచ్ఏఐ నిర్వహించే జాతీయ హైవేలు, ఎక్స్‌ప్రెస్‌వేలపైన టోల్ చార్జీలు చెల్లించేందుకు ఒకేసారి డబ్బు చెల్లించి ఫాస్టాగ్ వార్షిక పాసును తీసుకోవచ్చు. ఈ పథకం కింద వాహన యజమానులు ఒకేసారి రూ. 3,000 చెల్లించాల్సి ఉంటుంది. ఏడాదిపాటు ఎన్‌హెచ్ఏఐ నిర్దేశించిన జాతీయ రహదారుల్లో 200 వరకు టోల్ ప్లాజాలను దాటవచ్చు. ఒకవేళ గరిష్ఠ పరిమితి (200 టోల్ క్రాసింగ్‌లు) ఏడాదిలోపలే ముగిసిపోతే ఆటోమేటిక్‌గా సాధారణ విధానంలోకి ఫాస్టాగ్ మారిపోయి డబ్బు చెల్లించి టోల్ దాటవలసి ఉంటుంది.

**పాసు ఎలా కొనాలి?**

వార్షిక ఫాస్టాగ్ పాసు కొనేందుకు వాహనదారులు తమ వాహన నంబరు, ఫాస్టాగ్ ఐడీ ఉపయోగించి రాజ్‌మార్గ్ యాత్ర యాప్ లేదా ఎన్‌హెచ్ఏఐ/ఎంఓఆర్‌టీహెచ్ వెబ్‌సైట్‌లోకి లాగిన్ అవ్వాలి. తమ ఫాస్టాగ్ యాక్టివ్‌గా, సక్రమంగా ఇన్‌స్టాల్ అయి ఉందో లేదో ధ్రువీకరించుకోవాలి. యూపీఐ, డెబిట్ లేదా క్రెడిట్ కార్డు లేదా నెట్ బ్యాంకింగ్ ద్వారా ఆన్‌లైన్‌లో రూ. 3,000 చెల్లించాలి. ఆగస్టు 15న పాసు యాక్టివేట్ అవుతుంది. యూజర్లకు ఎస్ఎంఎస్ ద్వారా కన్ఫర్మేషన్ మెసేజ్ అందుతుంది. ఫాస్టాగ్ వార్షిక పాసు ఇతరులకు బదిలీ కాదు. రిజిస్టర్డ్ వాహనానికి మాత్రమే పనిచేస్తుంది. అంతేగాక ఈ పాస్‌ను ఒకసారి కొనుగోలు చేస్తే మళ్లీ డబ్బు వాపసు వచ్చే అవకాశం ఉండదు. పాసు ఆటోమేటిక్‌గా రెన్యూ కాదు. దాని గడువు తీరిన తర్వాత మళ్లీ కొనుగోలు చేయాల్సి ఉంటుంది.

# ఐదు ఏఐ కోర్సులు.. పూర్తిగా ఉచితం




ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు డిమాండ్ పెరుగుతోంది. చాలామంది ఇందులో కొత్తగా నైపుణ్యాలను పెంచుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని విద్యా మంత్రిత్వ శాఖ 'స్వయం పోర్టల్'లో ఫ్రీ ఏఐ కోర్సులను అందిస్తోంది. వివిధ పరిశ్రమలలో ఏఐ ప్రాముఖ్యత పెరుగు తున్న సమయంలో ఈ కోర్సులు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. ఈ కోర్సు ద్వారా విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ %ఴ% మెషిన్ లెర్నింగ్ వంటి వాటికి సంబంధించిన ప్రాథమిక అంశాలను పరిచయం చేస్తారు. ఇందులో స్టాటిస్టిక్స్, లీనియర్ ఆల్జీబ్రా, ఆప్టిమైజేషన్, డేటా విజువలైజేషన్ వంటివి నేర్చుకోవడానికి అవకాశం ఉంది. అంతే కాకుండా.. డేటా సైన్స్‌లో విస్తృతంగా ఉపయోగించే ప్రోగ్రామింగ్ భాషలలో ఒకటైన పైథాన్‌ను కూడా కవర్ చేస్తుంది. ఈ కోర్సు 36 గంటల పాటు కొనసాగుతుంది. కోర్సు పూర్తయిన తరువాత చివరిలో సర్టిఫికేషన్ ఇవ్వడం జరుగుతుంది.

**క్రికెట్ అనలిటిక్ విత్ ఏఐ**

ఐఐటీ మద్రాస్ ప్రొఫెసర్లు అందించే ఈ కోర్సు ద్వారా.. క్రికెట్‌ను ప్రాథమిక ఉదాహరణగా తీసుకుని, పైథాన్‌ని ఉపయోగించి స్పోర్ట్స్ అనలిటిక్స్ కు సంబంధించిన ప్రాథమిక అంశాలను తెలుసుకోవచ్చు. ఈ కోర్సు 25 గంటలు ఉంటుంది. ఈ కోర్సు మెషిన్ లెర్నింగ్ న్యూరల్ నెట్‌వర్క్‌లు వాస్తవ ప్రపంచ భౌతిక శాస్త్ర సమస్యలను ఎలా పరిష్కరించగలవో చెబుతుంది. ఇందులో ఇంటరాక్టివ్ సెషన్‌లు, ఆచరణాత్మక ఉదాహరణలు, హ్యాండ్స్-ఆన్ ల్యాబ్ వర్క్ మొదలైనవి ఉన్నాయి. ఈ కోర్సు 45 గంటల ఉంటుంది. కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ విద్యార్థులనే లక్ష్యంగా చేసుకుని ఈ కోర్స్ ప్రవేశపెట్టింది. అకౌంటింగ్ పద్ధతుల్లో ఏఐను ఎలా ఉపయోగించుకోవచ్చో.. ఈ కోర్సు ద్వారా నేర్చుకోవచ్చు. ఇది 45 గంటల కోర్సు.

**ఏఐ ఇన్ కెమిస్ట్రీ**

ఈ కోర్సు ద్వారా వాస్తవ ప్రపంచ రసాయన డేటాసెట్‌లను ఉపయోగించాలో తెలుసుకోవచ్చు. అంతే కాకుండా పరమాణు లక్షణాలు, మోడల్ ప్రతిచర్యలు, డిజైన్ డ్రగ్స్ మొదలైనవాటిని ఎలా అంచనా వేయాలో తెలుస్తుంది. ఇది 45 గంటల కోర్సు.

# స్పోర్ట్స్

# పాకిస్తాన్ క్రికెట్ బోర్డు కీలక నిర్ణయం.. ఆటగాళ్లకు జీతాలు కట్!?




పాకిస్తాన్ క్రికెట్ జట్టు ప్రస్తుతం ఫార్మాట్‌తో సంబంధం లేకుండా గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోంది. ఈ ఏడాది ఇప్పటివరకు మూడు టెస్టులు ఆడిన పాకిస్తాన్ కేవలం ఒక్క మ్యాచ్‌లో మాత్రమే విజయం సాధించింది. అదేవిధంగా ఇప్పటివరకు ఆడిన 11 వన్డేల్లో పాక్ తొమ్మిదింట ఓటమి పాలైంది. టీ20ల్లో మెన్ ఇన్ గ్రీన్ కాస్త ఫర్వాలేదనిపించింది. 14 మ్యాచ్‌లు ఆడి ఏడింట గెలుపొందింది. అయితే పాక్ జట్టు ప్రదర్శన పట్ల ఆ దేశ క్రికెట్ బోర్డు అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. క్రికెట్ పాకిస్తాన్ రిపోర్ట్ ప్రకారం.. ఆటగాళ్లు తీసుకునే జీతాలపై పీసీబీ కోతకు సిద్ధమైనట్లు సమాచారం. కాగా పాకిస్తాన్ క్రికెట్ బోర్డు ప్రస్తుతం సెంట్రల్ కాంట్రాక్ట్ కుదుర్చుకున్న ఆటగాళ్లకు ఐసీసీ నుంచి వచ్చే రెవెన్యూలో మూడు శాతం వాటాను బోనస్‌గా ఇస్తోంది. వచ్చే ఏడాది నుంచి మూడు శాతం వాటాపై కోత విధించాలని పీసీబీ భావిస్తుందంట. కాగా రెండేళ్ల క్రితం కొంతమంది సీనియర్ ఆటగాళ్లు ఐసీసీ ఆదాయంలో తమకు వాటా ఇవ్వాలని పీసీబీపై ఒత్తిడి తీసుకొచ్చారు. ఈ క్రమంలోనే మూడు శాతం వాటాను ఆటగాళ్లకు ఇస్తూ పీసీబీ వచ్చింది. కానీ ఇప్పుడు పూర్తిగా జట్టు పరిస్థితి దిగజారిపోవడంతో పీసీబీ తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేందుకు సిద్ధమైంది. అంతేకాకుండా ఇప్పటిలో ఆటగాళ్ల జీతాలను కూడా పెంచే యోచనలో పీసీబీ లేనట్లు తెలుస్తోంది.

**పాకిస్తాన్ ఆటగాళ్ల జీతాలు ఎంతంటే?**

అయితే ప్రస్తుతం పీసీబీ సెంట్రల్ కాంట్రాక్ట్ కేటగిరీ–ఎలో ఉన్న ఆటగాళ్లకు పాకిస్తాన్ కరెన్సీలో 4.5 మిలియన్లు లభించనుంది. అంటే భారత కరెన్సీలో సంవత్సరానికి దాదాపు కోటిన్నర రూపాయల వరకు దక్కనుంది. అదేవిధం గా ఐసీసీ వాటా నుంచి 2.07 మిలియన్లు లభిస్తాయి. మొత్తంగా ఏ–గ్రేడ్ కాంట్రాక్టు ఉన్న ఆటగాళ్లకు సంవత్సరానికి రూ.2 కోట్ల పైగా అందనుంది. కేటగిరీ బీలో ఉన్న ఆటగాళ్లకు ఐసీసీ వాటా నుంచి 3 మిలియన్లు, పీసీబీ నుంచి 1.5 మిలియన్లు లభిస్తాయి. మొత్తంగా ఈ కేటగిరిలో ఉన్న ఆటగాళ్లకు భారత కరెన్సీ ప్రకారం రూ.13 కోట్లపైగా దక్కనుంది. కేటగిరి సీ లోని ఆటగాళ్లకు మొత్తంగా 7 లక్షలు లభించనుంది.

## పిన్న వయసులోనే కెప్టెన్సీ.. చరిత్ర సృష్టించనున్న ఇంగ్లండ్ కుర్రాడు!



అంతర్జాతీయ క్రికెట్‌లో విధ్వంసక బ్యాటింగ్‌తో చెలరేగుతున్న జాకబ్ బెథెల్ చరిత్ర సృష్టించనున్నాడు. చిన్నవయసులోనే కెప్టెన్సీ అందుకున్న ఇంగ్లండ్ క్రికెటర్‌గా రికార్డు పుస్తకాల్లో చోటు దక్కించుకోనున్నాడు. ఐర్లాండ్ పర్యటనకు హ్యారీ బ్రూక్‌కు విశ్రాంతినిచ్చిన సెలెక్టర్లు బెథెల్‌ను సారథిగా ఎంపిక చేశారు. దాంతో, ఆ దేశ చరిత్రలోనే చిన్న వయస్కుడైన నాయకుడిగా ఈ కుర్రాడు గుర్తింపు సాధించనున్నాడు. ఈరోజు అంటే.. ఆగస్టు 16 శనివారం నాటికి బెథెల్ వయసు.. 21 ఏళ్ల 329 రోజులు. గత కొంతకాలంగా ఇంగ్లండ్ క్రికెట్‌లో భావి స్టార్లుగా ఎదుగుతున్న వాళ్లకు కెరీర్ ఆరంభంలోనే కెప్టెన్సీ ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది. వెటరన్ ప్లేయర్లు అలెస్టర్ కుక్, ఇయాన్ మోర్గాన్, జోస్ బట్లర్‌లు 24 ఏళ్లకే సారథిగా బాధ్యతలు స్వీకరించారు. అయితే.. బెథెల్‌కు మాత్రం 21 ఏళ్లకే ఆ హోదా దక్కడంతో అతడు పిన్న వయస్కుడైన కెప్టెన్‌గా అవతరిస్తాడు. ఆగస్టు 17 నుంచి ఐర్లాండ్‌తో మూడు టీ20ల సిరీస్ ఆడనుంది ఇంగ్లండ్. తొలి మ్యాచ్‌లో కెప్టెన్సీ వహించడం ద్వారా బెథెల్ తమ దేశ క్రీడా చరిత్రలో ఆల్‌టైమ్ రికార్డు నెలకొల్పనున్నాడు. ఆగస్టు 21న జరిగే ఆఖరి మ్యాచ్‌తో పొట్టి సిరీస్ ముగియనుంది.

ఇంగ్లండ్ స్క్వాడ్ : జాకబ్ బెథెల్ (కెప్టెన్), ఫిల్ సాల్ట్, జోస్ బట్లర్, రెహాన్ అహ్మద్, సాన్ని బేకర్, టామ్ బాంటన్, లియాం డాసన్, టామ్ హర్ట్లే, విల్ జాక్స్, సకీబ్ మహమూద్, జేమీ ఓవర్టన్, మాథ్యూ పాట్స్, ఆదిల్ రషీద్, ల్యూక్ వుడ్. జాకబ్ బెథెల్ కంటే ముందు ఇంగ్లండ్‌కు చిన్న వయసులోనే కెప్టెన్‌గా వ్యవహరించిన ఆటగాళ్లు వీరే.. మాంటీ పర్కేర్ బౌడెన్ %–% 23 ఏళ్ల 144 రోజులు వయసులో కెప్టెన్ అయ్యాడు. ఇవా బ్లిఘ్ %–% 23 ఏళ్ల 292 రోజుల వయసులో, అలెస్టర్ కుక్ 24 ఏళ్ల 325 రోజుల వయసులో సారథ్యం స్వీకరించారు. ఇయాన్ మోర్గాన్ 24 ఏళ్ల 349 రోజులకు, స్టువర్ట్ బ్రాడ్ 25 ఏళ్ల ఒక రోజున, జోస్ బట్లర్ 25 ఏళ్ల 60 వ రోజున కెప్టెన్ అయ్యారు.

## విరాట్, రోహిత్ రిటైర్మెంట్ వెనుక కుట్ర..? మాజీ ప్లేయర్ సంచలన కామెంట్స్



భారత టెస్టు క్రికెట్ చరిత్రలో రాహుల్ ద్రవిడ్, వీవీఎస్ లక్ష్మణ్ తమకంటూ కొన్ని పేజీలు లిఖించుకున్నారు. భారత క్రికెట్‌కు డాదాపు 16 ఏళ్ల పాటు తమ సేవలను అందించిన ఈ ఇద్దరి లెజెండరీ క్రికెటర్లకు సరైన వీడ్కోలు మాత్రం లభించింది. ఈ కోవకు చెందిన వారే టీమిండియా దిగ్గజాలు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లిలు. వారిద్దరూ కూడి ఎటువంటి వీడ్కోలు లేకుండా తమ టెస్టు కెరీర్‌లను ముగించారు. ఇంగ్లండ్ పర్యటనకు ముందు రోహిత్, కోహ్లిలు వారం రోజుల వ్యవధిలో టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించి అందరికి షాకిచ్చారు. ఈ సీనియర్ ద్వయం లేకుండానే ఇంగ్లండ్‌కు వెళ్లిన భారత జట్టు ఐదు మ్యాచ్‌ల సిరీస్‌ను 2–2తో సమంగా ముగించింది. అయితే తాజాగా రోహిత్, కోహ్లి రిటైర్మెంట్‌లపై భారత మాజీ ఆల్ రౌండర్ కర్సన్ ఘావ్రీ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీసీఐలో రాజకీయాల వల్లే వారిద్దరూ త్వరగా రిటైరయ్యారని ఆయన ఆరోపించాడు. "వరల్డ్ క్రికెట్‌లో ప్రస్తుతం అత్యంత ఫిట్‌గా ఉండే క్రికెటర్లలో విరాట్ కోహ్లి ఒకడు. మరో మూడేళ్ల పాటు భారత జట్టు తరపున ఆడే సత్తా కోహ్లికి ఉంది. అటువంటిది ఆకస్మికంగా కోహ్లి రిటైర్మెంట్ ప్రకటించడం వెనక కొన్ని శక్తులు ఉన్నాయని నేను అనుకుంటున్నాను. అంతేకాకుండా సుమారు 14 ఏళ్ల పాటు భారత జట్టుకు తన సేవలను అందించిన విరాట్‌కు బీసీసీఐ కనీసం ఫేర్‌వెల్ కూడా ఏర్పాటు చేయలేదు. కోహ్లి, రోహిత్ వంటి ఆటగాళ్లు ఘనమైన వీడ్కోలుకు అర్హులు. ఇది బీసీసీఐలోని అంతర్గత రాజకీయాల కారణంగా జరిగింది. దీనిని మనం అర్థం చేసుకోవడం చాలా కష్టం. ఈ కారాణాలతోనే కోహ్లి త్వరగా రిటైర్మెంట్ ప్రకటించాడు. రోహిత్ శర్మ కూడా కావాలనుకుంటే మరి కొన్నాళ్ల పాటు ఆడేవాడు. కానీ కొంత మంది బీసీసీఐ పెద్దలు అతడిని జట్టు నుంచి బయటకు పంపాలని చూశారు. వారు కోరుకున్న విధంగానే రోహిత్ రిటైర్మెంట్ ప్రకటించాడని" విక్కీ లాల్వానీ షోకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఘావ్రీ పేర్కొన్నాడు.



# ఓటీటీలో సంచలనం సృష్టిస్తోన్న అనీల్ గీలా మోతెవరి లవ్ స్టోరీ

భారతదేశంలో అతిపెద్ద స్వదేశీ వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్‌గా %గజుజు%5 దూసుకుపోతోంది. బ్లాక్‌బస్టర్ ఒరిజినల్ సిరీస్‌లను, సూపర్‌హిట్ సినిమాలను అన్ని భాషల్లో అందిస్తూ ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటోంది. సౌత్, నార్త్ మార్కెట్లలో %గజుజు%5 ప్రస్తుతం దుమ్ములేపేస్తోంది. ఇక %గజుజు%5 నిరంతరం ప్రాంతీయ భాషల్లో, ప్రాంతీయ కంటెంట్‌కు ప్రాధాన్యత ఇస్తూ.. తెలుగు, తమిళం, కన్నడ, మరాఠీ, గుజరాతీ, బంగ్లా, ఒడియా, భోజ్‌పురి, పంజాబీలలో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ ఉంది. ఈ క్రమంలోనే జీ5 తెలుగు ఇటీవల 'మోతెవరి లవ్ స్టోరీ' అంటూ ఓ అందమైన గ్రామీణ ప్రేమ కథను ఆడియెన్స్‌కు అందించింది. అనిల్ గీలా, వర్షిణిన ప్రధాన పాత్రల్లో తెరకెక్కించిన ఈ సిరీస్ ఆగస్ట్ 8న ప్రీమియర్ అయి.. అద్భుతమైన స్పందనను దక్కించుకుంది. కేవలం మూడు రోజుల్లోనే 4 లక్షలకు పైగా వ్యూయర్స్ ఈ సిరీస్‌ను వీక్షించారు. దీంతో రీజనల్ కంటెంట్ విభాగంలో 'మోతెవరి లవ్ స్టోరీ' సరి కొత్త బెంచ్ మార్క్‌ను సెట్ చేసినట్టు అయింది. ఈ కంటెంట్‌ను మరింత అందుబాటులోకి తీసుకురావడానికి జీ5 తెలుగు ఇప్పుడు 99కి ప్రత్యేక నెలవారీ సబ్‌స్క్రిప్షన్ ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. ఈ ప్లాన్‌తో వీక్షకులు డాల్బీ అట్మాస్ ఆడియోతో నాణ్యతలో తెలుగు కంటెంట్‌ను 30 రోజుల పాటు ఆస్వాదించవచ్చు, ఈ ప్లాన్ ప్రకారం గరిష్టంగా రెండు పరికరాల్లో యాక్సెస్ చేసుకోవచ్చు. ప్రాంతీయ వినోదం పట్ల తన నిబద్ధతను విస్తరించుకుంటూ  హిందీంపంజాబీంభోజ్‌పురి, తమిళం, కన్నడ, మలయాళం, మరాఠీంగుజరాతీ, బంగ్లాంఒడియాతో సహా ఇతర భాషలకు కూడా ఇలాంటి ?99 నెలవారీ ప్లాన్‌లను ప్రవేశపెట్టింది.



# సోషల్ మీడియాను షేక్ చేస్తున్న నికితా దత్త..

# రశ్మిక మూవీలో నోరా, మలైకా




నేషనల్ క్రష్ రశ్మిక మందన్న బాలీవుడ్‌లో ఫుల్ స్వాగ్‌తో రచ్చ చేస్తోంది. ప్రెజెంట్ అక్కడంతా అమ్మడి హవానే కనిపిస్తోంది. క్రేజీ ప్రాజెక్టులను చేతిలో పెట్టుకున్న ఈ చిన్నది .. ప్రస్తుతం తమా సినిమాలో నటిస్తోంది. ఆయుష్మాన్ ఖురానా  హీరోగా చేస్తున్నాడు. బీటౌన్ లో సెన్సేషన్ క్రియేట్ చేసిన 'స్త్రీ యూనివర్స్'లో భాగంగా వస్తున్న ఈ సినిమా చుట్టూ మంచి బజ్ నడుస్తోంది. తాజాగా ఈ సినిమా గురించి ఓ ఇంట్రెస్టింగ్ న్యూస్ బయటకు వచ్చింది. రశ్మిక కీ రోల్ చేస్తుండటంతో ఇప్పటికే ఈ సినిమాపై అంచనాలు ఓ రేంజ్ లో ఉన్నాయి. అయితే ఇప్పుడు ఇందులో మరో ఇద్దరు ముద్దుగుమ్మలు కూడా పాలుపంచుకోబోతున్నట్టుగా తెలుస్తోంది. బీ టౌన్ ఇంటర్నల్ సోర్స్ ప్రకారం ... ఈ చిత్రంలో మలైకా అరోరా నోరా ఫతేహి స్పెషల్ డాన్స్ నంబర్లలో మెరవనున్నట్టుగా తెలుస్తోంది. 'తమా' సినిమాలో మలైకా, నోరా ఇద్దరూ రెండు ఎనర్జిటిక్ డాన్స్ నంబర్లలో కనిపించనున్నారట. మలైకాతో కొన్ని నెలల క్రితం హై-వోల్టేజ్ సాంగ్ షూట్ చేయగా.., నోరా ఈ వారంలో తన సాంగ్‌ని కంప్లీట్ చేసిందని తెలుస్తోంది. మలైకా సాంగ్ సినిమాలో కీలక సన్నివేశంలో వస్తుందని, నోరా సాంగ్ మూవీ ఎండ్‌లో ప్రమోషనల్ ట్రాక్‌గా ఉంటుందని అంటున్నారు. ఈ సినిమా ఈ దీపావళి సీజన్‌లో రిలీజ్ కానుంది.'తమా'లో రష్మిక క్యారెక్టర్ గురించి ఇంకా సస్పెన్స్ కొనసాగుతోంది. 'స్త్రీ యూనివర్స్' ఫ్యాన్స్‌కి ఈ మూవీ మరో బ్లాక్‌బస్టర్ ట్రీట్ ఇవ్వనుందని అంటున్నారు. ఇదిలా ఉంటే రశ్మిక నటించిన 'పుష్ప ది రైజ్' లో సమంత, 'పుష్ప ది రూల్' లో శ్రీలీల స్పెషల్ సాంగ్స్ తో ఊపేశారు. తమ గ్లామర్ తో పాన్ ఇండియాను షేక్ చేశారు బ్యూటీస్. ఇప్పుడు రశ్మిక నటిస్తున్న 'తమా' మూవీ లో ఈ హాట్ బ్యూటీలు చేస్తున్న పాటలు ట్రెండ్ అవుతుందని అప్పుడే లెక్కలు వేసుకుంటున్నారు. చూడాలి మరి ఏం జరుగుతుందో!




## బాక్సాఫీస్ వద్ద రికార్డ్స్ తిరగరాసిన కూలీ..

# రజినీ వసూళ్ల సునామీ..

సూపర్ స్టార్ రజినీకాంత్ ప్రధాన పాత్రలో డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ తెరకెక్కించిన సినిమా కూలీ. భారీ అంచనాల మధ్య ఆగస్ట్ 14న విడుదలైన ఈ సినిమాకు మొదటి నుంచి పాజిటివ్ రెస్పాన్స్ వస్తుంది. మాస్ యాక్షన్ డ్రామాగా వచ్చిన ఈ చిత్రంలో అక్కినేని నాగార్జున విలన్ పాత్రలో నటించగా.. అమీర్ ఖాన్, ఉపేంద్ర, శ్రుతి హాసన్ కీలకపాత్రలు పోషించారు. ఇక ఈ చిత్రానికి మరో హైలెట్ అనిరుధ్ మ్యూజిక్. ఎప్పటిలాగే తలైవా ఇమేజ్, క్రేజ్ కు తగినట్లుగా బీజీఎంతో దుమ్మురేపాడు. 74 ఏళ్ల వయసులోనూ కుర్ర హీరోలకు ధీటుగా ఫిట్నెస్ తో వెండితెరపై మ్యాజిక్ చేస్తున్నారు రజినీ. ఇక ఈ సినిమాకు బాక్సాఫీస్ వద్ద మంచి రెస్పాన్స్ వస్తుంది. మొదటి రోజే ఈ సినిమా రూ.100 కోట్ల క్లబ్ లో చేరింది. నివేదికల ప్రకారం ఈ సినిమా స్వాతంత్ర్య దినోత్సవం రోజున అంటే విడుదలైన రెండు రోజు రూ.53.5 కోట్లకు పైగా వసూలు రాబట్టింది. ఈ ఏడాది అత్యధిక వసూళ్లు రాబట్టిన రెండో సినిమాగా కూలీ చిత్రం నిలిచింది. కూలీ సినిమా ప్రపంచవ్యాప్తంగా రెండో రోజు రూ.86 కోట్ల గ్రాస్ కలెక్షన్స్ కొల్లగొట్టినట్లు తెలుస్తోంది. ఇందులో ఇండియా నుంచే రూ.55 కోట్ల వరకు తెలుగు, తమిళం, హిందీ భాషల నుంచి వచ్చినట్లు తెలుస్తోంది. మొత్తానికి రెండు రోజుల్లోనే కూలీ సినిమా 200 మార్క్ క్రాస్ చేసింది. ఇదిలా ఉంటే.. శనివారం సాయంత్రం 4 గంటల సమయానికి కూలీ దేశీయ బాక్సాఫీస్ వద్ద రూ.15.9 కోట్లు సంపాదించినట్లు సమాచారం. ఇందులో పూజా హెగ్డే మోనికా అంటూ స్పెషల్ సాంగ్ తో రచ్చ చేసిన సంగతి తెలిసిందే. ఇందులో సౌబిన్ సాహిర్ డ్యాన్స్ మూమెంట్స్ ప్రేక్షకులను కట్టిపడేశాయి.ఈ సినిమాలో నాగ్ మొదటిసారి విలన్ పాత్రలో అదరగొట్టేశారు.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com